వారంలో గత వారం ఆయా రంగాల్లో వచ్చిన మార్పులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-10-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 253 పేజీలు: 12 వెల: 6.50


జోయల్ మొకిర్ ఫిలిప్ అఘియాన్ పీటర్ హోవిట్

## ముగ్గురు ఆర్థికవేత్తలకు నోబెల్ 2లో

# దేశ ప్రగతిలో ఎపి కీలకం


సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం చంద్రబాబు

### అంతర్జాతీయ పెట్టుబడులకోసం నిర్వహిస్తున్న విశాఖ సమ్మిట్‌కు రండి: ప్రధాని మోడీని ఆహ్వానించిన సిఎం చంద్రబాబు

### సదస్సుకు రానున్న 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది గ్లోబల్ సిఇఒలు, 40 దేశాల ప్రతినిధులు, 13 మంది కేంద్ర మంత్రులు

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీని సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం ఢిల్లీలో కలిసారు. విశాఖపట్నంలో నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ప్రధానిని ఆహ్వానిస్తూ అధికారికంగా ఆహ్వానం అందజేశారు. దేశ ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించేందుకు సన్నద్ధమవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంచేశారు. దేశ ఆర్థిక, సాంకేతిక అభివృద్ధిలో ఎపి అగ్రగామిగా నిలవాలని, దానికోసం అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ క్రమంలో పిఎం నరేంద్ర మోడీని కలుసుకుని విశాఖపట్నంలో జరగనున్న సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌కు ముఖ్య >>2

### సిఆర్‌డిఎ భవనం ప్రారంభం 2లో

# కల్తీ మద్యంలో జోగి రమేష్ పాత్ర!

### ములకలచెరువు కేసులోని నిందితుడు జనార్దన్ రావు ఆరోపణ


జోగి రమేష్

### ఆరోపణ పూర్తి నిరాధారం: రమేష్

**విజయవాడ, అక్టోబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ములకల చెరువులో బయటపడిన నకిలీ మద్యం కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏ1 నిందితుడుగా ఉన్న అద్దెపల్లి జనార్దన్ రావు తాజాగా సంచలనం సృష్టించారు. వైఎస్సార్సీ నేత జోగి రమేష్ చేసిన కుట్ర వల్లనే ఇదంతా జరిగిందని ఆయన ఓ వీడియోలో ఆరోపించారు. జోగి రమేష్ ఇచ్చిన రూ.3కోట్లుఆఫర్‌కు ఆశ >>2


జనార్దన్ రావు

### కల్తీ మద్యం కేసులో మరొకరి అరెస్టు 2లో

# ఇక తుపాకులు పేలవు..



### గాజాలో యుద్ధం ముగిసింది 2లో

### పాక్, అఫ్ఘాన్ ఉద్రిక్తతలూ తగ్గిస్తా

### యుద్ధాలు ఆపడంలో నిపుణుడిని..

### ఇజ్రాయెల్ పార్లమెంటులో అమెరికా అధ్యక్షుడు ట్రంప్

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ

### అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు: హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీని నిర్మిస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ లాంటి క్రీడా కార్యక్రమాలు పోలీస్ శాఖలోని క్రీడా సామర్థ్యాన్ని, శిక్షణను, పరస్పర సహకారాన్ని ప్రతిబింబించేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయన్నారు. రెండవ ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ 2025-26 పోటీలు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం 6వ బెటాలియన్, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ క్రీడా ప్రాంగణం. మంగళగిరిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత, విశిష్ట అతిథిగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీపీవోల నుంచి వచ్చిన 32 టీమ్ లు మార్చ్ ఫాస్ట్ చేసి ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం హోం మంత్రి అనిత, డిజిపి హరీష్ కుమార్ గుప్తా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ జాతీయస్థాయి క్రీడా సమ్మేళనంలో వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, యోగా అంశాల్లో పురు >>2

# కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వండి

### హోంశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక ట్రాన్స్‌జెండర్‌కు ఎస్‌ఐ ఉద్యోగ కల్పన విషయంలో పోలీసు ఉన్నత ఉద్యోగుల తీరును ఎపి హైకోర్టు తప్పుపట్టింది. గతంలోఒక ట్రాన్స్‌జెండర్‌కు ఎస్‌ఐ ఉద్యోగ కల్పన విషయంలో జారీ చేసిన ఆదేశాల అమలు గురించి వివరణ ఇచ్చేందుకు ఈ నెల 27న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్‌కు హైకోర్టు ఆదేశించింది. ఈమేరకు జస్టిస్‌బట్టు దేవానంద్, >>2





కర్నూలులో ప్రధాని పర్యటన ఏర్పాట్లు సోమవారం పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బిసి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కీలారు రాజేష్, సత్యనారాయణరాజు, దామర్ల సత్య, బిబి వెంకట రాముడు తదితరులు

# ప్రధాని పర్యటనకు పకడ్బందీ భద్రత

## డ్రోన్ల ఎగురవేతపై నిషేధం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 16వ తేదీన కర్నూలులో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనను దృష్టిలో ఉంచుకుని 7,500 మంది పోలీసులతో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం కర్నూలు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని యూనిటి కన్వెన్షన్ హాల్లో బందోబస్తు విధుల్లో పాల్గొననున్న అడిషనల్ ఎస్పీ నుండి ఎస్సై స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన ప్రాంతాల్లో 200 సిసి కెమెరాలతో నిఘా, డిజిటల్ కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్, మరియు ఎయిర్‌పోర్టు, సభ ప్రదేశం, పార్కింగ్ ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని చెప్పారు. బహిరంగ సభ ప్రాంతానికి ఏడు మంది ఎస్పీ స్థాయి అధికారులను కేటాయించామని, అధికారులు సెక్టార్ ఇంచార్జ్‌ల సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఫోటోలు, వీడియోలు తీయరాదని బందోబస్తు సిబ్బందికి హెచ్చరిక జారీచేశారు. డ్రోన్ల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి సుమారు 7,000 బస్సుల్లో ప్రజలు బహిరంగ సభకు రానున్నారు. ఇందులో 3,000 ఆర్టీసీ బస్సులు, 4,000ప్రైవేట్ బస్సులు ఉన్నాయనితెలిపారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని, ప్రజలు, అధికారులు అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

# కల్తీ మద్యంలో జోగి రమేష్ పాత్ర!

>> వదే ఇదంతా చేశాని జనార్దన్‌రావు చెబుతున్నాడు. వైఎస్సార్సీ హయాం లోనే పెద్ద ఎత్తున నకిలీ మద్యం వ్యాపారం చేశామని జనార్దన్ రావు తెలిపారు. పోలీసులు పట్టుకుంటే బెయిల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే వైఎస్సార్సీ ఓడిపోయిన తర్వాత నిఘా ఎక్కువకావడంతో నకిలీ మద్యం తయారీ ఆపేశా న్నారు. ఏప్రిల్‌లో జోగి రమేష్ మద్యం తయారీ ప్రారంభించాలి అని సూచించారని పోలీసులకు చెప్పారు. ఒక వేళ దొరికితే.. ప్రభుత్వంపై బురదచల్లవచ్చని.. తంబళ్లపల్లెనుంచే ప్రారంభించ వాలని సూచించారన్నారు. దొరికితే అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారని చెప్పుకొచ్చారని ఆయన చెప్పారు. అద్దేపల్లి నర్సింగరావు స్టేట్‌మెంట్ సంచలనం సృష్టిస్తోంది. ఈ క్రమంలో ఎన్నికలముందు ఇబ్రహీంపట్నంలో సమీ పంలో జనార్దన్‌రావు కాల్‌లిస్టు ఆధారంగా పలువురిని విచారి స్తున్నట్లు సమాచారం!

**పక్కా ప్లానుతోనే బాబు కుట్ర: జోగి రమేష్**

మద్యం కేసులో డైవర్షన్ పొలిటిక్స్‌లో భాగంగా తనను ఇరికించాలని సిఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. అద్దేపల్లి జనార్దన్‌తో ఆ కుట్రలో భాగంగా అబద్ధాలను చెయిస్తున్నారన్నారు. ఈ మేరకు రమేష్ ఒక ప్రకటన విడుదల చేసారు. నకిలీ మద్యం కేసులో పీకలలోతుకు ఇరుక్కుపోయారన్నారు. ఈ విషయం నుంచి ప్రజల దృష్టి మరలించడానికి నానా పాట్లు పడుతున్నారన్నారు. నకిలీ మద్యం విషయంలో ప్రజలు ఇప్పటికే ఒక అవగాహనతో ఉన్నారన్నారు. లిక్కరు మంచిదా, నారావారి మార్కు మద్యమా అని ప్రశ్నిస్తున్నారన్నారు.

# కల్తీ మద్యం కేసులో మరొకరి అరెస్టు

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ మద్యం కేసులో దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో మరో అరెస్టు చోటుచేసుకుంది. పోలీసులు చైతన్యబాబు (ఎ22) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. చైతన్యబాబు పెద్దతిప్ప సముద్రం మండలంలోని ఆంధ్రా వైన్స్‌లో పని చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. తంబళ్లపల్లె కోర్టులో చైతన్యను ఎక్సైజ్ పోలీసులు హాజరుపరిచారు. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్‌రావు సహా 13 మందిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ తాజా అరెస్టుతో కేసులో మొత్తం 14 మంది నిందితులు అయ్యారు.

**ప్రభుత్వం లక్ష్యం అసలైన నెట్ వర్క్‌ను బట్టబయలు చేయడం:**

నకిలీ మద్యం కేసు రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేలా అక్రమంగా మద్యం తయారీ, సరఫరా జరిగిందనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎవరినీ వదలకుండా, వాస్తవాలు వెలికి తీయాలని స్పష్టం చేసింది. మద్యం తయారీలో పాల్గొన్న సరఫరాదారులు, ఆర్థిక మద్దతుదారులు వంటి వారందరినీ గుర్తించాలన్నది సిట్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

# ముగ్గురు ఆర్థికవేత్తలకు నోబెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఆర్థిక శాస్త్రంలో ఈ ఏడాది ముగ్గురికి నోబెల్ పురస్కారం లభించింది. జోయల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హోవిట్‌లను 2025 సంవత్సరానికి గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సోమవారం ప్రకటించింది. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వృద్ధిని ఎలా నడిపిస్తాయో వివరించినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది. నిరంతర వృద్ధికి కొత్త సాంకేతికత ఎలా దోహదం చేయగలదో వారు వివరించారని పేర్కొంది. గత రెండు శతాబ్దాల్లో చరిత్రలో మొదటసారి ప్రపంచవ్యాప్తంగా నిరంతర వృద్ధి నమోదైనట్లు స్వీడిష్ అకాడమీ తెలిపింది. పెద్దసంఖ్యలో ప్రజలు పేదరికం నుంచి బయటపడమే కాకుండా ప్రపంచ శ్రేయస్సుకు పునాది వేసినట్లు పేర్కొంది.

నూతన ఆవిష్కరణలు ప్రపంచ పురోగతికి ఎలా దోహదం చేస్తాయో జోయల్ మోకిర్, ఫిలిప్, పీటర్ వివరించినట్లు స్వీడిష్ అకాడమీ తెలిపింది. మోకిర్, హోవిట్‌లు అమెరికాకు, అఘియన్ బ్రిటన్‌కు చెందిన ఆర్థిక నిపుణులు. గత రెండు శతాబ్దాలుగా ప్రపంచం చూస్తున్న నిరంతర ఆర్థిక ప్రగతి వెనుక ఉన్న కీలక సూత్రాలను ఈ ముగ్గురు తమ పరిశోధనల ద్వారా వెలుగులోకి తెచ్చారు. మానవ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కొనసాగుతున్న ఈ వృద్ధి, కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేసి నేటి మన సంపదకు పునాది వేసింది. ఈ ప్రగతికి వెనుక ఆవిష్కరణల పాత్రను అర్థమయ్యేలా చెప్పడమే వీరి పరిశోధనల సారాంశం. ఫిలిప్ అగియాన్, పీటర్ హోవిట్ కలిసి 'సృజనాత్మక విధ్వంసం' అనే సిద్ధాంతాన్ని రూపొందించారు. మార్కెట్‌లోకి ఒక కొత్త, మెరుగైన టెక్నాలజీ లేదా ఉత్పత్తి వచ్చినప్పుడు, పాత టెక్నాలజీపై ఆధారపడిన కంపెనీలు దెబ్బతింటాయని వీరు వివరించారు. ఈ ప్రక్రియ ఒకేసారి సృజనాత్మకంగా, అదే సమయంలో విధ్వంసకరంగా ఉంటుందని తెలిపారు. కొత్త ఆవిష్కరణ సమాజాన్ని ముందుకు తీసుకెళితే, పాత పద్ధతులు కనుమరుగవడం వల్ల జరిగే నష్టాన్ని 'విధ్వంసం'గా పేర్కొన్నారు. "ఆర్థిక వృద్ధిని తేలికగా తీసుకోలేమని ఈ విజేతల పరిశోధన స్పష్టం చేస్తోంది. మనం తిరిగి స్తబ్దతలోకి జారిపోకుండా ఉండాలంటే, సృజనాత్మక విధ్వంసానికి ఆధారమైన వ్యవస్థలను కాపాడుకోవాలి" అని ఎకనామిక్ సైన్సెస్ ప్రైజ్ కమిటీ ఛైర్మన్ జాన్ హాస్లర్ తెలిపారు.

# దేశ ప్రగతిలో ఎపి కీలకం

>> అతిథిగా ఆహ్వానించారు.సోమవారం జరిగిన ఈ సమావేశంలో సిఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్‌శేఖర్, అలాగే టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. మోడీతో భేటీకి ముందు ముఖ్యమంత్రి సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ, వాణిజ్య శాఖ, సిఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ సిఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులను తీసుకురావడమే కాకుండా, ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెంచుకోవాలి. ఈ వేదిక సరికొత్త ఆలోచనలకు, ఇన్నోవేషన్ భాగస్వామ్యానికి దారితీయాలి" అని అన్నారు. ఈ సదస్సు టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్ నావిగేటింగ్ ది జియోఎకనామిక్ ఆర్డర్ అనే థీమ్‌తో జరగనుంది. మొత్తం 13 సెషన్లు జరుగుతాయి. ఇందులో 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది గ్లోబల్ సిఇఒలు, 40 దేశాల ప్రతినిధులు, 13 మంది కేంద్ర మంత్రులు పాల్గొనే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అమెరికా, యూరప్, మధ్యప్రాచ్యం, ఆసియా, పశ్చిమాసియా దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఈ సమ్మిట్ నవ్యాంధ్రప్రదేశ్‌లో నాలుగోసారి జరుగుతోంది. గతంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో విశాఖపట్నం ఈ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చింది. ఇప్పుడు నాలుగోసారి అదే నగరంలో జరిగే ఈ సదస్సు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీస్తోంది. చంద్రబాబు అధికారులకు సూచిస్తూ, విశాఖను సుందరంగా తీర్చిదిద్దాలి, విదేశీ అతిథులకు అత్యుత్తమ ఆతిథ్యం ఇవ్వాలి. ఈ సదస్సు ద్వారా ఎపి పెట్టుబడుల గమ్యస్థానంగా నిలవాలి" అని ఆదేశించారు. గ్రీన్ ఎనర్జీ, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఇన్నోవేషన్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా మారుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, వంటి గ్లోబల్ టెక్ దిగ్గజ సంస్థలు రాష్ట్రంపై దృష్టి సారిస్తున్నాయి. త్వరలోనే ఎపి కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారుతుంది" అని అన్నారు. సదస్సు ఏర్పాట్లకు సమయం తక్కువగా ఉండటంతో అధికారులు వేగంగా సన్నాహాలు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, సిఐఐ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఎపిని గ్లోబల్ ఎకానమిక్ మ్యాప్‌లో ముందుండే రాష్ట్రంగా మార్చాలన్నదే మా లక్ష్యం. టెక్నాలజీ, విశ్వాసం, వాణిజ్య భాగస్వామ్యం ఈ సదస్సు ప్రధాన సూత్రాలు అవుతాయి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శిగా, పెట్టుబడుల ప్రవాహానికి వేదికగా నిలుస్తుందని ఆయన నమ్మకంగా చెప్పారు. ఈ బేటీలో భాగంగా ప్రధాని మోడీని సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున దుశ్శాలువాతో సత్కరించి.,వెంకటేశ్వరస్వామి ప్రతిమను జ్ఞాపికగా అందజేసారు.

# కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వండి

>> జస్టిస్ ఎ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం సోమవారం ఆదేశించింది. 2018 నవంబర్‌లో జారీ చేసిన ఎస్ఐ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ కల్పన కాలమ్ లేదు. దీనిపై ట్రాన్స్ జెండర్ గంగాభవానీ 2019లో పిటిషన్ వేశారు. అప్లికేషన్‌లో స్త్రీ, పురుష కాలమ్స్ మాత్రమే ఉంటే, స్త్రీగా ఐచ్ఛికం తీసుకుని అప్లికేషన్ పెడితే రాతపరీక్షలో 35 శాతం మార్కులు సాధించినప్పటికీ తనను అనర్హురాలిగా ప్రకటించారనితెలిపారు. గంగా భవానీ పిటిషన్‌ను సింగిల్ జడ్జి కొట్టేయడంతో డివిజన్ బెంచ్ వద్ద 2022లో అప్పీల్ దాఖలు చేశారు. దీనిపై గతేడాది బెంచ్ విచారించి, గంగాభవానీకి ఉద్యోగ కల్పనపైచర్యలు తీసుకోవాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు గంగా భవానీకి ఉద్యోగ వ్యవహారంపై హోంశాఖ ముఖ్య కార్యదర్శి నివేదిక ఇవ్వకపోవడంతో హైకోర్టు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అదనపు ఎజి సాంబశివ ప్రతాప్ వాదిస్తూ, కుమార్ విశ్వజిత్ సెలవులో ఉన్నారని చెప్పారు. ఇన్‌ఛార్జి ముఖ్య కార్యదర్శిగా హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కుమార్ కోర్టుకు హాజరయ్యారని చెప్పారు. తదుపరి విచారణకు హాజరుకావాలని విశ్వజిత్‌ను ఆదేశించిన హైకోర్టు విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.

# ఏడు రోజులుగా మార్చురీలోనే పూరన్ కుమార్ మృతదేహం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** హరియాణాలో ఆత్మహత్యకు పాల్పడిన జైళ్ల శాఖ ఐజి ఎపికి చెందిన పూరన్ కుమార్ మృతదేహం ఏడు రోజులుగా ఛండీఘడ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ హాస్పిటల్‌లోనే వుంది. తన భర్త ఆత్మహత్యకు కారణమైన మాజీ డిజిపి శతృజిత్ సింగ్ కపూర్, రోహ్‌తక్ ఎస్పి నరేంద్ర బిజ్రానియా సహా ఇతరులపై చర్యలు తీసుకునే వరకు ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం చేసేందుకు అంగీకరించబోయని పూరన్ కుమార్ సతీమణి, సీనియర్ ఐఎఎస్ అధికారిణి అమ్నీత్ కుమార్ స్పష్టం చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో ఛండీఘడ్ పోలీసులు దీనిపై ఎటూ తేల్చుకోలేక పూరన్ కుమార్ మృతదేహాన్ని పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ హాస్పిటల్‌లోనే భద్రపరిచారు. ఈ విషయంలో సర్కారు తదుపరి ఆదేశాల కోసం ఛండీఘడ్ పోలీసులు ఎదురు చూస్తున్నారు. ఈ నెల ఏడవ తేదీన తన సర్వీస్ రివాల్వర్‌తో ఛండీఘడ్‌లోని తన బావమరిది ఇంట్లో పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం తెలిసిందే. పూరన్ కుమార్ ఆత్మహత్యపై స్పందించిన హరియాణా సర్కారు దీనిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేసింది. అప్పట్లో డిజిపిగా వున్న శతృ జిత్ సింగ్ కపూర్‌ను, రోహ్‌తక్ ఎస్పి నరేంద్ర బిజ్రానియాలను తప్పించి ఇద్దరిని దీర్ఘకాలిక సెలవుపై పంపింది. పూరన్ కుమార్ సతీమణి చెబుతు న్నట్లుగా ఆయన ఆత్మహత్యకు కారకులైన అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తప్పించి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అయితే సర్కారు చర్యలపై పూరన్ కుమార్ సతీమణి అమ్నీత్ కుమార్ సంతోషంగా లేరు. వీరిని సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క సోమవారం నాడు ఛండీఘడ్ వెళ్లి పూరన్ కుమార్ సతీమణి అమ్నీత్ కుమార్‌ను పరామర్శిం చారు. అనంతరం ఆయన ఛండీఘడ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ హాస్పిటల్‌లో భద్రపరిచిన పూ ర న్ కుమార్ మృతదేహానికి నివాళులు అర్పించారు.

# సిఆర్‌డిఎ భవనం ప్రారంభం

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.సమీకరణ విధానాన్ని సక్సెస్ చేసిన చరిత్ర అమరావతి రైతులదేనన్నారు. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు.. మనమే ఈ విధానాన్ని తెచ్చాంసక్సెస్ చేశామన్నారు.రాజధాని అమరావతిలో సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయ భవనాన్ని సిఎం చంద్రబాబు సోమవారం ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన శిలా ఫలకాలను ఆవిష్కరించారు. మొదట పూర్ణకుంభం, వేదాశీర్వచనాలతో ఆయనకు వేద పండితులు స్వాగతం పలికారు. భూములిచ్చిన రైతులను సిఎం ఆత్మీయంగా పలకరించారు. భవనాన్ని ప్రారంభించినసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని అన్నారు. రైతుల అవస్థలు చూశానని, రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సిఆర్‌డిఏ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సిఎం మాట్లాడారు. అమరావతి పనుల రీస్టార్ట్‌తర్వాత మొదటిగా సిఆర్‌డిఏ బిల్డింగ్ ప్రారంభమైందన్నారు.ఇది నాకు సంతోషంగా ఉందన్నారు.అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు.అనేక ఉద్యమాలు చేశారన్నారు.రైతుల ఉద్యమానికి మద్ధతుగా నేను కూడా జోలె పట్టాను...ఉద్యమానికి అండగా నిలిచానన్నారు.వారు పడిన కష్టాలు మరిచిపోవద్దు. మీరు చేసిన త్యాగాల ఫలితాలను మీరే అనుభవించాలన్నారు.నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు.రాజధాని ఎడారి అన్నారు వేశ్యల రాజధాని అన్నారుఎంతో అపహాస్యం చేశారు.మీకు రెట్టింపు గౌరవం దక్కేలా...రెట్టింపు ఫలాలు అనుభవించేలా మేము చేస్తాం.హైటెక్ సిటీ నిర్మాణం మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ. లక్ష ఉండేది ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం... విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలన్నారు. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడ దంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరమన్నారు. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది.రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలుసాధిస్తారు.అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవన్నారు.అమరావతిని క్వాంటంవ్యాలీ చేస్తున్నాం. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం. ఒకసారి జరిగిన తప్పుకు రైతులు, నేను, రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు.మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు.కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి.పవన్ కల్యాణ్, బిజెపిలతో కలిసి ముందుకెళ్తున్నాం మీరంతా సహకరించాలి అన్నారు.



సోమవారం సిఆర్‌డిఎ భవనాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు

## వారం - వర్జ్యం

14-10-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
అష్టమి ఉ.11.13
పునర్వసు ఉ.11.58
వర్జ్యం : రా.7.59-9.36
దు.ఉ.8.22-9.09,
2) రా.10.31-11.18
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** అనుకూల ఫలితాలు అధికంగా ఉండటం వలన చెప్పుకోదగిన ఇబ్బందులు ఉండవు.

**వృషభం:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. సంబంధబాంధవ్యాలు మెరుగ్గా ఉంటాయి.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు తొలుగుతాయి. ప్రయాణాలు.

**కర్కాటకం :**అనుకోని అవకాశాలు లాభిస్తాయి. వాహనాలు, స్థలాలు కొనుగోలు.

**సింహం:**దూరపు బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు.

**కన్య :** సమస్యల నుండి బయటపడతారు. ఉద్యోగలకు బదిలీలు వుంటాయి.

**తుల :** కాలానుగుణంగా పరిస్థితులను మార్చుకోగలుగుతారు.

**వృశ్చికం:**కుటుంబ పురోభివృద్ధి, సంఘంలో గౌరవమర్యాదలు పెంపొందుతాయి.

**ధనుస్సు:** స్పెక్యులేషన్ లాభించదు. వృత్తి ఉద్యోగ వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి.

**మకరం:** కార్యాలయంలో సెలవు కోసం మీరు చేసే యత్నాలు ఫలవంతం కాకపోవచ్చు.

**కుంభం:**మధ్యవర్తిత్వాలు చేయకండి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**మీనం :** ఇతరుల సలహాలు అతిగా స్వీకరిస్తారు. కానీ మీ మనస్సుకు తోచిన పనులనే చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం ఇజ్రాయెల్ పార్లమెంటులో ట్రంప్‌కు జయజయధ్వానాలు చేస్తున్న ఎంపీలు

# ఇక తుపాకులు పేలవు..

## మారణహోమం అంటూ పలువురు ఎంపీల నిరసన

## ట్రంప్‌కు అత్యున్నత పురస్కారాలు అందించిన ఇజ్రాయెల్, ఈజిప్టు

## 20 మంది బందీలను విడుదల చేసిన హమాస్

## ఇజ్రాయెల్ జైళ్లనుంచి 2 వేల మంది ఖైదీల విడుదల

**టెల్‌అవీవ్, అక్టోబర్ 13:** ఇజ్రాయెల్ - హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో తాము విజయం సాధించామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్న ఆయన ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ, "థ్యాంక్యూ వెరీమచ్ బేబీ, గొప్ప పని చేశావ్" అంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ప్రశంసించారు. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఆరంభమవుతోందని, ఈ పవిత్ర భూమిలో శాంతి నెలకొనడంతో ఆకాశం నిర్మలంగా మారిందని అన్నారు. ఈ ప్రాంతంలో తుపాకులు మూగబోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైందని, బందీలు తిరిగి రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో తాము సమయం వృథా చేస్తున్నామని చాలామంది అభిప్రాయపడ్డారని, కానీ చివరకు విజయం సాధించామని ట్రంప్ అన్నారు. అమెరికా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఆయన భరోసా ఇచ్చారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, ఆయన సలహాదారు జేర్డ్ కుష్నర్ కీలక పాత్ర పోషించారని ట్రంప్ కొనియాడారు. ట్రంప్ ప్రసంగిస్తున్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. "మారణహోమం" అంటూ నినాదాలు చేయడంతో వారిని సభ నుంచి బయటకు పంపించేశారు. ఈ నిరసనలపై సభాపతి ట్రంప్‌కు క్షమాపణ చెప్పారు.

**ఈ ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి**

ఇజ్రాయెల్ చట్టసభ సభ్యులు లేచి నిలబడి, చప్పట్లు కొడుతూ, ట్రంప్‌నకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ట్రంప్ లాంటి నేతలు ఈ ప్రపంచానికి మరింత మంది కావాలని కొనియాడారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో స్పీకర్ అమీర్ ఒహానా డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. "జెరూసలేంకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు స్వాగతం. తాము ఈ రోజు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ట్రంప్ కేవలం మరొక అమెరికా అధ్యక్షుడు కాదు. ఆయన యూదుల చరిత్రలోనే ఒక గొప్ప దిగ్గజం. ఆయన సైరస్ ది గ్రేట్‌తో సమానం. నేటి ప్రపంచానికి కావాల్సింది ధైర్యవంతులు, బలవంతులు, దృఢ నిశ్చయం ఉన్న నాయకులు. అలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తే ట్రంప్. ఆయన లాంటి నేతలు మరింత మంది ఈ ప్రపంచానికి అవసరం" అని ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమీర్ ఒహానా అన్నారు. దీనిపై ట్రంప్ తనదైన రీతిలో స్పందించారు. "ఇది నాకు దక్కిన గౌరవం" అని అన్నారు.

**డెడ్లీ వార్నింగ్‌తో...**

సుదీర్ఘకాలంగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య గాజా స్ట్రిప్‌లో యుద్ధంజరుగుతోంది. దీనిని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 21 సూత్రాలతో ఒక శాంతి సూత్రాన్ని రూపొందించారు. దీనిని భారత్, చైనా, రష్యాల సహా పలు ముస్లిం దేశాలు సమర్థించాయి. శాంతి ఒప్పందంలో భాగంగా హమాస్, తన చెరలోని బందీలు విడుదలచేయాలని, ఇజ్రాయెల్‌లో ఉన్న 2వేలకుపైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయా లని ట్రంప్ సూచించారు. అంతేకాదు నెతన్యాహూను ఈశాంతి ఒప్పందానికి అంగీకరించేలా చేశారు. మరో వైపు, హమాస్‌కుకూడా డెడ్లీవార్నింగ్‌ఇచ్చారు. ఒకవేళ ఈ ఒప్పందాన్నిఅంగీకరించకపోతే, హమాస్‌కు నరకం చూపిస్తానని దిమ్మదిరిగేలా బెదిరించారు. దీనితో హమాస్‌దిగివచ్చి, ఒప్పందానికి అంగీకారం తెలిపింది.

**ట్రంప్‌కు ఇజ్రాయెల్, ఈజిప్టు అత్యున్నత పౌర పురస్కారాలు**

గాజా శాంతి ఒప్పందం కుదిర్చి, బందీల విడుదలకు కృషి చేసినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఇజ్రాయెల్, ఈజిప్టు దేశాలు అరుదైన గౌరవాన్ని అందించనున్నట్లు ప్రకటించాయి. ఇజ్రాయెల్ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన "ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఆనర్"ను అమెరికా అధ్యక్షుడికి ప్రదానం చేయనున్నట్లు మాస్కో అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్ వెల్లడించారు. ఈజిప్టు 'ది ఆర్డర్ ఆఫ్ ది నైల్' అవార్డును ఇవ్వనున్నట్లు అధ్యక్ష కార్యాలయం పేర్కొంది. బందీల విడుదల, చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని సాధించడంలో చేసిన కృషికి గాను ఈ గౌరవాన్ని అందుకోవడానికి ట్రంప్ అర్హుడని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్ తెలిపారు. రానున్న నెలల్లో సమయం, వేదిక నిర్ణయించి ఇస్తామని పేర్కొన్నారు.

**బందీలను విడుదల చేసిన హమాస్**

మరోవైపు 20 మంది ఇజ్రాయెల్ బందీలను హమాస్ విడుదల చేసింది. తొలి విడతగా ఏడుగురిని విడుదల చేసిన కొద్దిసేపటికే మరో 13మంది విడుదల చేసింది. హమాస్ విముక్తి కల్పించిన వారిని రెడ్‌క్రాస్‌కు చెందిన బస్సుల్లో ఇజ్రాయెల్ సరిహద్దుల వరకు తీసుకెళ్తుండగా అక్కడి నుంచి హెలికాప్టర్లలో ఇజ్రాయెల్ సైన్యం తమ దేశానికి తీసుకెళ్లి చికిత్స అందిస్తోంది. రెండేళ్లుగా నరకయాతన అనుభవించిన తమ వారు విడుదల వడంతో కుటుంబసభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను మొత్తం 2వేల మంది బందీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది.

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ

>> షుల మరియు మహిళల విభాగాల్లో పోటీలు జరుగుతాయి. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్ యూ) గుంటూరులోను, యోగా పోటీలు వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) అమరావతిలో జరుగుతాయి. 32 జట్లకు చెందిన 1010 మంది క్రీడాకారులు ఈ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ లో పాల్గొంటున్నారు.ఈ పోటీలు సందర్భంగా హోం మంత్రి శ్రీమతి అనిత మాట్లాడుతూ.ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం క్రీడలకు పెద్దపేట వేస్తుందన్నారు.అమరావతి కేంద్రంగా నిర్మిస్తున్న " స్పోర్ట్స్ సిటీ"కి ఈ పోటీలు స్ఫూర్తిగా నిలిచి, భవిష్యత్తుల్లో నిర్వహించబోయే జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా నిలుస్తాయన్నారు. పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ లతో పాటు యోగాకు కూడా ఈ పోటీల్లో ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. ఇటీవల విశాఖలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 3,20,000 మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గిన్నీస్ వరల్డ్ రికార్డు నెలకొల్పిందన్నారు. యోగ మన సంస్కృతిలో, దైనందిన జీవితంలో భాగమైందన్నారు. శారీరక దృఢత్వానికి మరియు మానసిక స్థైర్యానికి ప్రతీకలుగా నిలిచే వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ మరియు యోగా వంటి క్రీడలు పోలీసు శాఖలో స్ఫూర్తిని నింపే అంశాలన్నారు.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు!

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ అడుగులు వేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా సోమవారం జిఓ ఆర్‌టి నెంబరు 1859ని విడుదల చేసింది. ఉద్యోగుల ప్రమోషన్లు, వారి సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘాన్ని ఆదేశించింది. మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, పయ్యావుల కేశవ్, పి నారాయణ, సత్యకుమార్ యాదవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సంధ్యారాణి, గొట్టిపాటి రవికుమార్ ఉన్నారు. మంత్రుల కమిటీ తన బాధ్యతలను నిర్వహించేందుకు అవసరమైతే ఏ ఇతర శాఖనుంచైనా నిపుణుడి సహకారం తీసుకోవచ్చని జిఓలో పేర్కొంది. మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడం పట్ల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఛైర్మన్ ఎమ్‌డి జానిపాషా, సెక్రటరీ జనరల్ విప్పర్తి నిఖిల్‌కృష్ణ, కన్వీనరు షేక్ అబ్దుల్ రజాక్ హర్షం వ్యక్తం చేశారు.

# వైద్య కళాశాలల్లో 300 ఎంబిబిఎస్ సీట్ల పెంపునకు కేంద్రం అనుమతి

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అదనంగా వైద్య కళాశాల్లో 300ల ఎంబీబీఎస్ సీట్లు పెంపుకు కేంద్ర ప్రభుత్వం(జాతీయ మెడికల్ కౌన్సిల్) అనుమతినిచ్చింది.దేశంలో ఈ ఏడాది కొత్తగా 9,075 ఎంబీబీఎస్‌సీట్లుకు కేంద్రం అనుమతినిచ్చింది.ఈ క్రమంలో ఏపీ 300 ఎంబీబీఎస్ సీట్లు కేటాయించింది.ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలకు ఇప్పటికే 50 అదనపు సీట్లు.నంద్యాలలోని శాంతి రామ్ వైద్య కళాశాలకు అదనంగా 100 సీట్లు.తిరుపతిలో అన్నా గౌరీ కళాశాలకు 150 సీట్లు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులిచ్చింది.

14-10Pg3exHMNWJQELVSCKTP 3 VJA_14-10Pg3exHMNWJQELVSCKTP.qxd 10/14/2025 1:37 AM Page 1





రైతులు,ఇతరులతో చంద్రబాబు సమూహ ఛాయా చిత్రం

# అమరావతి రైతుల త్యాగాలు మరువను :సిఎం చంద్రబాబు

## - రైతులను సత్కరించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. రైతుల అవస్థలు చూశాను...రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్‌డీఏ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. 'ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్‌డీఏ భవనం ప్రారంభమైంది.'ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్‌డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ,ప్రైవేటు భవనాలు వస్తాయి. భూములిచ్చిన రైతులను అందరి వేదికపై సత్కరించారు. వారితో సమూహ ఛాయా చిత్రం దిగారు.ఇదొక అనుభూతి కాదు,మీ త్యాగాలను భవిష్యత్తు తరలాలకు తెలిపే మహోన్నత చరిత్ర పుటల్లో నిలిచే సాక్ష్యమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితి రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా...ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం.అప్పటికే ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేశాం.రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది. ఒక్క అమరావతిలోనే గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారు' అని చంద్రబాబు అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురితో చంద్రబాబు భాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,మంత్రి నారాయణ, ఎంఎల్ఏ శ్రావణ్‌కుమార్‌లకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతుల ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. అమరావతిలోని సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ కార్యాలయ భవనం (ప్రతిష్ఠాత్మకమైన నెట్ జీరో ఎనర్జీ డిజైన్) ధృవపత్రం సాధించింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) ప్రతినిధులు ఈ అవార్డును ఆదివారం ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబుకు ప్రదానం చేశారు. అమరావతిలో ఈ తరహా గుర్తింపు పొందిన తొలి భవనంగా సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం నిలవడం విశేషం. వార్షిక విద్యుత్ అవసరాలన్నింటినీ పునరుత్పాదక శక్తి వనరుల ద్వారా సమకూర్చుకునేలా ఈ భవనాన్ని రూపొందించారు. దీని కోసం 540 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ సిస్టంను అమర్చారు. మిగిలిన అవసరాల కోసం పునరుత్పాదక శక్తి వనరుల సమర్థ వినియోగం ద్వారా పూర్తి స్థాయిలో నెట్ జీరో ఎనర్జీ సాధించింది. ఈ సందర్భంగా కమిషనర్ కె.కన్నబాబు మాట్లాడుతూ...ఈ గుర్తింపు పర్యావరణ పరిరక్షణను ప్రతిబింబిస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.1.05కోట్ల విరాళం



**తిరుమల,అక్టోబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళా లందించి అవసరమైన వారికి సేవలందిం చేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు గుంటూరుకు చెందిన అభయహస్త ఫైనాన్స్ సర్వీసెస్ సిఎఫ్ఓ సింహాద్రి వెంకట శివప్రసాద్ 10,00,116 రూపాయలు విరాళాల డిడిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. సోమవారం సాయంత్రం ఈ విరాళాలను టిటిడి బోర్డుసభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, జంగా కృష్ణమూర్తితో కలసి దాత అందించారు. అలాగే టిటిడి ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన ఏడిఓ ఫౌండేషన్ ఎన్జీఓ సంస్థ 75లక్షల రూపాయలు డిడిని ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన ఎం. రాకేశ్‌రెడ్డి టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి 10లక్షలు రూపాయలు డిడి అందజేశారు. తిరుపతికి చెందిన బాలాజీ రైల్వేడివిజన్ సాధనసమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ ఎస్వీ విద్యాదానం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు చెక్కును అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా దాతల ఉదారతను టిటిడి అభినందించింది.

## 'తుంబురుతీర్థం'లో నిరంతర పుణ్యస్నానాలెప్పుడో?

### - సకల పాపాలు తొలగిపోతాయని విశ్వాసం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో వెలసిన కలియుగవైకుంఠం తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రంలో మూడున్నరకోట్ల పుణ్యతీర్థాల్లో తుంబురుతీర్థం పుణ్యస్నానాలకు సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించే విషయంపై చర్చ మొదలైంది. ఈ పుణ్యతీర్థం తిరుమల రిజర్వుఫారెస్ట్ పరిధిలో ఉండటంతో సాధారణ రోజుల్లో భక్తులను అనుమతించడంలేదు. సప్తగిరులపై ప్రకృతి సిద్దంగా వెలసిన తీర్థాలలో ఏడుతీర్థాలు అత్యంత పవిత్రమైనవిగా ధర్మ,జ్ఞాన, భక్తి,వైరాగ్య ముక్తి ప్రదాయాన్ని కలిగిస్తాయని ప్రగాఢ విశ్వాసం. శ్రీవారిపుష్కరిణి, రామకృష్ణ తీర్థం, ఆకాశగంగ, పాపవినాశనం, కుమారధార, తుంబురుతీర్థం,పాండవతీర్థం ఈ పుణ్యతీర్థాల్లో ఏడాదికోసారి మాత్రమే కొన్ని పుణ్యఘడియలు ప్రవేశిస్తాయి. ఈ సమయాల్లో ఆయా తీర్థాల్లో



ముక్కోటి ఉత్సవాలు నిర్వహించి ,భక్తులు స్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తారు. తుంబురుతీర్థంలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగి ముక్తికలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇదే ప్రగాఢనమ్మకంతో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అటవీశాఖ అధికారులతో కలసి రెండునెలల ముందు తుంబురుతీర్థం పర్యటించారు. ఈ తీర్థంలో ఉన్న సదుపాయాలు, సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించి పుణ్యస్నానాలాచరించేలా చూస్తే ఎలా ఉంటుందనే కోణంలో ఆరా తీశారు. తుంబురుతీర్థ ముక్కోటి మార్చి,ఏప్రిల్ నెలల్లో పాల్గుణ పౌర్ణమి, చైత్ర పౌర్ణమి రోజుల్లోమాత్రమే అనుమతించడం వల్ల చాలామంది భక్తులు తుంబుతీర్థంను సందర్శించలేకపోతున్నారని తెలుసుకున్నారు. ఆ రెండుప్రత్యేక రోజుల్లో సుమారుగా 25వేల మంది వరకు భక్తులు ఈ తీర్థంలో పవిత్ర స్నానాలాచరిస్తారు. రిజర్వుఫారెస్ట్‌లో ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిటిడి పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తుంది. నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ,తాగునీరు, వైద్యశిబిరాలు వంటివి సౌకర్యాలు కల్పిస్తారు. తీర్థానికి చేరుకునేందుకు సులభంగా అవసరమైన నిచ్చెనలు,తాగునీటి కొళాయిలు ఏర్పాటుచేస్తారు. దీర్ఘకాలిక వ్యాధులైన ఆస్తమా, స్థూలకాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని తీర్థానికి అనుమతించరు. ఈ నేపథ్యంలో తిరుమలలో పాపవినాశనం జలాశయాంలో ప్రతిరోజూ భక్తులు స్నానమాచరించినట్లే తుంబురుతీర్థంకు అనుమతించే విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో టిటిడి అధికారులు, అటవీశాఖ నుండి ఎలాంటి సహకారం, అనుమతులు లభిస్తాయనేది కూడా చూడాల్సి ఉంది. తిరుమల శ్రీవారి ఆలయానికి ఉత్తరదిక్కున ఉన్న తుంబురుతీర్థంలో స్నానం చేయడం వల్ల పుణ్యం కలుగుతుందని విశ్వాసానికి టిటిడి సహకారం అందిస్తుందనే భక్తులు ఆశిస్తున్నారు.

## అందుబాటులోకి టిటిడి క్యాలెండర్లు, డైరీలు

**తిరుమల,అక్టోబర్ 13ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి సంబంధించి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ముద్రించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు భక్తులకు అందు బాటులోకి వచ్చాయి. వీటిని గతనెల 24వతేదీ సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించిన విషయం విదితమే. ప్రస్తుతం తిరుమల,తిరుపతితోబాటు హైదరాబాద్, విజయవాడ,విశాఖపట్నం, హిమాయత్ నగర్, న్యూఢిల్లీ,ముంబై, బెంగుళూరు, వేలూరు,చెన్నైలతోబాటు ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరులోని టిటిడి కల్యాణమండపాల్లో టిటిడి నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. 12పేజీలు క్యాలండర్, ఆరపేజీల క్యాలండర్, టేబుల్ టాప్ క్యాలండర్, డీలక్స్‌డైరీలు, పెద్దడైరీలు ఇలా స్వామివారి ప్రతిమల క్యాలండర్లు కొనుగోలుచేసుకునే అవకాశం కలిగింది. టిటిడి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా భక్తులు బుక్‌చేసుకునే సదుపాయం టిటిడి కల్పించింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్న వారికి తపాలశాఖ ద్వారా ఇంటివద్దే టిటిడి డైరీలు, క్యాలండర్లు అందజేయబడుతాయి. "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి,టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లో పొందవచ్చు.



## 15 నుంచి హుబ్లీ - గుంతకల్లు

# మెమో పాసింజర్



**గుంతకల్లు రైల్వే , అక్టోబర్ 13, ప్రభాత వార్త:** ప్రస్తుతం హుబ్లీ గుంతకల్లు హుబ్లీ మధ్య తిరిగే పాసింజర్ రైలుకు ఈనెల 15 అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెమో బోగీలతో నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ప్రతి రోజూ నైరుతి రైల్వే హుబ్లీదక్షణ మధ్య రైల్వే గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 56911/12 పాసింజర్ రైలుకు ఈనెల 15 నుంచి అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెయిన్ లైన్ ఎలెక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (మెమో) బోగీలతో నడుపుతున్నట్లు తెలిపారు.

# గిరిజన విద్యార్థినిల మృతిపై ఎన్ హెచ్ ఆర్ సి కి ఫిర్యాదు

## అరకు ఎంపి ఆధ్వర్యంలో గిరిజన మాజీ ఎమ్మెల్యేలు

**కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబర్ 13 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం కురుపాం కేంద్రంగా ఉన్న రెండు గిరిజన పాఠశాలల్లో పచ్చకామెర్ల వ్యాధితో ఇద్దరు మృతి చెంది వందల సంఖ్యలో వ్యాధితో గిరిజన విద్యార్థినిలు ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ మెరుగైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని కనుక వెంటనే చర్యలు తీసుకోవాలని ఢిల్లీలో ఎన్ హెచ్ ఆర్ సి ఛైర్మన్‌కి ఫిర్యాదు చేశారు. సోమవారం ఢిల్లీలో గల నేషనల్ హ్యూమన్ రైట్స్ ఛైర్మన్‌కు అరకు ఎంపీ తనుజారాణి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ గిరిజన మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఉప ముఖ్యమంత్రిలు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్యం జిల్లా కురుపాం మండలంలో గల గురుకుల పాఠశాలలో కల్పన, అంజలి అనే గిరిజన విద్యార్థినిలు మృతి చెందారని, ఇప్పటికీ విశాఖ కేజిహెచ్, పార్వతీపురం మన్యం జిల్లా కేంద్ర ఆస్పత్రిలోనూ, కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ చికిత్స పొందుతున్నారని అన్నారు. అంతేకాకుండా గురుకుల సమీపంలో గల ఏకలవ్య పాఠశాలలో కూడా సుమారు 30 మంది వరకు వ్యాధి సోకి ఆసుపత్రి పాలయ్యారని అన్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం చేయించటంలో చర్యలు చేపట్టలేదని వారు ఫిర్యాదుల పేర్కొన్నారు. ముఖ్యంగా నీటి కాలుష్యం అవ్వడం, మలం నీరు కలవడం వలన వ్యాధి విద్యార్థులందరికీ వ్యాపిస్తుందని వారు పేర్కొన్నారు. చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులకు నష్టపరిహారమైనా చెల్లించలేదని వారు అన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఛైర్మన్‌ను కోరినట్లు తెలిపారు. విద్యార్థినిలకు ఇలా జరగడం దురదృష్టకరమని విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఎన్ హెచ్ ఆర్ డి ఛైర్మన్ స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తనుజా రాణి, పుష్ప శ్రీవాణి, రాజన్నదొర, పార్వతీపురం మన్యం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు పరీక్ష రాజ్, అరకు పార్లమెంట్ పరిధిలో గల ఎమ్మెల్యేలు, మాజీ గిరిజన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సమాచార పౌర సంబంధాల సంచాలకుడుగా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతలు స్వీకరించారు.సోమవారం ఉదయం ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షి ంచారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
...విశ్వాసానికి మరోపేరు
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్థు,
ఎవిఆర్ వినయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్, విశాఖపట్నం-530003, మొబైల్: 98312 00669, 96409 33383

**ఉద్దేశించిన అమ్మకం నోటీసు**

09-10-2025

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి నిబంధన 8(6) క్రింద

మెస్సర్స్ వెంకట భార్గవి కాటన్ కార్పొరేషన్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతివాద కోటేశ్వరమ్మ, బిజినెస్ చిరునామా: 1వ అంతస్తు, 5-47, మెయిన్ రోడ్, ఏటుకూరు, గుంటూరు-522017. ప్రొప్రయిటర్ చిరునామా: ప్రతివాద కోటేశ్వరమ్మ, 1వ అంతస్తు, డి.నెం.5-47, మెయిన్ రోడ్, ఏటుకూరు, గుంటూరు-522017, ప్రతివాద వెంకట రవికుమార్, 1వ అంతస్తు, డి.నెం.5-47, మెయిన్ రోడ్, ఏటుకూరు, గుంటూరు-522017.

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి నిబంధన 8(6) క్రింద చదువబడు SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(4) & 13(8) కింద సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు నోటీసు

రిఫరెన్స్: లోన్ ఖాతా నెం.లు: 05704011000930, 04707121000074 & 05708191000018

పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ వారు తేది.13.05.2021న జారీ చేసిన నాటి నోటీసును చూడండి. సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, మరియు కింద సంతకం చేసిన వ్యక్తి తేది.16-09-2021న క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకుంటూ తేది.16-09-2021న జారీ చేసిన స్వాధీన నోటీసును కూడా చూడండి.

ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.1: తేది.22-09-2018 నాటి పార్టీషన్ డాక్యుమెంట్ నెం.4293/2018 ప్రకారం, శ్రీమతి ప్రతివాద కోటేశ్వరమ్మ మరియు శ్రీ ప్రతివాద వెంకట రవికుమార్ గారి పేరున గల ఆస్థి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామ పంచాయితీ ఏరియా, ప్రత్తిపాడు గ్రామం, డి.నెం.114/ఎ, ఎ.6.14 సెంట్లు విస్తీర్ణం మరియు అందలి ఎ.1.25 సెంట్లు 6050 చ.గ.లు మరియు దక్షిణం వైపు 5566 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: సర్కారు డొంక, దక్షిణం : ఆలపాటి సుబ్బారావు గారి స్థలము, పడమర: గోపు జయప్రకాష్ గారి భూమి, ఉత్తరం: ప్రతివాద వెంకట రవికుమార్ గారి స్థలము.
ఈ హద్దుల మధ్య 5566 చ.గ.లు లేదా 4653.7 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము మాత్రమే

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామ పంచాయితీ ఏరియా, ప్రత్తిపాడు గ్రామం, డి.నెం.114/ఎ, ఎ.6.14 సెంట్లు విస్తీర్ణం మరియు అందలి ఎ.1.25 సెంట్లు 6050 చ.గ.లు మరియు దక్షిణం వైపు 484 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: సర్కారు డొంక, దక్షిణం: ప్రతివాద కోటేశ్వరమ్మ గారి స్థలము, పడమర: గోపు జయప్రకాష్ గారి భూమి, ఉత్తరం: కోట కృష్ణవేణి గారి స్థలము.
ఈ హద్దుల మధ్య 484 చ.గ.లు లేదా 404.67 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము మాత్రమే.
ఈ పై రెండు ఐటమ్‌లు 5566 చ.గ.లు + 484 చ.గ.లు = 6050 చ.గ.లు విస్తీర్ణం
లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ 16.15035, 80.334914

తేది.25-01-2020 నాటి డాక్యుమెంట్ నెం.835/2020 ప్రకారం, శ్రీమతి ప్రతివాద కోటేశ్వరమ్మ గారి పేరున గల ఆస్థి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ జిల్లా, మునుపటి చోడవరం పంచాయితీ ఏరియా, ప్రస్తుత గుంటూరు క్రొత్త మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, చోడవరం గ్రామంలోని డి.నెం.199/బి లో ఎ.0.38 సెంట్లు అందలి ఎ.0.25 సెంట్లు డి.నెం.199/సి లోని ఎ.0.36 సెంట్లు, డి.నెం.199/డి లోని ఎ.1.99 సెంట్లు అందలి ఎ.0.11 సెంట్లు, డి.నెం.202/4 లోని ఎ.0.42 సెంట్లు భూమి కొనసాగింపుతో కొనుగోలుదారుడు పొందిన ఎ.1.59 సెంట్లు విస్తీర్ణం గల భూమి ప్లాట్లు గా ఏర్పడిన దానిలోని అమ్మకందారులు విక్రయించిన ప్లాటు నెం.36 యొక్క విస్తీర్ణం 361.66 చ.గ.లు విస్తీర్ణం గల స్థలమునకు హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్థి, పడమర: ప్లాటు నెం.35 స్థలము, ఉత్తరం: 25 అడుగులు వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల ఆస్థి.
లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ 16.243984 ,80.340981

దీనికి సంబంధించి, మీరు తేదీ.30.09.2024 నాటికి రూ.1,38,40,864.11 పై. (అక్షరాలా ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల నలభై వేల ఎనిమిది వందల అరవై నాలుగు రూపాయలు మరియు పదకొండు పైసలు మాత్రమే) బకాయిలను, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలతో కలిపి, ప్రస్తుత తేదీ వరకు 11.40% వడ్డీతో మరియు సదరు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తరువాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకం వారిచే అయిన ఖర్చులతో కలిపి, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించాలని మరియు పైన పేర్కొన్న ఆస్తులను నాచే విడుదల చేయించుకోవాలని ఇందుమూలముగా కోరడమైనది.మీరు నిర్ణీత కాలంలో పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, బకాయిలను వసూలు చేయడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నిబంధనల ప్రకారం సముచితమైనవిగా భావించిన ఇతర చర్యలు తీసుకోవడానికి, దిగువ సంతకందారు పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించవలసి ఉంటుంది.

తేది: 09-10-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్


# అమరావతి షాపింగ్ ఫెస్టివల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ 2025 నేటి నుంచి 19వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ కలెక్టర్ కార్యాలయంలో వివిధ మోటారు వాహనాల షోరూముల యజమానులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. షాపింగ్ ఫెస్టివల్ కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలు ఇటు వినియోగదారులకు అటు వ్యాపార, వాణిజ్య సంస్థలకు అందేలా ప్రత్యేక ప్రచారంతో అవగాహన కార్యక్రమాలతో పాటు వివిధ వినూత్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ లో స్టాళ్లు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మోటార్ వాహనాలకు సంబంధించి తగ్గిన జీఎస్టీ వివరాలను స్టాళ్లలో ప్రదర్శించడంతోపాటు బ్రాండ్ ప్రమోటింగ్ చేసుకోవచ్చన్నారు.సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అలీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. కార్లు, బైకులు, ఆటోలు తదితర వాహనాల షోరూంల యజమానులు, ప్రతినిధులతో కలిసి గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమష్టి భాగస్వామ్యంతో ఫెస్ట్ ను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వాణిజ్యం, వినోదానికి వేదికగా నిలిచే షాపింగ్ ఫెస్టివల్‌లో వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, హస్తకళాకారులు.. ఇలా వివిధ వర్గాలవారు తమ స్టాళ్లను ఏర్పాటుచేసుకొని బ్రాండ్ ప్రమోటింగ్ చేసుకోవచ్చన్నారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు జీఎస్టీ ప్రయోజనాలు కల్పించడంతో పాటు దీపావళి పండగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, రాయితీలు ప్రకటిస్తాయన్నారు. మెగా లక్కీ డ్రాలతో పాటు ఉత్తమ స్టాళ్లకు అవార్డులు కూడా అందించనున్నట్లు వెల్లడించారు. దాదాపు 100 స్టాళ్లతో ఏర్పాటుచేసే ఈ ఫెస్ట్‌లో జీఎస్టీ సంస్కరణల ఫలాలపై మేధోమథన చర్చలు, సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఈ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని, స్థానిక వ్యాపారులు, ప్రజలు ఫెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు...సూపర్ జీఎస్టీతో ప్రతి కుటుంబానికి రూ. 12 వేల వరకు ఆదా.. సూపర్ జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు దాదాపు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు రూ. 250 కోట్లు రూ. 300 కోట్లు ఆదా అవుతుండగా ప్రతికుటుంబానికి నెలకు రూ. 6 వేలు నుంచి రూ. 12 వేల వరకు ఆదా అవుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలపై గతంలో 28 శాతం జీఎస్టీ ఉండగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో అది 18 శాతానికి తగ్గిందన్నారు.

# ఖరీఫ్‌లో 30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు లక్ష్యం

## : ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు

**సచివాలయం,అక్టోబర్ 13,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఈఏడాది ఖరీఫ్‌సీజన్‌లో భారత ప్రభుత్వం ద్వారా 30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని భారత ఆహార సంస్థ రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ ఛైర్మన్,పార్లమెంట్ సభ్యులు,లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.నగరంలోని పటమట యనమలకుదురు రోడ్డులోని భారత ఆహార సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో భారత ఆహార సంస్థ రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని ఛైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు పాత్రికేయులతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత ఏడాది ఖరీఫ్‌లో 15.92లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సంస్థ ద్వారా కొనుగోలు చేశామన్నారు.ఈ ఏడాది ఖరీఫ్‌లో 30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించినట్లు తెలిపారు.ఎఫ్‌సీఐ నుంచి పంజాబ్ రాష్ట్రం తర్వాత 14లక్షల టన్నుల బియ్యాన్ని 10శాతం బ్రోకెన్‌తో సేకరించడానికి అనుమతి ఉన్న రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు.రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిశాయని దాంతో పంట దిగుబడి మరింత పెరిగే అవకాశం ఉందని,దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# రాష్ట్రంలో ట్రాన్స్‌కోను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం

**విజయవాడ, అక్టోబర్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం నాణ్యమైన, నమ్మకమైన, నిరంతర విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ (ఏపిట్రాన్స్ కో) నిరంతర అభివృద్ధికి, సంస్థను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఏపిట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. ఏపిట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సోమవారం స్థానిక విద్యుత్ సౌధలో బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ ప్రసార నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచడం, నాణ్యతా ప్రమాణాలను పాటించడం కోసం ఏపిట్రాన్స్ కో అనేక ఉత్తమ పద్ధతులను అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమిష్టి కృషితో ఏపిట్రాన్స్ కో దేశంలోనే అగ్రభాగాన నిలుస్తుందని, ధీమా వ్యక్తం చేశారు

# చిరుతలొస్తున్నా పట్టించుకోవడం లేదు

## - బోనులు ఏర్పాటుచేయాలని విద్యార్థుల ఆందోళన

**తిరుపతి,అక్టోబర్13ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి అటవీప్రాంతానికి ఆనుకుని ఉన్న తిరుపతిలోని శ్రీవేంకటేశ్వరవిశ్వవిద్యాలయం, వేదవిశ్వవిద్యాలయం, స్విమ్స్ ఆస్పత్రి ప్రాంగణాల్లో తరచూ చిరుతపులుల సంచారం ఎక్కువైంది. చీకటిపడితే చిరుతపులులు రెండు మూడు సంచరిస్తున్నట్లు విశ్వవిద్యాలయాల విద్యార్థులు చెబుతూన్నారు. సిసికెమెరాల పుటేజీల్లో స్పష్టంగా చిరుతల జాడ కనిపిస్తున్నా అటవీశాఖ అధికారులుగానీ, విశ్వవిద్యాలయం భద్రత సిబ్బంది తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు బలంగా ఉన్నాయి. గత రెండునెలల క్రిందట నుండి అలిపిరి -జూపార్కు మార్గంలోని అడవినుండి చిరుత పులులు ఎస్వీయూనివర్సిటీ హాస్టల్స్ వద్ద, ఎస్వీఆరవింద్ కంటి ఆస్పత్రి పరిసరాల్లో, స్విమ్స్ ఆస్పత్రి పరిసరాల్లో, వేదవిశ్వవిద్యాలయం పరిసరాల్లో సంచరిస్తున్నాయి. అలిపిరి మార్గంలో ఇద్దరు టిటిడి ఉద్యోగులపై దాడికి ప్రయత్నించాయి. తృటిలో వాళ్ళు తప్పించుకోవడంతో ప్రాణాలుతో బయటపడ్డారు. ఇటీవల ఎస్వీయూ ప్రాంగణంలో బోన్లు ఏర్పాటుచేసి ఒక చిరుతను బంధించి అడవిలో వదలి పెట్టారు. మళ్లీ అదే చిరుత సంచరిస్తున్నదనే భయం విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు.


pnb Housing Finance Limited Ghar Ki Baat
అనుబంధం-IV-A - స్థిరాస్తి/ల యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... నిబంధన 8(6)కు ... చదువబడే దాని క్రింద ...
... 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
బ్రాంచి కార్యాలయం: విజయవాడ: #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జ్యువెల్లర్స్ పైన, ఎం.జి రోడ్, విజయవాడ-520010.
[illegible]

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/0321/873907 [illegible] | రూ. 1755173.74 & 13.11.25 | [illegible] | [illegible] | 1,468,000 | 146800 | 29.10.25 | 10,000 | 18.10.2025 | 30.10.2025 |

[illegible]
తేదీ: 14.10.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
"e" Procurement Tender Notice
No. 1/2025-26/SE(P)/EE-(PD-I)/DB/GVMC.10.10.2025
Number of works 02, Value of works Rs. 4.00 Crores
Tender Opening Dt. 13.10.2025, Closing Date. 28.10.2025
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE(PD-I) Cell No. 9848308824 For Commissioner,GVMC

నిరంతరం జీవిత క్రమంలో పాత విషయాలు మరిచి కొత్త విషయాలు గ్రహిస్తూ జీవించేవారికి మృత్యుభయం ఉండదు.

-రోజర్

# ఆరోగ్యశ్రీ సేవలకు అనారోగ్యం!


తెలుగు రాష్ట్రాల్లో ఆరోగ్యశ్రీ లేదా ఆరోగ్యశ్రీ రోగుల సేవలకు ఆయా ఆరోగ్య సంస్థలు మొండికేస్తున్నాయి. ప్రభుత్వ ప్యాకేజీలకులోబడి తమకు గిట్టుబాటు కాకున్నా అన్ని ఆరోగ్యసేవలను సజావుగా చేస్తూ 'మేముసైతం' అనుకుంటున్న కార్పొరేట్ ఆస్పత్రులకు ప్రభుత్వం నుంచి బకాయిలు అందడం లేదు. తమవద్దకు నేరుగా వచ్చే రోగులకు తాము నిర్దేశించుకున్న మేరకు ఫీజులు, వైద్యసేవలు వగైరా ఎంతైనా తీసుకోవచ్చు. దాని మీద ఎలాంటి అదుపు లేదు. కానీ ప్రభుత్వం కేటాయించిన ఉద్యోగులకు, జర్నలిస్టులకు దారిద్ర్య రేఖకుదిగువనున్న కుటుంబాల కోసం ప్రత్యేకించి ప్రభుత్వం అందచేస్తున్న ఏరకమైన కార్డులైనా ప్రభుత్వ నిర్దేశిత ప్యాకేజీ మాత్రమే బిల్లింగ్ చేయాలి. అంతకన్నా పైసా ఎక్కువ వసూలు చేయరాదు. ఆ బిల్లులు అందచేసిన తర్వాత ఎప్పటికో కానీ ప్రభుత్వం నిధులు విడుదల చేయదు. దాంతో కార్పొరేట్ ఆస్పత్రులు నడిపేందుకు నిధుల్లేవని డీలా పడిపోతున్నాయి. చివరాఖరుకు తాము పేదల వైద్యానికి దూరమని తేల్చి చెప్పేస్తున్నాయి. వైద్య సేవలకు ఆరోగ్య శ్రీ ఎన్టీఆర్ వైద్యసేవ అని ఏ పేరిట అందిస్తున్నా చికిత్సల బిల్లుల విషయంలో 800 కార్పొరేట్ ఆస్పత్రులు ఇప్పుడు సత్వర వైద్యానికి 'నో' చెబుతున్నాయి. ఒకసారి బకాయిపడితే అధికార వర్గం కొంత కాలం వ్యవహారాన్ని సాగతీయడం, ఆపైన ఎంతో కొంత చెల్లింపుల కోసం నిధులు విడుదల చేస్తుంటాయి. ఈ విధమైన తాత్సారంతో కార్పొరేట్ ఆస్పత్రులు అడకత్తెరలో పోకచెక్క చందాన ఆర్థిక వెసులుబాటు లేక నలిగిపోతున్నాయి. ఆయా కార్డుల మీద రోగులకందించే వైద్యసహాయానికి ఆస్పత్రుల వారుబిల్లు అందించిన 45 రోజుల్లోగా ప్రభుత్వం బిల్లు పేమెంట్ చేయాలన్న ఒప్పందం ఉన్నా దాని ప్రకారం నిధులు అందించడంలో వెనకడుగు వేస్తున్నందున ఇలాంటి సమస్య పుడుతోంది. ప్రభుత్వనిర్దేశిత ధరలకే వైద్య చికిత్సలు అందివ్వడంలో కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు వచ్చే ఆర్థిక లబ్ధి ఏమీ ఉండదు. అయినా కారుణ్య భావంతోనూ, ప్రభుత్వ పథకాలకు చేయూతనందించడం ద్వారా తమ ఆస్పత్రుల ప్రాభవాన్ని పెంచుకోవాలని కొన్ని ఆస్పత్రులు ముందుకొస్తున్నాయి. కాగా ప్రభుత్వం కోరినప్పుడు మిగిలిన ఆసుపత్రులు కూడా ప్రజాసేవలో భాగంగా ప్రభుత్వానికి కలిసిరావాల్సిందే. స్టాఫ్ జీతాలు, మందులు, చికిత్సా పరికరాల ధరలు బాగా పెరిగినందున వాటిని భరించడం కష్టంగా ఉందని కార్పొరేట్ ఆస్పత్రులు ఆవేదనవ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్యశ్రీ ఆసుపత్రులు మొండికేసి సేవలు నిలిపివేస్తున్నప్పుడల్లా కొన్ని నిధులు ప్రభుత్వం నుండి వస్తుంటాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదేపద్ధతి అమలవుతోంది. కనీసం ఆపరేషన్ ఖర్చులు కూడా రావడం లేదని ఆస్పత్రి యాజమాన్యాలు ఆందోళనపడుతున్నాయి. ప్రభుత్వ ఉచిత వైద్య సేవలుఆపి ప్రైవేట్ ఆస్పత్రులుగా నడుపుకుంటే ప్రభుత్వపర వైద్యసేవల అందుబాటుకు మరింత కష్టతరమవుతోంది. అయినా కార్పొరేట్ ఆస్పత్రులన్నీ తెగించి ప్రస్తుతం వైద్యసేవలను నిలిపివేశారు. తెలంగాణలో 477 ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వైద్యం లభిస్తుంది. ఈమధ్యనే తెలంగాణలో 62ఆసుపత్రులు తాము తక్కువ ప్యాకేజీకీకాదు. సకాలంలో బకాయిల్లేకుండా పూర్తిస్థాయిలో బిల్లులు సొమ్ము విడుదల చేయగలిగితేనే తాము వైద్యసేవల్ని కొనసాగిస్తామని అల్టిమేటం జారీ చేశాయి. దాంతో కొన్ని నిధులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయడంతో కాస్త ఉపశమనం కలిగింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులలో అనేక ప్రైవేట్, నెట్‌వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ఔట్‌పేషంట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేశాయి. కొన్ని ఆసుపత్రులు అత్యవసర కేసులను మాత్రమే చూస్తున్నాయి. ప్రభుత్వం నుంచి దాదాపు రూ. 1500 కోట్లకుపైగా బకాయిలుంటాయని లెక్క చెబుతున్నారు. ఒకవేళ ప్రభుత్వానికి పెట్టిన బిల్లుల మంజూరులో కూడా వ్యత్యాసాలున్నట్లు కొన్నిఆస్పత్రులు ఆరోపిస్తుంటాయి. రాష్ట్రమేదైనా ఆర్థిక సంబంధిత అంశాల్లోనే'ఆరోగ్యశ్రీ' చికిత్సలు ఆగిపోతున్నాయి. ప్రభుత్వం తక్షణం నిధుల బకాయిలు విడుదల చేయలేకపోతోంది. ప్రయివేటు ఆస్పత్రులు వైద్యసేవలకు ముందుకురాలేకపోతున్నాయి. ఈ సమస్యలు ఎప్పటికప్పుడు తాత్కాలిక పరిష్కారానికే పరిమితమవడంతో తరచు ఇలాంటి విరామం వస్తోంది. రోగులు ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిల మొత్తంపై రెండు రకాల వాదనలు వినిపిస్తున్నాయి. సెంట్రలైజెడ్ ఫైనాన్సియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో రూ.674 కోట్ల మేరకు బకాయిలున్నట్లు చూపెడుతోంది. ఇవిగాక తాజాగా పేరుకున్న బకాయిలు 3వేల కోట్లకుపైగానే ఉన్నాయని తేల్చారు. ఒక నిర్దిష్టమైన పరిష్కారం లేకుంటే ఆరోగ్యశ్రీని నమ్ముకున్న రోగులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఆయా ప్రభుత్వాలు తమకు ఉన్న ఆర్థిక లోటుతోనో, బడ్జెట్‌లోటుతోనో ముడిపెట్టకుండా ఏటా బడ్జెట్‌లలో ఆరోగ్యశ్రీ,తదితర వైద్యసేవలకు ప్రత్యేక కేటాయింపు చేసి ఆదుకోవాల్సిన అవసరముంది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ పథకం కింద పేద రోగులకు అందించే ఉచిత చికిత్ససేవలను గత 3 రోజులుగా ఆరోగ్యశ్రీ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులన్నిటా ఓపిడి సేవలు నిలిపివేయడం వల్ల గ్రామీణ రోగులు బాగా ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వ పరిశీలనలో ఆసుపత్రులకు కేవలం రూ. 2700కోట్ల బకాయిలే ఉన్నాయి. పెండింగ్ బకాయిలు కూడా ఇవ్వాల్సి ఉన్నందున ప్రభుత్వ ఆర్థిక భారాన్ని అత్యవసరంగా మోయగల పరిస్థితి లేదని ప్రభుత్వవర్గాల వివరణ. ప్రత్యామ్నాయం ఏర్పాట్లు లేకపోవడం అర్థాంతరంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం పేద రోగులకు అసౌకర్యం కలిగింది.

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



స్వామి వివేకానంద

సంతోషాన్ని ఇచ్చేది సంపద, లేదా వైభవం కాదు. ప్రశాంతమైన మనసు, వృత్తి మాత్రమే.



థామస్ జెఫర్సన్

# బిసిలకు ఇంకా అరకొర 'సంక్షేమ'మేనా?

**తెలంగాణాలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నికల సమయంలో బిసిని ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా అగ్రవర్ణాల వ్యక్తిని నియమించారు. బిసిల పట్ల కాంగ్రెస్‌ను మించి చులకనభావం బిజెపి పెద్దలకు ఉన్నట్లు ఈ పరిణామాలన్నీ స్పష్టంగా తేటతెల్లం చేస్తున్నాయి. యస్.సి,యస్.టి, అగ్రవర్ణాల పేదలు వారి జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారు. కానీ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలు మాత్రం ఇంకా కటిక పేదరికాన్ని అనుభవిస్తున్నారు. రాజ్యాంగ పరంగా ఫలాలు అందించినప్పుడే బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతారు**



కెలసాని శివప్రసాద్

బిసి కులాల వారందరికీ చేతి వృత్తులే జీవనాధారం. కొద్ది కాలంగా చేతి వృత్తులు అంతరించిపోతూ ఉండడం, చేతివృత్తులలోకి వివిధ కార్పొరేట్ సంస్థలు ప్రవేశించడంతో బిసిల బ్రతుకులు అగమ్యగోచరంగా మారాయి. నానాటికీ దిగజారిపోతున్న బిసిల బ్రతుకులు గాడిన పెట్టవలసిన బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటూ అన్ని రాజకీయ పార్టీలపై ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. కానీ అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు బిసిలను ఓటర్లుగానే చూస్తున్నాయనేది నిర్వివాద అంశం. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలు బిసిలను స్మరిస్తూ వారి ఓట్ల కొరకూ అనేక అసాధారణ హామీలు రాజకీయ పార్టీలు ఇస్తూ ఉన్నాయి. ఎన్నికలు ముగిసిన వెంటనే అధికారంలోకి వచ్చిన రాజకీయపార్టీలు ఎన్నికల సమయంలో బిసిలకు తాము ఇచ్చిన హామీలు అటకెక్కించడం, వాటి సాధన కొరకు బిసిలు రోడ్డెక్కడం పరిపాటిగా మారింది. ఆకోవలోకి చెందిందే ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో చెలరేగిన బిసి రిజర్వేషన్ల దుమారం. 2023లో జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అదిష్టానం స్పష్టమైన హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటివరకు బిసి రిజర్వేషన్ల పెంపు విషయంలో జరిగిన తంతు అంతాచాలా హాస్యాస్పదంగా, ఆశ్చర్యకరంగా కనిపిస్తూ ఉంది. వాస్తవంగా రాజ్యాంగ పరంగా షెడ్యూల్డ్ 9లో పొందుపరచినప్పుడే కుల రిజర్వేషన్లకు అధికారికంగా గుర్తింపు, రక్షణ, జీవం ఉంటాయనేది నిర్వివాద అంశం. అత్యున్నత న్యాయ స్థానాలలో ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల కులరిజర్వేషన్లపై వెలువడిన తీర్పులు అందుకు ఉదాహరణలుగా అనేకం కనిపిస్తూ ఉన్నాయి. యం.ఆర్. బాలాజీ, మైసూర్ స్టేట్ మధ్య 1962లో జరిగిన కేసులో మొట్టమొదటిగా రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తరువాత ఇంద్ర సాహ్నీ, యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసులో కూడా 1992లో 9మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తుల బృందం అదే విధమైన తీర్పును వెలువరించింది. అదే తీర్పులో 50శాతం పరిమితి సంపూర్ణమైనది కాదని, అసాధారణ పరిస్థితులలో రిజర్వేషన్లు పెంచుకోవచ్చని కూడా పొందుపరిచారు. అసాధారణ పరిస్థితులలో రిజర్వేషన్లు పెంచుకోవచ్చు అనే వ్యాఖ్యలు ప్రామాణికంగా తీసుకుని అనేకరాష్ట్రాలు తమ రాష్ట్రాలలో 50శాతం మించి రిజర్వేషన్లను పెంచుకున్నాయి. కానీ వాటికి న్యాయ స్థానాలలో చుక్కెదురు కావడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పట్లో అధికారంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ 2005లో ముస్లింలకు 5శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఆ అయిదు శాతం రిజర్వేషన్ల వలన రాష్ట్రంలో రిజర్వేషన్లు 50శాతం మించుతున్నాయని హైకోర్ట్ దానిని తిరస్కరించింది. అప్పటికే 46శాతం రిజర్వేషన్లు రాష్ట్రంలో మనుగడలో ఉన్నాయి. దాంతో 50శాతానికి కేవలం ఒకశాతం అధికంగా ఉన్నందువలన ఆ ఒక్క శాతం తగ్గించి4శాతం ముస్లీం రిజర్వేషన్లను అప్పటి ప్రభుత్వం అమలు చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం 2018లో మారాఠాలకు 16 శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఆ రిజర్వేషన్లను మహారాష్ట్ర హై కోర్ట్ కొట్టివేసింది. సుప్రీం కోర్ట్ కూడా ఆ రిజర్వేషన్లను 2021లో తిరస్కరించింది. కానీ 1994లో పి.వి.నరసింహారావు ప్రభుత్వం భారత రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ 9లో పొందుపరచడం వలన తమిళనాడు రాష్ట్రంలో కొనసాగిస్తున్న 69 శాతం రిజర్వేషన్లకు ఎటువంటి ఇబ్బందిలేకుండా పోయింది. అదేవిధంగా అధికరణ 15(5),16(5)ప్రకారం 103 రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు (ఇ.డబ్ల్యూ.యస్) 10శాతం రిజర్వేషన్లను 2022లో కేంద్ర





ప్రభుత్వం కల్పించింది. దాంతో ఈ రిజర్వేషన్ల మనుగడకు కూడా ఎటువంటి అడ్డంకులు కలగడం లేదు. తెలంగాణా రాష్ట్రప్రభుత్వంలోని అపార అనుభవం కలిగిన న్యాయవాదులకు, సుదీర్ఘపాలనా అనుభవంతోపాటూ విషయ పరిజ్ఞానం అన్నిరంగాలపై అత్యధికంగా ఉన్న బ్యూరోకాట్లకు, దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన పాలకులకు ఈ విషయాలన్నీ తెలియవు అంటే ఎవరైనా నమ్మగలరా? ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటూ యావత్తు భారతదేశంలో 55 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతి జాతులు (బిసి) స్వతంత్ర భారత్ ఆవిర్భవించి ఎనిమిది దశాబ్ధాలు కావస్తున్నా ఇంకా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉండిపోవడంలో దోషులు ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలే అయినా! ప్రధాన దోషులు మాత్రం ప్రధాన పార్టీలే అని కచ్చితంగా చెప్పవచ్చు. స్వాతంత్ర్యం లభించిన నాటి నుండి దాదాపు కాంగ్రెస్, బిజెపిలే కేంద్రంలో అధికారాన్ని అనుభవించాయి. ముఖ్యంగా స్వతంత్ర భారత్‌లో అత్యధిక కాలం కేంద్రాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీనే. కానీ కాంగ్రెస్ పార్టీ బిసిలకు చేసింది శూన్యమనే చెప్పాలి. జనతా పార్టీకి చెందిన మురార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశ వ్యాప్తంగా ఉన్న వెనుకబడిన తరగతి జాతుల(ఓబిసి)కు రాజ్యాంగం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా న్యాయం చేయాలనే సదుద్దేశ్యంతో 1979 జనవరి 1న మండల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ మండల్ కమీషన్ తమ రిపోర్టును 1980 డిసెంబర్ 31న కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఆ సమయంలో జనతా పార్టీ సెక్యులర్‌కు చెందిన చరణ్ సింగ్ దేశ ప్రధానిగా ఉన్నా మండల్ కమీషన్ రిపోర్ట్ పైపమీ చర్యలు తీసుకోలేకపోయారు. సుమారు దశాబ్దం పాటూ ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల నాయకత్వాలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం అనుభవించింది. ఆ సమయంలో వారిరువురూ మండల కమీషన్ రిపోర్ట్‌ను అటకెక్కించారనే చెప్పాలి. తరువాత నేషనల్ ఫ్రంట్‌కు చెందిన వి.పి.సింగ్‌ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే1990 ఆగస్టులో మండల్ కమీషన్‌ను ఆమోదించి దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించారు. సుప్రీం కోర్టు కూడా ఓబిసి రిజర్వేషన్లు సమర్థించి వాటిని అమలు చేయమని 1992 నవంబర్ 16న అప్పటి కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. 1993 నుంచి ఓబిసి రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ తారువాత దేశాన్ని ఎక్కువ కాలం పరిపాలించిన పార్టీ భారతీయ జనతా పార్టీ. దేశాన్ని ఎన్నో దశాబ్దాలు, శతాబ్దాల నుంచి పట్టి పీడిస్తున్న అనేక జటిల సమస్యలకు బిజెపి ప్రభుత్వం పరిష్కారం చూపింది. దేశంలో 15 శాతం ఉన్న అగ్రవర్ణాల వారికి 10 శాతం ఇడబ్ల్యూయస్ రిజర్వేషన్లు కల్పించింది. 15శాతం ఉన్న అగ్రవర్ణాల వారిలో ఇడబ్ల్యూయస్ రిజర్వేషన్లకు అర్హులైన పేదలు 8శాతం మించి ఉండరని అనేక గణాంకాలు తెలియచేస్తున్నాయి. అయినా బిజెపి ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు ఎందుకు కేటాయించిందో పాలకులకే తెలియాలి. దశాబ్ధాల తరబడి పెండింగ్‌లో ఉన్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును 2023లో బిజెపి ప్రభుత్వం సునాయాసంగా గట్టెక్కించింది. 50 శాతంఉన్న మహిళలకు చట్టసభల్లో 33.3శాతం రిజర్వేషన్లు కల్పించబడింది. ఈ మహిళా బిల్లులో యస్.సి, యస్.టిలకు రిజర్వేషన్లు కేటాయించి బిసిలను విస్మరించారు. అదేవిధంగా 55శాతం పైగాఉన్న బిసిలు తమకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించమని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ కేటాయించమని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించమని, ప్రభుత్వ ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించమని దశాబ్ధాల నుంచి ప్రభుత్వాలను కోరుతున్నారు. వీటిపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నామమాత్రంగా నైనా స్పందించిన దాఖలాలు లేవు. తెలంగాణాలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నికల సమయంలో బిసిని ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా అగ్రవర్ణాల వ్యక్తిని నియమించారు. బిసిల పట్ల కాంగ్రెస్‌ను మించి చులకనభా వం బిజెపి పెద్దలకు ఉన్నట్లు ఈ పరిణామాలన్నీ స్పష్టంగా తేటతెల్లం చేస్తున్నాయి. యస్.సి,యస్.టి, అగ్రవర్ణాల పేదలు వారి జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారు. కానీ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలు మాత్రం ఇంకా కటిక పేదరికాన్ని అనుభవిస్తున్నారు. రాజ్యాంగ పరంగా ఫలాలు అందించినప్పుడే బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతారు. ●

# ప్రమాణాల ఆచరణపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా, సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితులలో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచ లేదా అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 14న నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజనీరింగ్ టాస్క్‌ఫోర్స్ (ఐఈటీఎఫ్)వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో వినియోగదారులు, నియంత్రకాలు పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రామాణీకరణప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ రోజు ఉద్దేశ్యం. వేలాది మంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపుకుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. దానికి గుర్తుగా అక్టోబరు 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపబడుతుంది. ఒక సంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పడినప్పటికీ, 1970 వరకు మొదటి ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపు కోలేదు. ప్రస్తుతం ఈసంస్థలో 125 సభ్యదేశాలున్నాయి. ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచుతారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేరువేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసన బద్ధమైనా సంస్థగా మార్చారు. అప్పటి నుంచే ఐ.ఎస్.ఐ ముద్ర ప్రకటితమైంది. ఈ ముద్ర గల వస్తువులు నాణ్యత కలిగినది. 1947లో భారతీయ ప్రమాణాల సంస్థ మొదటి రెండు విభాగాలను ఏర్పాటు చేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజనీరింగ్‌కు సబంధించినది. ఈ సంస్థ నిర్ణయించిన తొలి ప్రమాణం ఏమిటో తెలుసా, మన జాతీయ పతాకం ఎంత పొడవు,వెడల్పు ఉండాలన్నది ఈ సంస్థ నిర్ణయించింది. కాలక్రమంలో టెలి కమ్యూనికేషన్స్, టీకాలు, నూనె గింజలు, త్రాగునీరు, పాడి పరిశ్రమ వంటివి కూడా ఈ సంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కు సంస్థ అనుమతి లేనిదే ఎవరూ వాడ కూడదు. అన్ని సాంకేతిక పరీక్షలు, తనిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐ లైసెన్స్ ఇస్తుంది. ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలి. ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి. కనుక ఈ రోజున వరల్డ్ స్టాండర్డ్సడే గా జరుపుకుంటారు. ●

# ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్ సరికొత్త అడుగు

డి జె మోహన రావు

ప్రపంచంలో అగ్ర ఆర్థికశక్తిగా ఎదగాలనే మనదేశ లక్ష్యంలో ఇప్పుడు ఒక కీలకమైన అడుగు పడింది. అదే విదేశీ ద్రవ్య పరిష్కార విధానం (ఫారిన్ కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్- ఎఫ్‌సీఎస్ఎస్). దీనిని గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ అంటే గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్‌టెక్ సిటీలో ప్రారంభించడం ఈ లక్ష్యసాధనలో భాగం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అక్టోబర్ 7, 2025 నాడు ఎఫ్‌సీఎస్ఎస్‌ను ప్రారంభించారు. ఇది కేవలం సాంప్రదాయ పద్ధతి స్థానంలో కొత్త టెక్నాలజీ తీసుకురావడం మాత్రమే కాదు, ప్రపంచ దేశాల మధ్య కరెన్సీ మార్చుకునే పద్ధతిలో మనదేశం తెచ్చిన ఒక వ్యవస్థాగత మార్పు. ఈ విధాన ముఖ్యలక్ష్యం విదేశీ లావాదేవీల్లోని అనవసరమైన ఆలస్యాన్ని, అధిక ఖర్చును, ఆ ప్రక్రియలో ఉన్న ప్రమాదాన్ని పూర్తిగా తొలగించడమే. ఎఫ్‌సీఎస్ఎస్ విజయవంతమైతే మన గిఫ్ట్ సిటీ అంతర్జాతీయంగా పేరుగాంచిన లండన్, న్యూయార్క్, సింగపూర్ వంటి అగ్ర ఆర్థిక కేంద్రాలకు సమానంగా ఎదగగలుగుతుంది. ముఖ్యంగా మన దేశీయ బ్యాంకులు ఇకపై విదేశీ కరెన్సీ చెల్లింపుల కోసం ఇతర దేశాల కరస్పాండెంట్ బ్యాంకుల సేవలకు, వాటి పని వేళలకు ఎక్కువగా ఎదురుచూడాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుంది. ఎఫ్‌సీఎస్ఎస్ ఆవశ్యకతను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే, దాని రాకముందు విదేశీ లావాదేవీలు ఎలా జరిగేవో పరిశీలించాలి. సాంప్రదాయ పద్ధతిని ఒక చిన్న ఉదాహరణతో అర్థం చేసుకుందాం. గిఫ్ట్ సిటీలోని ఒక బ్యాంకు (దీనిని ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ యూనిట్ ఐబియు అంటారు) అమెరికన్ డాలర్లలో ఒక లావాదేవీ చేస్తే, ఆ డబ్బు నేరుగా చేరేది కాదు. ఆ లావాదేవీ పూర్తి కావడానికి డబ్బు అమెరికా, యూరప్‌లోని కరస్పాండెంట్ బ్యాంకులు సహా అనేక మధ్యవర్తి బ్యాంకుల సంక్లిష్టమైన గొలుసు గుండా ప్రయాణించాల్సి వచ్చేది. ఈ మొత్తం ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు 36 నుండి 48 గంటల సుదీర్ఘ సమయం పట్టేది. ఈ సుదీర్ఘ నిరీక్షణ కాలం అనేక తీవ్రమైన సమస్యలకు దారితీసేది. ఏదైనా ఒక బ్యాంకు దివాలా తీసినా లేదా డబ్బు చెల్లించడంలో రెండోది నిధులు వృథా అవడం. బ్యాంకులు ఎప్పుడూ విదేశీ ఖాతాలలో పెద్దమొత్తంలో డబ్బును నిల్వ చేసి ఉంచాలి. సిద్ధంగా ఉంచిన ఈ డబ్బు, తమ దేశీయ అవసరాలకోలేదా ఇతర పెట్టుబడులకో ఉపయోగపడేదికాదు. మూడవ సమస్య ఖర్చు పెరగడం. ప్రతి మధ్యవర్తి బ్యాంకు తమ సేవలకు తప్పకుండా ఫీజులు వసూలు చేయడంతో, చివరకు లావాదేవీ చేసే వారికి అయ్యేఖర్చు బాగా పెరిగిపోయేది. ఎఫ్‌సీ



ఎస్ఎస్ ఈ సమస్యలన్నింటికీ మూడు కీలకమైన పరిష్కారాలను చూపించింది. ఎఫ్‌సీఎస్ఎస్ ద్వారా విదేశీ కరెన్సీ లావాదేవీలు 'రియల్ టైమ్'లో అంటే తక్షణమే పరిష్కారం అవుతాయి. దీన్ని సాకారం చేయడానికి అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ (ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ- ఐఎఫ్‌ఎస్సిఎ) ఒక ప్రత్యేకమైన 'స్థానిక సెటిల్‌మెంట్ బ్యాంకు'ని ఏర్పాటు చేసింది. గిఫ్ట్ సిటీలోని అన్ని బ్యాంకులు ఈ స్థానిక బ్యాంకులో విదేశీ కరెన్సీకి సంబంధించిన ఖాతాలను తెరుస్తాయి. దీనివల్ల ఒక బ్యాంకునుంచి మరొక బ్యాంకుకు డాలర్లు పంపాల్సివస్తే, ఆ డబ్బు అంతర్జాతీయ మార్గాల గుండా ప్రయాణించకుండా, కేవలం ఈ స్థానిక ఖాతాల మధ్యే క్షణాల్లో మార్పిడి జరుగుతుంది. దీనివల్ల బ్యాంకులు తమ నిధులు ఎప్పుడు, ఎంత అందుబాటులో ఉంటాయో అనే దానిపై ఖచ్చితమైన అంచనా వేయగలుగుతాయి. ప్రస్తుతం అమెరికన్ డాలర్స్ మాత్రమే ఈ పద్ధతిలో మార్పిడి చేస్తున్నారు. త్వరలోనే ఇతర ప్రముఖ అంతర్జాతీయ కరెన్సీలను కూడా ఈ విధానంలోచేరుస్తారు. అలాగే ఈ నూతన పద్ధతిలో సెటిల్‌మెంట్ ప్రమాదం పూర్తిగా తొలగిపోతుంది. ఎందుకంటే డబ్బు పంపడం, స్వీకరించడం అనే లావాదేవీలోని రెండు భాగాలు ఒకేచోట ఒకే సమయంలో పూర్తి అవుతాయి. దీనివల్ల మధ్యలో ఆగిపోయే అవకాశమే ఉండదు. అంతేకాకుండా, బ్యాంకులు తమ లావాదేవీల కోసం విదేశీ బ్యాంకుల్లో పెద్దమొత్తంలో నిధులు వృథాగా నిల్వచేయాల్సిన అవసరం ఉండదు. విముక్తి పొందిన ఈ నిధులు దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక కార్యకలాపాలలో పెట్టుబడిగా మారడానికి అవకాశం కల్పిస్తాయి. ఇది బ్యాంకుల వద్ద డబ్బు అందుబాటును అంటే ద్రవ్య లభ్యతను బలోపేతం చేస్తుంది. అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రాలప్రాధికార సంస్థ పర్యవేక్షణలో, భారతదేశంలోని చెల్లింపుల పరిష్కార వ్యవస్థల చట్టం 2007కింద పనిచేస్తుంది. ఈ చట్టబద్ధమైన, కట్టుదిట్టమైన వ్యవస్థ విదేశీ సంస్థలకు ఒక పెద్ద భద్రత ఇస్తుంది. ఇది చట్టపరమైన స్పష్టతను, ప్రమాద నివారణను, పూర్తి పారదర్శకతను అందిస్తుంది. దీనివల్ల విదేశీ పెట్టుబడిదారులు, పెద్ద అంతర్జాతీయ బ్యాంకులుఎటువంటి సందేహం లేకుండా మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి, గిఫ్ట్ సిటీలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి మరింత ఎక్కువగా ముందుకు వస్తారు. భారతదేశం తీసుకున్న చారిత్రాత్మక, వ్యూహాత్మక అడుగు. వేగవంతమైన, తక్కువఖర్చుతో కూడిన, నమ్మక మైన లావాదేవీల పరిష్కార వేదికగా గిఫ్ట్ సిటీని చూసి అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఆర్థిక సంస్థలు తమగ్లోబల్ హబ్‌గా ఎంచుకుంటారు. దీని ద్వారా మన దేశం ప్రపంచ నిధుల కేంద్రంగా మారుతుంది. అలాగే అంతర్జాతీయవాణిజ్య లావాదేవీలలో ఆలస్యం, ఖర్చులు తగ్గడం వలన భారతీయ వ్యాపారాలు ప్రపంచవ్యాప్తంగా మరింత పోటీ పడగలుగుతా యి. ఇది దేశీయ ఎగుమతులు, దిగుమతులను పెంచిమొత్తం మీద దేశ ఆర్థికవృద్ధికి బాగా సహాయపడుతుంది. ఎఫ్‌సీఎస్ఎస్ అనేది కేవలం టెక్నాలజీ వ్యవస్థ మాత్రమే కాదు. ఇది ప్రపంచ ఆర్థికరంగాన్ని నడిపించే దేశాల సరసన మన దేశం మరింత స్థిరంగా, విశ్వాసంతో నిలబడగలుగుతుందని చాటే ఒక గట్టి ప్రకటన. ●

# ప్రజావాక్కు



## పెరుగుతున్న వైద్యం ఖర్చులు

రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతి కుటుంబం ఏటా వేల కోట్ల రూపాయలు వైద్య చికిత్సలకే ఖర్చు చేస్తున్నాయనే గణాంకాలు తీవ్రఆందోళన కలిగిస్తున్నాయి. ఈఖర్చు ఎక్కువ శాతం నేరుగా ప్రజల జేబు నుండి వెళ్లిపోతుండడం, ప్రభుత్వ ఆరోగ్య సేవల లోపాన్ని స్పష్టంగా చూపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సదుపాయాల లేమి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణుల కొరత, మందుల లభ్యత లోపం వంటి అంశాలు ప్రజలను ఖరీదైన ప్రైవేట్ ఆసుపత్రుల వైపుమళ్లిస్తున్నాయి. ఈఆర్థికభారంతో అనేక కుటుంబాలు అప్పుల ఊబిలో పడుతూ, జీవన ప్రమాణం దిగజారుతున్నది. ప్రైవేట్ వైద్య రంగంపై అధిక ఆధారపడడం, ఆరోగ్యరంగంలో అసమానతలను మరింతగా పెంచుతోంది. ప్రజారోగ్యంపై సరైన పెట్టుబడులు లేకపోవడం, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో లేకపోవడం పరిస్థితిని మరింత విషమం చేస్తోంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## పిల్లలపై ఒత్తిడి పెంచొద్దు

పిల్లల జీవితంలో ప్రేమ, ప్రోత్సాహం, అర్థం చేసుకోవడం చాలా అవసరం. అయితే నేడు చాలా మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మంచి మార్కులు, ర్యాంకులు లేదా విజయాల కోసం పిల్లలపై అత్యధిక ఒత్తిడి తెస్తున్నారు. అది వారిలో భయం, ఆందోళన, నమ్మకం కోల్పోవడం వంటి ప్రతికూల భావాలను పెంచుతుంది. ప్రతి పిల్లవాడు తనదైనవేగం, తనదైన ప్రతిభతో ఎదుగుతాడు. అందుకే, వారిని ఇతరులతో పోల్చకూడదు తప్పులు చేసినా నేర్చుకునే అవకాశం ఇవ్వాలి. పిల్లల మనసులు సున్నితమైనవి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## విద్యా ప్రమాణాలు పెంచాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి. ఆధునిక పద్ధతిలో విద్యా బోధన జరపాలి. అలాగే స్మార్ట్ బోర్డులు, ప్రొజెక్టర్లు ఉపయోగించాలి. ప్రభుత్వ పాఠశాల్లో ఇప్పటికైనా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. ముఖ్యంగా టాయిలెట్‌లు, బెంచీలు, ఉపాధ్యాయులకు కుర్చీలు, లైట్లు, మంచి నీరు, ధృడమైన పాఠశాల బిల్డింగ్, తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## ఔషధ పరిశ్రమలో భద్రత ముఖ్యం

రసాయన ఔషధ పరిశ్రమలు, కర్మాగారాలలో పకడ్బందీగా భద్రత ప్రమాణాలు పాటించాలి. రసాయన ఔషధ పరిశ్రమలలో ఇటీవల తరచూ ప్రమాదాలు సంభవిస్తుండటంతో ప్రాణ నష్టం జరిగింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికులకు నిరంతరం భద్రతాపరమైన అంశాలపై శిక్షణకార్యక్రమాలు, మాక్‌డ్రిల్స్ నిర్వహించాలి. కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రతి పరిశ్రమలో భద్రత పట్ల యాజమాన్యం శిక్షణ తరగతులు నిర్వహించాలి. దాంతో చాలా వరకు ప్రమాదాలను నివారించొచ్చు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే నివేదికలు ముఖ్యం కాదని, జీరో ప్రమాదాల స్థాయికి చేరినప్పుడే పరిశ్రమ 100 శాతం అభివృద్ధి సాధించినట్టు లెక్క. నిబంధనలు ఉల్లంఘించినా, భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## తెలంగాణ విద్యకు కొత్త దిశ

తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ 160 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను విదేశీపర్యటనకు పంపించాలనేనిర్ణయం తీసుకోవడం విశేషంగా చెప్పుకోవాలి. ఈనిర్ణయం ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కాకుండా, బోధనా పద్ధతుల్లో నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుంది. విదేశీ పర్యటనలద్వారా ఉపాధ్యాయులు ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా విధానాలను, ఆధునిక బోధనా సాంకేతికతలను సమీక్షించి నేర్చుకునే అవకాశం పొందుతారు. ఆ అనుభవాలను తమ పాఠశాలల్లో అమలు చేస్తే విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నేర్చుకునే తపన పెరుగుతుంది. ఇది విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## పి.ఇ.టిలకు ఎన్‌సీసీ డ్యూటీ!

తెలంగాణ రాష్ట్రంలోని వివిధవిద్యాసంస్థలలో, జూనియర్ కళాశాలలో, యూనివర్సిటీలలో, ఎన్.సీ.సీ. జాబ్‌చార్ట్, ఆటలు, పాటలు, క్రమశిక్షణ వంటి డ్యూటీలను, సంస్కృతిక కార్యక్రమాలు ఇకమీదట నిర్వహించడానికి గాను ఆ విధులను పని విధానం టీచింగ్ చేసేటీచర్స్, లెక్చరర్స్ నుండి బాధ్యతలు తీసివేసి పీఈటీలకు, ఫిజికల్ డైరెక్టర్‌లకు అప్పగించాలి. అందుకోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో విడుదల చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎల్‌ఎల్‌యం పరీక్షా కేంద్రాల పరిశీలన



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు13, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో సోమవారం ప్రారంభమైన ఎల్‌ఎల్‌యం కోర్సు రెండో సెమిస్టర్, ఐదేళ్ళ బిఏ ఎల్‌ఎల్‌బి, బిబిఏ ఎల్‌ఎల్‌బి ఆనర్స్ కోర్సుల నాల్గవ సెమిస్టర్ పరీక్షల కేంద్రాలను పీజీ పరీక్షల ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ ఆచార్య యం.సుబ్బారావు పరిశీలించారు. ఏఎన్‌యు, గుంటూరు జేసి లా కళాశాల, ఏసి లా కళాశాలలో పరీక్షలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు తనిఖీబృందాలను నియమించామని తెలిపారు. పరిక్షా కేంద్రాలకు తగు సూచనలు చేశారు.

**ఎంయస్సీ కెమిస్ట్రీ ఫలితాలు విడుదల**

వర్సిటీ పరిధిలో ఎంయస్సీ కెమిస్ట్రీ కోర్సు రెండవ సెమిస్టర్ ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు సోమవారం విడుదల చేశారు. 507మందికి 357మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. రీవాల్యూయేషన్ కోసం ఈనెల 23లోగా ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.

**డిప్లమో ఇన్ ఫోటోగ్రఫీలో..**

వర్సిటీ అందిస్తున్న డిప్లమో ఇన్ ఫోటోగ్రఫీ కోర్సు రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ విడుదల చేశారు. 15మందికి 15మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. రీవాల్యూయేషన్ కోసం ఈనెల 23లోగా ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.

## ఫార్మశీలో పీహెచ్‌డి ప్రదానం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు13, ప్రభాతవార్త: వర్సిటీలోని ఫార్మశీ కళాశాలలో ఎవల్యూ్యషన్ ఆఫ్ ఫార్మకాలజికల్ యాక్టివిటి ఆఫ్ సెలెక్టెడ్ ఫ్లేవోనాయిడ్ ఆన్ కెమికల్ ఇన్‌డ్యూసెడ్ న్యూరాలజికల్ డిజార్డర్స్ అండ్ ఇట్స్ కొరిలేషన్ విత్ బయో కెమికల్ న్యూరో కెమికల్ అండ్ హిస్టోలాజికల్‌ఆల్టరేషన్ ఇన్ రాట్ బ్రయన్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఏటుకూరి నాగార్జున బాబు పీహెచ్‌డి డిగ్రిని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌వమెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. నాగార్జునబాబుకు పరిశోధనలో పర్యవేక్షకులుగా ఆచార్య ఏ.ప్రమీళారాణి వ్యవహరించారని పేర్కొన్నారు.

## హిమాలయ పుడ్ బ్యాడ్జి సాధించిన స్కాట్ మాస్టర్లకు,గైడ్ కెప్టెన్లకు రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు అభినందన

గుంటూరు విద్య,అక్టోబర్ 13,ప్రభాతవార్త : భారత స్కాట్స్ అండ్ గైడ్స్ నేషనల్ ట్రైనింగ్ సెంటర్,పచ్చిమరి ్వ మధ్య ్యప్రదేశ్ రాష్ట్రంలో మే నెలలో హిమాలక పుడ్ బ్యాడ్జి ఫర్ సా ్కట్




మాస్టర్‌క్యాంప్,హిమాలయ పుడ్ బ్యాడ్జిఫర్ గైడ్ కెప్టెన్,స్టేట్ ట్రైనింగ్ సెంటర్ దొడ్డబల్లాపూర్,కర్నాటక రాష్ట్రంలో వివిధ జిల్లాల స్కౌట్ మాస్టర్లు,గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.వివిధ రకాల కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో హిమాలయ పుడ్ బ్యాడ్జి పొందడం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి,మరెన్నో నైపుణ్య కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి వీరందరూ తోడ్పడుతుందని వివరించారు.భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యాలయం వేదికగా ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్లు ఎస్ఓసి స్కౌట్ శ్రీనివాసరావు,ఎస్ఓసి గైడ్ ్స ఉమాదేవి బిట్స్‌ను ప్రదానం చేశారు.త్వరలో జరగబోయే అతిపెద్ద నేషనల్ జాంబోరీ లో కూడా రాష్ట్రం పేరుప్రఖ్యాతిని చూపాలని పేర్కొన్నారు.వివిధ జిల్లాల స్కౌట్ మాస్టర్లు,కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రైతులు, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

### ఏపీ రైతు సంఘం డిమాండ్

పెదనందిపాడు అక్టోబర్ 13 (ప్రభాతవార్త)రైతులు, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పెదనందిపాడు తహశీల్దార్ కు రైతాంగ సమస్యల మీద వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరావు మాట్లాడుతూ మండలంలో యూరియా, డిఏపి కొరత అధికంగా ఉందని, అదనుకు




ఎరువులు అందించలేక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొరత లేకుండా ఎరువులు రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న25 శాతం రాయితీ శనగల సబ్సిడీతో క్వింటాలుకు 5,850 రూపాయలకు ఇస్తామని చెబుతున్నారని, బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు 5,500 రూపాయలకు వ్యాపారస్తులు రైతుల వద్ద కొంటున్నారని తెలిపారు. సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లు అవసరమైన వారందరికీ అందించాలని కోరారు. కౌలు రైతులు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు, అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు వారికి అందజేయాలని కోరారు. నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలు కల్పించాలని, 600 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ కార్మికులకు బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, పసుపులేటి శేషగిరిరావు, మద మంచి అప్పారావు, ఏలూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ మొదటి వారం నుండి సిసిఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు

ఎ కొండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లాల్లో 2025-26 సీజన్‌కు సంబంధించి వివిధ శాఖల అధికారులతో పత్తి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి సమావేశంలో మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు తెలిపారు. పత్తి రైతులు తమ పేర్లను సిఎం ఏపిపి నందు నమోదు చేయించుకున్న తర్వాత తమకు దగ్గరలోని ఏదైనా మార్కెట్ యార్డు గాని జిన్నింగ్ మిల్లులకు తీసుకునివెళ్లి పత్తిని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటా రూ.8,110/-లకు విక్రయించుకోవాలని పత్తి రైతుల వద్దకు మధ్యవర్తులు దళారులు వస్తే వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, జెసి హెచ్చరించారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జెసి తెలిపారు. ఈ సమావేశంలో సహాయ మార్కెటింగ్ సంచాలకులు బి.రాజబాబు మార్కెటింగ్ శాఖ ఎన్‌టిఆర్ జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమారి, ఆర్ ప్రవీణ్ రవాణాశాఖ అధికారి, ఎవి శంకరరావు ఫైర్ ఆఫీసర్, సిసిఐ బయ్యరు బాల నరసింహ నాయక్, కె.రవీంద్ర, భరత్ కుమార్, వివిధ మార్కెటింగ్ శాఖ కార్యదర్శులు పోలీసులు రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



వత్సవాయి, అక్టోబరు 13, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన గోడేటాల మమతకు రూ.67,378/-లు, సంగేపు లక్ష్మణకు రూ.25,166/-లు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అందజేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## కోటక్ బిజ్‌ల్యాబ్స్ సీజన్ 2 ప్రారంభం

విజయవాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త : కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రాం సీజన్2ను ప్రారంభిస్తున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ప్రతినిధులు ప్రకటించారు. లోతైన మార్గదర్శనం, మార్కెట్ యాక్సెస్, ఉత్ప్రేరక నిధులతో 75 ప్రారంభ ఆదాయ దశ స్టార్టప్‌లకు మద్దతిస్తుందన్నారు. ఇప్పటికే భాగస్వామ్యులుగా వున్న ఐఐఎం వెంచర్స్, ఎన్ఎస్ఆర్సిఈఎల్- ఐఐఎం బెంగళూరు, టీ హబ్‌లతో పాటు ఐఐటి ఢిల్లీకి చెందిన ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌ను కొత్త ఇంక్యుబేషన్ భాగస్వామిగా వుంటుందన్నారు.

# విజయవాడ వార్త



## వర్షపు నీటి నిల్వలు రోడ్డుపై ఉండరాదు : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 13,ప్రభాతవార్త: నగరంలో వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన ఉండకుండా విస్తృతంగా డీసిల్టింగ్ పనులను చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్‌టౌన్



నైజాం గేటు పాతరాజరాజేశ్వరీపేట ప్రాంతాలన్నింటినీ క్షేత్రసా ్థయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో విస్తృతంగా డీ సిల్టింగ్ పనులు చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, పాత రాజరాజేశ్వరీపేట రైల్వే గేట్ వద్ద ఉన్న డ్రైన్‌ను డ్రోన్ ద్వారా పరిశీలించి త్వరగా నిర్మాణ పనులను మొదలుపెట్టాలన్నారు. తీసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని రోడ్డుపైన వ్యర్థాలను ఉంచకూడదని,వర్షం పడితే ఆ వ్యర్థాలే మళ్ళీ కాలువలోకి వెళ్ళి మళ్ళీ డీసిల్టింగ్ పనులు చేయాల్సి వస్తుందని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ,అసిస్టెంట్ ఇంజనీర్ జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 13 ఫిర్యాదులను అందుకున్న కమీషనర్ ధ్యానచంద్ర




విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 13,ప్రభాతవార్త: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర 13 ఫిర్యాదులను స్వీకరించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో నిర్వహించిన ఈ వేదికలో పట్టణ ప్రణాళికకు సంబంధించి-5, ఇంజనీరింగ్-7, హార్టికల్చర్-1,మొత్తం 13 ఫిర్యాదులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ డి.చంద్రశేఖర్,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి,ఇంఛార్జి పర్యవేక్షణ ఇంజనీర్లు శ్రీనివాసరెడ్డి,జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ డైరెక్టర్(హార్టికల్చర్) చంద్రశేఖర్,ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్,బయాలజిస్ట్ కామేశ్వరరావు,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బిఎస్ఎన్ సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనర్ కార్యాలయంలో 72 ఫిర్యాదులు



విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 13,ప్రభాతవార్త: సోమవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో డిసిపి ఏబిటీఎస్ ఉదయరాణి సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ వేదికలో 72 ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించారు. ఫిర్యాదులపై భాధితులతో మాట్లాడటంతో పాటు దివ్యాంగుల వద్దకు తానే స్వయంగా వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వారి నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత పోలీస్‌స్టేషన్‌లకు ఫోన్‌లు చేసి ఎస్‌హెచ్‌ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నేడు అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలు,ఆస్థివివాదాలకు,నగదు లావాదేవీలకు సంబంధించి-41,భారాభర్తలు,కుటుంబ కలహాలకు సంబంధించి-4,కొట్లాటలకు సంబంధించి-1,వివిధ మోసాలకు సంబంధించి-03,మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి -6,చోరీలకు సంబంధించి-2,ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు,సంఘటనలకు సంబంధించి 15 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎబిటిఎస్ ఉదయరాణితో పాటు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.


## టైంబౌండ్ ప్రమోషన్ కల్పించాలని పిహెచ్‌సి డాక్టర్ల నిరవదిక ధర్నా రిలే దీక్షలు

ఎ కొండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త : ఎపి స్టేట్ వ్యాప్తంగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద తమ డిమాండ్ల సాధనకై గత నెల 28 నుండి విధులు బహిష్కరించి ధర్నా రిలే దీక్షలు నిర్వహిస్తున్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న డాక్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించి విధుల్లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎంపి హెచ్‌సి పరిధిలోని ప్రజలు రోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల ప్రాథమిక కేంద్రాల్లో గత 20, 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న 2800మంది డాక్టర్లకు టైంబౌండ్ ప్రమోషన్స్ కల్పించకుండా మిగతా కిందస్థాయి ఉద్యోగులకు ప్రమోషన్‌లు కల్పిస్తున్నారని వీరు ఆందోళన చెందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వీరికి ఈ ప్రమోషన్స్ సౌకర్యం ఇంకా ఇతర సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం తాత్సారం చేయడం వల్ల వీరి ఉద్యోగ భద్రత ఇంకా ఇతర అలవెన్స్‌లు కోల్పోయి పిజి ఇన్ సర్వీసుల్లో తీవ్రంగా నష్టం జరుగుతుందని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఈ 2800 మంది డాక్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించి తిరువూరు నియోజకవర్గంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల ఇబ్బందులను అసౌకర్యాలను వెంటనే తొలగించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యాన్ని కాపాడాలని నియోజకవర్గ ప్రజలు సీనియర్ సిటీజన్లు ఫ్రీడం ఫైటర్స్ మేధావులు, కవులు రచయితలు రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 1000 మంది డాక్టర్లు రిలేదీక్షల్లో పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై విద్యార్థుల సర్కస్ ఫీట్లు

### కట్టలేరు బ్రిడ్జి ఇంకెన్నాళ్లు ఈ సర్కస్ ఫీట్లు.. బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు

ఎ కొండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని గంపలగూడెం మండలం వినగడప తోటమూల గ్రామాల మధ్య ఎన్జఇ రోడ్డు (ఆర్ అండ్ బి) రాష్ట్ర రహదారిపై ఉన్న కట్టలేరు వాగుపై బ్రిడ్జి కుప్పకూలి సుమారు 15ఏళ్లు దాటినా ఆర్ అండ్ బి



అధికారులు గత వైసిపి నేటి కూటమి ప్రభుత్వాల్లో తాత్కాలిక మరమత్తులు డైవర్షన్‌లు ఏర్పాటు చేస్తూ ఆయా పార్టీలకు చెందిన గుత్తేదారులకు కాసులు కురిపిస్తూ ఆంధ్రా తెలంగాణ రాష్ట్రాల్లోని 100 గ్రామాల ప్రజలకు విద్యార్థులకు ఉద్యోగులకు వ్యాపారులకు రహదారి సౌకర్యం రవాణా సౌకర్యం లేక గత 15ఏళ్ల నుండి ముఖ్యంగా తుఫాన్ ఎగువ రాష్ట్రాల్లని వరదల పోటుతో తీవ్ర అష్టకష్టాలు పడుతున్నారు. గత వైసిపి హయాంలో అప్పటి ఎమ్మెల్యే కె.రక్షణనిధి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు సైతం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. అప్పటి ఎమ్మెల్యే రక్షణనిధి అసెంబ్లీ సమావేశాల్లో ఈ బ్రిడ్జి నిర్మాణంపై ప్రస్తావించగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయిస్తానని ప్రకటించారని ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికల ముందు జగన్ తిరువూరు బహిరంగ సభలో హెలికాప్టర్‌పై వచ్చి రూ.27కోట్లు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించి తీరా ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడంతో కూటమి విజయవాడ ఎంపి తిరువూరు ఎమ్మెల్యే అధికారులు సందర్శించి హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేస్తామని వాగ్దానం చేశారని అధికారంలోకి వచ్చి 15నెలలు కావస్తున్నా బ్రిడ్జి నిర్మాణం ఒక కొలిక్కి రాకపోవడంతో ప్రజలు తీరును విమర్శించారు. ఈ బ్రిడ్జిపై వంతెన లేకపోవడంతో ముఖ్యంగా విద్యార్థులు తమ పుస్తకాల బ్యాగుల మోత బరువుతో ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ నడుసు ్తుండడంతో తల్లిదండ్రులు ఈ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ఈ బ్రిడ్జి నిర్మాణంలో మీనమేషాలు లెక్కించకుండా వెంటనే పనులు ప్రారంభించి పూర్తిచేసి పుణ్యం కట్టుకోవాలని ప్రజలు కోరారు.

## ఫస్ట్ ఇన్‌ఫ్రెండ్షిప్ వేడుకకు హౌసాఫ్ మెక్డోవెల్స్ సోడా

విజయవాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త :ఉత్సాహం, గతస్మృతులు, స్నేహితులతో పంచుకున్న మరపురాని మొదటి సంఘటనలను వేడుకచేసుకోడానికి కొత్త యూరోన్ వాలి బాత్ 2 ప్రచారంలో ప్రచారకర్తగా కార్తీక్ ఆర్యన్ వ్యవహరిస్తారని హౌస్‌ఆఫ్ మెక్‌డొవెల్స్ సోడా రూపకర్తలు డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఫోర్ట్‌ఫోలియో హెడ్ మార్కెటింగ్ కురిచ్ లు తెలిపారు. యూరీని వేడుకచేసుకునే క్రమంలో కరో కుచ్ పెహ్లీ బార్ జట్‌సాత్‌హౌన్‌యార్ అనే టైటిల్తో ప్రచారముంటుందన్నారు.

## జిఎస్‌టి 2.0 పై జిల్లా ఉత్సవ్

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబరు 13 : జి.ఎస్.టి 2.0 పై వినియోగదారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు గుంటూరు జిల్లా ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ మరియు జి.ఎస్.టి నోడల్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు ఏ.సి కళాశాల ప్రాంగణంలో ఉత్సవ్ జరుగుతుందని అన్నారు. 16వ తేదీ ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్ ద్వారా అమ్మ కాలు జరుగుతాయన్నారు. వీటిలో హోమ్ అప్లయన్స్, క్రీడా పరికరాలు, మెట్రాస్, జిమ్ ఫిట్నెస్, సోలార్, బుక్స్ స్టేషనరీ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, గృహోపకర ణాలు, అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులు తదితర వాటికి సంబంధించిన దాదాపు 70 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లా ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మంగళగిరి బాలలు రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపిక

మంగళగిరి, అక్టోబర్ 13, ప్రభాతవార్త: ఇటీవల గుంటూరు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నిర్వహించిన 20వ గుంటూరు జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ - 2025 లో అద్భుత ప్రతిభ కనబరిచిన కొసూరి వెంకట సాంబశివరావు (నాని), శ్రీమతి శ్రావణి దంపతుల పిల్లలు పరిణిక శతాక్షి మరియు చేతన్ ఈ ఈ పోటీలలో గెలుపొందారు. ఈ మేరకు సోమవారం మంగళగిరిలో మానవ వికాస మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా మానవ వికాస మండలి అధ్యక్షులు రేఖా కృష్ణార్జున రావు



విజేత చిన్నారులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిన్నారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా విజేతలు కావాలని ఆకాంక్షి ంచారు. కోసూరి పరిణిక శతాక్షి ఒక స్వర్ణ, ఒక రజత పతకం, కోసూరి చేతన్ రెండు స్వర్ణ పతకాలు సాధించి కుటుంబానికి, మంగళగిరికి గౌరవాన్ని తీసుకువచ్చారు అని మంగళగిరి బుద్ధ విహార ట్రస్ట్ కార్యదర్శి పామర్తి రవి ప్రశంసించారు. నిర్మల ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ రేఖా నరేష్ బాబు కూడా వీరికి శుభాకాంక్షలు తెలుపుతూ, కాకినాడలో నవంబర్ మొదటి వారంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పెదకాకాని దేవాదాయశాఖ ట్రిబ్యునల్ సూపరింటెండెంట్ తలగాని జ్యోతి, మానవతా వేదిక కన్వీనర్ గోలిమధు, దాసరి శ్రీనివాసరావు, వాకాముత్యాలు మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారులను అభినందించారు. చిన్నారులకు ప్రశంసా జ్ఞాపకాలను రేఖా కృష్ణార్జునరావు, గోలిమధు అందజేశారు. విజేత చిన్నారులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

## మద్యం మాఫియా నడుపుతున్న వైసిపి, టిడిపిలు

### బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ విమర్శ

మంగళగిరి అక్టోబర్ 13, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ లో వైసిపి, టిడిపిలు కలిసికట్టుగా మద్యం మాఫియాను నడుపుతున్నాయని బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంగళగిరిలోని బిసివై పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బోడె




రామచంద్ర యాదవ్ మాట్లాడారు. ఏదైనా రాష్ట్రం గురించి మాట్లాడాలంటే అభివృద్ధి, సంక్షేమం గురించి చర్చిస్తారని, కానీ ఎపి గురించి మాత్రం ఎక్కడికి వెళ్లినా నకిలీ మద్యం, మద్యం కుంభకోణాల గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం ద్వారా ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటోందన్నారు. చంద్రబాబు నాయుడు రెండు రోజుల క్రితం శాంతి భద్రతలు, నకిలీ మద్యం గురించి మాట్లాడారన్నారనీ, చంద్రబాబు మాటలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమ వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలకు, చేతలకు సంబంధం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ అరికట్టామని చెబుతున్న చంద్రబాబు... ఎన్నికల ముందు విశాఖలో డ్రగ్స్ కంటైనర్ పట్టుబడిందని నానా హండామా చేశారని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ కంటైనర్ ఏమైందో కనీసం పట్టించుకోలేదన్నారు. దానికి సమాధానం కూడా చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందని, ఆయుర్వేదం చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఏదో ఒక రూపంలో తన మిత్రుడు పెద్దిరెడ్డికి మేలు చేస్తూనే ఉంటాడన్నారు. పెద్దిరెడ్డి కుటుంబ సభ్యుడు, సోదరుడు తంబళ్లపల్లిలో గెలవడం కోసమే పెద్దిరెడ్డి బినామీ అయిన జయచంద్రారెడ్డికి చంద్రబాబు టిక్కెట్టు ఇచ్చారని రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు. పెద్దిరెడ్డికి విదేశాల్లో లిక్కర్ వ్యాపారాలకు బినామీగా ఉన్న జయచంద్రారెడ్డికి టిక్కెట్టు ఇవ్వవద్దని టిడిపి నేతలు, కార్యకర్తలు ఆందోళనలు చేసినా చంద్రబాబు నాయుడు ఆయనకే టిక్కెట్టు ఇచ్చారన్నారు. పెద్దిరెడ్డి తమ్ముడి గెలుపు కోసమే ఆయనకు సీటు ఇచ్చి చంద్రబాబు పెద్దిరెడ్డికి సహకరించారన్నారు. నైతిక విలువలు నేర్చుకుంటే ప్రజా సమస్యలు తెలుస్తాయని ముందు ఆ పని చేయండిని చంద్రబాబుకు రామచంద్రయాదవ్ కోరారు

## మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసే ఆలోచనలను ప్రభుత్వం మానుకోవాలి.. వైసిపి ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

వత్సవాయి, అక్టోబరు 13, ప్రభాతవార్త : వత్సవాయి మండల విస్తృత స్థాయి సమావేశం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి కళ్యాణ మండపం నందు జరిగింది. ఈ సందర్భంగా వత్సవాయి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ళ చల్లారావు, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావులు లాంచనముగా ప్రారంభించారు. దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరంచేసే కూటమి ప్రభుత్వ దుర్మార్గ ఆలోచనలకు ప్రజలే బుద్ధి చెప్పాలని అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు అధ్యక్షతన నిర్వహించిన వత్సవాయి మండల వైయస్ ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర వైయస్ఆర్ సీపీ కార్యదర్శి జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ళ చల్లారావు పాలొని మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేదలకు వైద్యం దూరమవుతుందని అన్నారు. కూటమి పెద్దలు వారి అనుచరులకు, బినామిలకు మెడికల్ కాలేజీలను కట్టబెట్టేందుకు కుట్రలు చేసిందన్నారు. రాష్ట్రంలో పూర్తిగా నేడు ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయని, విద్యను వైద్యాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఈ కోటి సంతకాల సేకరణను ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో 12 అనుబంధ విభాగ కమిటీలు అనగా యువజన విభాగం, మహిళా విభాగం, రైతు విభాగం, బీసీ సెల్, ఎస్సి సెల్, ఎస్టీ సెల్, విద్యార్థి విభాగం, పంచాయతీ రాజ్ విభాగం, వాలంటీర్ విభాగం, సోషల్ మీడియా విభాగం, ఆర్టీఐ విభాగం, ప్రచార విభాగ కమిటీ లలో ఒక్కొక్క అనుబంధ విభాగానికి అధ్యక్షుడితో పాటుగా ఇద్దరు ప్రధాన కార్యదర్శులు ఇద్దరు కార్యదర్శుల నియామకం పూర్తి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టుకొలు నరేష్, ఎంపీపీ కొలుసు రమాదేవి, జడ్పిటిసి సభ్యురాలు యేసె పోగు దేవమణి, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ, వత్సవాయి వైస్ ఎం.పీ.పీ కొలికపూడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.



## లక్ష్మీనాయుడు మృతిపై విచారణ చేయాలి

విజయవాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త : లక్ష్మీనాయుడి హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షుడు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీనాయుడు కుటుంభాన్ని పరామర్శించినపుడు ఆయన భార్య సుజాత దరకానిపాడు లో దారుణాలను వివరిస్తూ రోధించారని, తనను కూడా గత కొన్ని రోజులుగా నిందితులు వేధించారని, తన భర్తను చంపుతానని, కుటుంభాన్ని హతమారుస్తామని బెదిరించారన్నారు. తమ కుటుంభానికి ప్రాణహాని వుందని రక్షించాలని కోరారన్నారు. ఈ హత్యాకాండలోకి వెళ్ళిన లక్ష్మీనాయుడు సోదరులు తిరుమలశెట్టి పవన్, భార్గవ్‌లు గుంటూరు ఉదయ్ హస్పటల్లో గాయాలతో చికిత్స పొందుతున్నారని, వారికి కూడా ప్రాణహాని వుందని వారి కుటుంబసభ్యులు వాపోయారన్నారు. తక్షణం సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుని వెంటనే విచారణ చేయించాలన్నారు.కార్యక్రమంలో రాయలసేన ఈశ్వర్, బావనారాయణ, అల్లుడు సాంబశివరావు, బాబ్జీ, తోట సాంబశివరావు, అల్లం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# సబ్ కలెక్టర్ గ్రీవెన్స్ కి ఎనిమిది అర్జీలు

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 13 (ప్రభాతవార్త): సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కి 8 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై పలు అర్జీలు అందజేశారు. ముఖ్యంగా రెవెన్యూ విభాగానికి సంబంధించి రెండు అర్జీలు,పోలీస్ శాఖకు సంబంధించి మూడు అర్జీలు, పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి ఒకటి పురపాలక సంఘానికి సంబంధించి రెండు అర్జీలు,రాగా వాటిని పరిశీలించిన సబ్ కలెక్టర్ సంజనా సిన్హా త్వరలోనే వాటికి పరిష్కారం చూపిస్తామన్నారు.అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ,దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణాసంచా దుకాణాలు ఏర్పాటుకు లైసెన్స్ గడువు అక్టోబర్ 15వ తేదీ వరకు మాత్రమే ఉందని, ఆసక్తి కలిగిన వ్యాపారులు లాటరీ పద్ధతిలో ఎంపిక చేసే స్టాల్స్ కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు దరఖాస్తులు ఇవ్వాలని, అనుమతి లేకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ సంజనా సిన్హా తెలిపారు.



# ఈతల పోటీల్లో తెనాలి యువకుడికి గోల్డ్ మెడల్

తెనాలి టౌన్ అక్టోబరు 13 (ప్రభాతవార్త): జాతీయస్థాయిలో మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, సెవెంత్ నేషనల్ మాస్టర్ ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్, ఎస్.ఎం షమ్షేర్ ఖాన్ మున్సిపల్ స్విమ్మింగ్ పూల్ మంగళగిరిలో ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహించిన ఈతల పోటీలలో ప్రథమ,ద్వితీయ, ద్వితీయ, పతకాలు వరుసగా తెనాలికి చెందిన రావి కిరణ్ కుమార్ ను వరించాయి.ఈ పోటీలలో ప్రథమ బహుమతిగా గోల్డ్ మెడల్ సాధించారు.ఇవే ఈతల పోటీలలో రెండో బహుమతిగా రెండు కాంస్య పతకాలను, సాధించగా, మూడో బహుమతిగా మరో వెండి పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్యారిస్ కు పతకాలను సాధించిన సంగం జాగర్లమూడి సంగమేశ్వర స్విమ్మర్స్ అసోసియేషన్ నాయకులు, రావి కిరణ్ కుమార్ ను అభినందించారు తెలిపారు.



# మద్యానికి కేరాఫ్ గా తెనాలి మారింది: మాజీ ఎమ్మెల్యే శివకుమార్.

తెనాలి టౌన్ అక్టోబర్ 13 (ప్రభాతవార్త): తెనాలి పట్టణంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని,పట్టణాన్ని ఎన్టీడీఏ మద్యంగా మార్చేశారని మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ విమర్శించారు. నకిలీ మద్యాన్ని అరికట్టాలంటూ వైసీపీ చేపట్టిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంతో పాటు స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పై తీవ్రంగా విమర్శలు చేశారు.పట్టణం అంతా గుంటల మయంగా మారిపోయిందని, వీధి కుక్కలు సమస్య ఎక్కువగా ఉంది, ప్రజలు దాడులకు గురవుతున్నా మంత్రి ఏం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నకిలీ మద్యాన్ని కూటమి ప్రభుత్వం ఆదాయ వనరుగా మార్చుకుందని, సాక్షాత్తు ప్రభుత్వ పెద్దలే ఈ మద్యం విక్రయాల్లో తమ బినామీలను ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారని శివకుమార్ విమర్శించారు. ఇటీవల పోలీసుల దాడుల్లో దొరికిన నకిలీ మద్యం తయారీదారులు అందరూ కూటమి ప్రభుత్వానికి చెందిన వారేనని, వారిని ప్రోత్సహిస్తున్న ఈ ప్రభుత్వం మీద ప్రజలు తిరగబడే రోజు దగ్గరలో ఉందని, అధికారంలోకి వచ్చిన సంవత్సర గంన్నర కాలంలోనే వారు ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ లో ఇంకా రెండు పథకాలు అమలు చేయలేదని, ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రతిపక్షాలపై దాడులకు తెగబడుతున్నారని, ఈ నకిలీ మద్యం కుంభకోణం పై తమపార్టీ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని, ఇందులో ఎంతటి వారు ఉన్నా వారందరిపై చర్యలు తీసుకునే దాకా పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# మద్యం కుంభకోణం లో జగన్ జైలుకెళ్లటం ఖాయం: కిరాక్ ఆర్పీ

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 13 (ప్రభాతవార్త): మద్యం కుంభకోణాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని,ఈ కేసుల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జైలుకెళ్లటం ఖాయమని కిరాక్ ఆర్పీ వ్యాఖ్యానించారు.సోమవారం తెనాలి పట్టణం వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్,మాజీ మంత్రి ఆర్కే రోజాలపై ఘాటుగా విమర్శలు చేశారు. జగన్మోహన్ రెడ్డి అపరిచితుడు లాంటి వ్యక్తి అని మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని, ఎద్దేవా చేశారు వైసీపీ హయాంలో గంజాయి సప్లయి మద్యం ఏరులై పారించిందన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో సామాన్య వైసిపి కార్యకర్త దగ్గర నుండి,ఎమ్మెల్యేలు, మంత్రులే కాకుండా సాక్షాత్తు ముఖ్యమంత్రి వరకు కూడా నకిలీ మద్యం తయారీ మరియు అమ్మకాలలో కోట్లు గడించారన్నారు. అక్రమ మద్యం వ్యాపారంలో జగన్మోహన్ రెడ్డి త్వరలోనే జైలుకెళ్లడం ఖాయమని భవిష్యత్తులో వైసిపి అధికారంలోకి రావడం కల్ల అని ఆయన విమర్శించారు. నకిలీ బ్రాండ్లతో అక్రమంగా మద్యం తయారుచేసి పేద ఉసురు తీశారని వారి పాపం జగన్ను వెంటాడుతుందని,సరఫరా చేసే స్థాయికి వైసిపి నాయకులు దిగజారిపోయారని,కూటమి ప్రభుత్వం చట్ట ప్రకారం వారందరిపై కఠిన చర్యలు తీసుకొని తగినశిక్ష విధిస్తుందని ఆయన తెలిపారు.



# పురపాలక సంఘానికి మూడు అర్జీలు

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 13 (ప్రభాతవార్త): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) లో పురపాలక సంఘానికి మూడు అర్జీలు వచ్చాయి. సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో మేనేజర్ కె. జయకర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రధానంగా సానిటేషన్ విభాగం నుంచి నీటి పన్ను తొలగించాలని అలాగే పొల్యూషన్ సమస్య గురించి మరియు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లోని కుటుంబ సభ్యుని తొలగించడం గురించి అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తెలిపారు ప్రజల నుండి వచ్చిన అర్జీలను వివిధ విభాగాలకు పంపి తగు చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు ఇస్తామన్నారు.



# రాష్ట్రస్థాయికి కొండ మంజులూరు విద్యార్థి పవన్ గోపికృష్ణ

## ప్రధాని మోడీతో ముఖాముఖికి అవకాశం



బాపట్ల,అక్టోబర్13,ప్రభాతవార్త: "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అనే అంశంపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో బాపట్ల జిల్లా కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సిహెచ్ పవన్ గోపికృష్ణ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 7వ తేదీన జరిగిన ఈ పోటీలో విజేతగా నిలిచిన పవన్, కర్నూలులో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ తో ముఖాముఖి అయ్యే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. పవన్ గోపికృష్ణ సాధించిన ఈ అసాధారణ విజయానికి బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి యస్. పురుషోత్తం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభినందించిన ఆయన, ఇలాంటి ప్రతిభావంతులు మరింత మంది వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ. అనిత మాట్లాడుతూ, పవన్ గోపికృష్ణ కృషి, పట్టుదల అభినందనీయమన్నారు. పాఠశాల తరపున విద్యార్థికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా పవన్ గోపికృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలియజేసింది. పవన్ సాధించిన ఈ విజయం పాఠశాలకే గర్వకారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త: శ్రీ భావనారాయణస్వామి ఓరియంటల్ హైస్కూల్ పదవ తరగతి 1975-76బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థుల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమం మంగళవారం జరుగుతుందని ఎం.కృష్ణకిషోర్ తెలిపారు.

# ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

బాపట్ల,అక్టోబర్13,ప్రభాతవార్త: ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల లో భూసేకరణ ప్రక్రియపై సంబంధిత ఆర్ డి ఓ లు, మండల తహసిల్దార్లతో కలెక్టరేట్ నుంచి సోమవారం



ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన భూ సేకరణ వేగంగా చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సేకరణ పూర్తికాగానే అభివృద్ధి పనులు వేగంగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఎన్ హెచ్(జాతీయ రహదారి)544 జి నిర్మాణం కొరకు జిల్లాలో 19.8 హెక్టార్లు సేకరించగా, మరో 4.5 హెక్టార్లలో భూమి సేకరించాల్సి ఉందన్నారు. 45 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు సేకరించిన భూమికి నష్ట పరిహారం సదరు వ్యక్తులకు అందించాలన్నారు. జాతీయ రహదారి167 ఏ నిర్మాణానికి 88.38 హెక్టార్లలో భూమి సేకరించగా, మిగిలిన రెండు హెక్టార్లు త్వరగా సేకరించాలన్నారు. భూమి సేకరించినప్పటికీ 158 మందికి నగదు చెల్లింపు జరగకపోవడం ఏమిటని ఆరా తీశారు. వినుకొండ నుంచి గుంటూరు రహదారి విస్తరణ పనులకు భూ సేకరణ ప్రక్రియ నవంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. రొంపేరు కాలువ నిర్మాణానికి 117.45 ఎకరాల భూమి సేకరించగా, ఇందులో కొందరికి నేటికీ నగదు చెల్లించక పోవడంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణానికి తక్షణమే భూమి సేకరించాలన్నారు. సంతమాగులూరు, బల్లికురవ మండలాలలో 203.48 ఎకరాల ప్రభుత్వ భూమి,1,591.17ఎకరాల పట్టా భూమిని సేకరించాల్సి ఉందన్నారు. మంచినీటి ట్యాంకుల శుభ్రపరిచే ప్రక్రియ యూనిట్ ఏర్పాటు కోసం బాపట్ల మూలపాలెంలో రెండు ఎకరాలు, చీరాల దేవాంగపురి పంచాయతీలో 1.47 ఎకరాలు, ఇసుకపల్లిలో 3.5 4 ఎకరాలు, రేపల్లె బేతపూడిలో 1.35 ఎకరాలు సేకరించాలన్నారు. సాంకేతిక సమస్య రావడంతో ప్రభుత్వానికి నివేదిక పంపాల్సి ఉందన్నారు. నల్లమడ కాల్వ ఆధునీకీకరణ పనులకు సంబంధించిన సర్వే రెండు వారాలలో పూర్తి చేయాలన్నారు. గుంటూరు ఛానల్ కు 51.34 ఎకరాల భూమి పర్చూరు మండలంలో భూసేకరణ చేయాలన్నారు. బాపట్లలో ఎస్టీ, బీసీ సామాజిక భవనాల నిర్మాణానికి భూమి సేకరించాలని, స్టేడియం నిర్మాణానికి 7.5 ఎకరాలు, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు 5 ఎకరాలు, మార్టూరులో మినీ స్టేడియం ఏర్పాటుకు భూమి సేకరించాలని అధికారులకు సూచించారు. నిర్దేశించిన గడువులోగా భూ సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు విన్నవించుకున్న 66 మంది అర్జీ దారులు

బాపట్ల,అక్టోబర్13,ప్రభాతవార్త: అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ గారు నిర్వహించారు. ఈ



సందర్భంగా తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 66 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి ఏ.శ్రీనివాసరావు, బిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎమ్. శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పనితీరు మెరుగుపరుచుకోవాలి

బాపట్ల,అక్టోబర్13,ప్రభాతవార్త: జిల్లా యంత్రాంగం ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రజా



సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బాపట్ల కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) సిబ్బంది పనితీరుపై సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిబ్బంది తమ పనితీరులో నాణ్యత, వేగం పెంచుకోవాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీ పరిష్కారం అనంతరం తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రం అందించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ కేంద్రానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం అర్జీలు రాయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమిస్తామని, తద్వారా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ సమస్యలను సమర్పించే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్, పీజీఆర్ఎస్ బృందం పర్యవేక్షణను పెంచాలన్నారు.

**అధికారులకు స్పష్టమైన ఆదేశాలు:**

వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులకు సూచనలు చేస్తూ, అర్జీల పరిష్కారంపై పూర్తి సహకారం అందించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రతిరోజూ ఉదయం 11 నుండి 12 గంటల వరకు జిల్లా కలెక్టర్‌ను నేరుగా కలిసి తమ సమస్యలను చెప్పుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అర్జీ నమోదు కాగానే కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**చుక్కల భూముల సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు:**

చుక్కల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అదికారులను అదేశించారు. ఈ విషయంలో బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. రెవెన్యూకు సంబంధించిన ప్రతి అర్జీకి వీఆర్వో (గ్రామ రెవెన్యూ అధికారి) నివేదిక ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, డ్వామా పీడీ విజలక్ష్మి,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల పట్ల కేంద్ర బృందం హర్షం వ్యక్తం



పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త: నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రిని సోమవారం ప్రపంచ బా ్యంకు బృందం సభ్యులు సందర్శించి అక్కిడి పరిస్థితులను అడిగి తెలుసుకొన్నారు. వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ పిరోజ్‌ఖాన్ ప్రపంచబ్యాంకు బృందానికి ఇక్కడ అందిస్తున్న సేవలను తెలిపారు. వైద్యశాలలో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా..?లేవా..?అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. వైద్యశాలలో ల్యాబ్, ఎక్స్ రే, జనరల్ వార్డు, ఓపి గది, వైద్యశాల పరిసరాలను పరిశీలించారు. ఇటీవల ఉత్తమ వైద్యశాలగా అవార్డు వచ్చినందుకు ప్రపంచ బ్యాంకు బృందం వైద్యులను, సిబ్బందిని అభినందించారు.

# దేవాలయం నిర్మాణానికి స్థలం ఇవ్వండి

పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త: జీబీసి రోడ్డు మార్జిన్‌లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు రామిశెట్టి శ్రీనివాసరావు సోమవారం సాక్షి శ్రీ



భావనారాయణస్వామి దేవాలయం అనువంశిక ధర్మకర్త రాజావాసిరెడ్డి సుధాస్వరూప్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జీబీసి రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగా హైవే వస్తున్నందున రోడ్డు మార్జిన్‌లోని కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయాన్ని తొలగించాల్సి ఉంటుందని, అందుకని గుడికి సమీపంలోని భావనారాయణస్వామి భూములు ఉన్నాయని, అందులో పది సెంట్ల స్థలాన్ని ఇచ్చినట్లయితే కనకదుర్గమ్మ గుడిని నిర్మాణం చేసుకొనేందుకు అవకాశం ఉంటుందని రామిశెట్టి శ్రీనివాసరావు అనువంశిక ధర్మకర్త సుధా స్వరూప్‌ను కోరారు. అందుకు సుధా స్వరూప్ ధర్మకర్తల మండలి నూతనంగా ఏర్పాటైందని, ఈ అంశాన్ని కమిటి దృష్టికి తీసుకెళ్ళి సాధ్యాసాధ్యాలను పరిశీలిద్దామని రామిశెట్టికి తెలిపారు.

**దేవాలయం స్థలం ఇవ్వడం సాధ్యమా:**

జీబీసి రోడ్డు మార్జిన్‌లో కనకదుర్గమ్మ దేవాలయంతోపాటు మరికొన్ని దేవాలయాలు కూడా ఉన్నాయి. రోడ్డు విస్తరణ చేపట్టే పనైతే వీటినన్నింటిని తొలగించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మిలిగినవారు కూడా మా దేవాలయాలు కూడా నిర్మాణం చేసుకొనేందుకు భావనారాయణస్వామి దేవాలయం పొలాలు ఇవ్వమని అడిగే అవకాశాలు లేకపోలేదని పలువురు బహిరంగంగా చెప్పుకొంటున్నారు.

# మన ఆలోచన మారితే అదే నిజమైన మార్పు

## -విజ్ఞాన్‌లో ఘనంగా ముగిసిన వరల్డ్ మెంటల్ హెల్త్ వారోత్సవాలు

పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త: జీవితంలో ప్రతిసారి బయట మార్పు కనిపించకపోయినా, మన ఆలోచన మారితే అదే నిజమైన మార్పు అని యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ జీ.వెంకటేష్‌కుమార్ తెలిపారు. చేబ్రోలు



మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో సైకాలజీ టీమ్, సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగం, డీన్ స్టూడెంట్ ఆఫైర్స్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన వరల్డ్ మెంటల్ హెల్త్‌డే-2025వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని హీలింగ్ మైండ్స్ అనే థీముతో నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత ప్రొఫెసర్ జీ.వెంకటేష్‌కుమార్ మాట్లాడుతూ మార్పు లేని మార్పును గుర్తించగల దృష్టి కలిగి ఉండాలి. ప్రతి వ్యక్తి విజయానికి తానే అనుమతి ఇవ్వాలి. విజయానికి స్వయంగా అనమతి ఇవ్వడం ద్వారా మనాలోని సామర్థ్యాన్ని వెలికితీయవచ్చన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో 90శాతం విద్యార్థులు సెల్‌ఫోన్‌లో ఇరుక్కుపోయి సమయాన్ని,ఆరోగ్యాన్ని, ఆలోచనలను వృథా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విసి పి.నాగభూషణ్, వివిధ విభాగాలడీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వవిజేత కావ్యం అభిజ్ఞాన శాకుంతలం

పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త: మహాకవి కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాంకుంతలం విశ్వవిజేత కావ్యంగా నిలిచిందని విశ్రాంత ప్రాచార్యులు (ప్రిన్సిపాల్) డాక్టర్ సూరం శ్రీనివాసులు అన్నారు.మాసం మాసం మానసోల్లాం సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో రేపల్లె శ్రీ శృంగేరి శంకరమఠంలో జరిగిన అభిజ్ఞాన శాకుంతలం-ధర్మదృష్టి అనే



అంశంపై డాక్టర్ సూరం శ్రీనివాసులు ఉపన్యసించారు. ప్రక్రియలన్నింటిలోకి నాటకం ఉత్తమమైనదని, నాటకాలన్నింటిలోకి అభిజ్ఞాన శాకుంతలం ఉత్తమమైనది, రమ్యమైనదన్నారు. మహాకవి కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలాన్ని రచించి విశ్వ విఖ్యాత కవిగా గుర్తింపు పొందారన్నారు. అభిజ్ఞాన శాకుంతలాన్ని మన దేశస్థులే కాదు, యావత్ ప్రపంచం అభిజ్ఞాన శాంకుతల కావ్యాన్ని ఇష్టపడుతుందన్నారు. మహాకవి కాళిదాసు శకుంతలా-దుష్యంతుల పరియణానికి సంబంధించిన విషయాలను చాలా చక్కగా వివరించారన్నారు. ఆ తర్వాత దుష్యంఉని సభలో అశరీరవాణి పలకడం వంటి ఘట్టాలను ఉపన్యాసకులు సూరం శ్రీనివాసులు చక్కగా వివరించారు. మహాకవి కాళిదాసు సంయమనాన్ని పాటిస్తూ, సందర్భోచితంగా నాటకాన్ని రక్తికట్టించే విధంగా చేసిన వివరాలను సూరం వారు చక్కగా ఆవిష్కరించారు. సంస్థ అధ్యక్షుడు హరి అన్నయ్యశాస్త్రి మాట్లాడుతూ ఆధునిక పోకడలతో సాగిపోతున్న ఈ లోకంలో మన తెలుగు భాష అంతరించిపోకుండా ఉండేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎన్ని భాషలు నేర్చ్చినా, మాతృభాష తెలుగును మరవకూడదని చెప్పారు. సూరం శ్రీనివాసులు ప్రవచనాన్ని వినేందుకు ఆయన శిష్యగణం చాలా సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తెలుగు పండితులు ఎం.కృష్ణకిషోర్, సంస్థ కోశాధికారి విఘనసాచార్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకునే వరకు పోరాడుతాం

పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందని వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల



కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ వైద్యవిద్యను పేద ప్రజలకు దూరం చేసేందుకే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి తమ పరిపాలనా కాలంలో రాష్ట్రానికి ఎన్నడూ లేని విధంగా 17మెడికల్ కళాశాలలను తీసుకొస్తే వాటిని కాపాడాల్సిన ప్రభుత్వం పిపిపి పద్ధతిలో ప్రైవేట్ బడా వ్యాపారులకు దారాదత్తం చేస్తుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని మానుకొనేవారకు వైకాపా ఉద్యమం చేస్తుందన్నారు. ఆకుల వెంకటేశ్వరరావు, ఎందేటి వెంకటసుబ్బయ్య, అంబటి వెంకటేశ్వరరావు, దేవరకొండ గోపి, షేక్ మహమ్మద్(మాము), వట్టిప్రోలు రంగారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా రాజావాసిరెడ్డి సుధా స్వరూప్

పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త: పట్టణంలోని అతిపురాతనమైన సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా దేవాలయం అనువంశిక ధర్మకర్త రాజావాసిరెడ్డి సుధా స్వరూప్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఉదయం దేవాలయానికి వచ్చిన రాజావాసిరెడ్డి సుధా స్వరూప్ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం నిర్ణయించిన ముహూర్తానికి అర్చకుల వేద మంత్రోచ్చారణల నడుమ అసిస్టెంట్



కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ సంతకాలు చేయించారు. త్వరలో మిగిలిన సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సుధా స్వరూప్ దేవాలయానికి సంబంధించిన పలు విషయాలను, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలను కార్యనిర్వహణాధికారి కామేశ్వరమ్మతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, దేవాలయం సిబ ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ఫార్మసీ-అమెరికా టెంపుల్ యూనివర్సిటీల మధ్య అవగాహనా ఒప్పందం

పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల, అమెరికా, పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలోని టెంపుల్ యూనివర్సిటీల మధయ అవగాహనా ఒప్పందం కుదిరిందని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికా టెంపుల్ యూనివర్సిటీతో ఫార్మ్‌డీ ప్రోగ్రామ్‌కు అవగాహన



ఒప్పందం కుదుర్చుకున్న భారతదేశంలోని మొట్టమొదటి సంస్థగా విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల గుర్తింపు పొందిందన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, అకాడెమిక్ పథకాలు చేపట్టడంతో పాటు, సాంస్కృతిక, ఇంటర్ డిసిప్లనరీ అవగాహనను పెంపొందించనున్నామని తెలిపారు. అలాగే పాఠ్య ప్రణాళికలను సంయుక్తంగా రూపకల్పన చేసి, అంతర్జాతీయ సెమినార్లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్సులు నిర్వహించే యోచనలో ఉన్నామని చెప్పారు. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాల విద్యాసంస్థల మధ్య విద్యా, సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడతాయని, విద్యార్థులు, అధ్యాపకులు ప్రపంచస్థాయి అనుభవాలు, పరిశోధనల్లో పాల్గొనే అవకాశాలు పొందుతారని తెలిపారు. అవగాహనా ఒప్పందాన్ని సాధ్యమయ్యేలా చేసినందుకు ఫార్మ్.డీ ప్రోగ్రామ్ డీన్ డాక్టర్ సతీష్ ఎస్. గొట్టిపాటిని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి,విభాగాధిపతులు,అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# వైద్య ఖర్చుల నిమిత్తం నగదు అందజేత

పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ షేక్ నయింబాషా ఇటీవల అనారోగ్యానికి గురై గుంటూరులో చికిత్స పొందుతున్నారు. నయింబాషా వైద్య ఖర్చుల నిమిత్తం వైకాపా నాయకులు తలా కొద్దిగా పోగుచేసి నగదును అందజేశారు.



ఈ సందర్భంగా నయింబాషా త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వట్టి ప్రోలు రంగారావు, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ మహమ్మద్(మాము), పీర్‌సాహెబ్, గేరా సంజీవ్, దేవరకొండ గోపి, రమేష్, తదితరులున్నారు.

# నకిలీ మద్యంపై సీబిఐ దర్యాప్తు చేయాలి

పొన్నూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతు ందని, ఈ నకిలీ మద్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్ళి వినతిపత్రం అందజేశారు.



కూటమి ప్రభుత్వం వచ్చాక కల్తీ మద్యం ఏరులైపారుతుందని, ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రభుత్వాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్తీ, నకిలీ మద్యంపై సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వైకాపా ఆధ్వర్యంలో రానున్న కాలంలో ప్రభుత్వ వైఫల్యాలపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ షాపుల ద్వారా మద్యం విక్రయాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ సిఐ రమేష్‌కు వినతిప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, ఆకుల వెంకటేశ్వరరావు, ఎందేటి వెంకటసుబ్బయ్య, దేవరకొండ గోపి, కాలింత రమేష్, చింతలపూడి మురళీకృష్ణ తదితరులున్నారు.

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజల నుండి సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. మార్కెట్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. అన్న క్యాంటీన్‌లో పరి శుభ్రతకు పెద్దపీట వేయాలని సూచించారు. అదే విధంగా చిరు వ్యాపారులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళగా వాటి పరిష్కారానికి మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అదే విధంగా మార్కెట్ సెంటర్‌లో ట్రాఫిక్‌కు సంబంధించి స్థానికులు సమస్యలను తెలియజేశారు. చిరు వ్యాపారులు తమ ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. టిఫెన్ సెంటర్‌లలో తోపుడుబండ్ల వ్యాపారాలలో ఇబ్బందులను ఆయన తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అందించే సహకారంతో ముందుకు వెళ్ళాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వారిని కోరారు.

## డిబిఆర్‌సి సిఈవో దేవకుమార్‌కు రాష్ట్రస్థాయి స్వచ్ఛంధ్రా అవార్డు

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 13,ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి స్వచ్ఛంధ్రా అవార్డు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేతుల మీదుగా అందుకొన్న డిబిఆర్‌సి సిఈఓ అల్లాడి దేవకుమార్ ను “దైవ” స్వచ్ఛంధ్రా



సేవ సంస్థ ఘనంగా సన్మానం చేసింది. నగరంలోని నక్కా ఆనంద్‌బాబు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సన్మానానికి దైవ సంస్థ కన్వీనర్ మురికిపూడి దేవపాల్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిధిగా వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు పాల్గొని మాట్లాడుతూ పేదల్లో నిరుపేదల కొరకు కార్యక్రమాలు ప్రచార ఆర్భాటాలు లేకుండా ఫలాలు అందే విధంగా నిరంతర కార్యక్రమాలు చేసిన దేవకుమార్ ఈ అవార్డుకు నిజమైన అర్హత కలవాడన్నారు. కరోనా సమయంలోనూ, గత ఏడాది వచ్చిన వరదల్లో ఒక్క వేమూరు నియోజకవర్గానికి రూ. 2కోట్ల ఆర్థికసాయం అందించిన సంస్థ డిబిఆర్‌సి అని అన్నారు. ఈ సంస్థ రానున్న రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేడిద బాబురావు, డాక్టర్ గుడిసె చంద్రశేఖర్, కర్రా హానోక్ బెంజి, బత్తుల వీరాస్వామి, సో క్రప్ కొండలరావు, పివి రమణ, చుక్కా అనిల్, గుమ్మడి వినోద్ కుమార్, దోనె ప్రతాప్, దోనె కిషోర్‌కుమార్, గుమ్మడి టోని వసంతరావు, బద్దె మదన్మోహన్, నాగలక్ష్మి, దొడ్డ శ్యామ్, కారుమూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తోట గ్రామానికి చెందిన రైతులను అభినందించిన ప్రధాని మోదీ

కొల్లిపర, అక్టోబరు 13 (ప్రభాతవార్త) : గుంటూరు జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రకృతి వ్యవసాయం సాగు చేసిన స్వాతితో పాటు నలుగురు రైతులకు గౌరవం లభించడంతో సోమవారం వారిని గుంటూరు ఖుషీ భవన్‌లో డిపిఎం రాజకుమారి, యాంకర్ గోపిచంద్ ఘనంగా





సన్మానించారు. కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన యర్రు స్వామితో పాటు నలుగురు రైతులు యర్రు సత్యనారాయణ, యర్రు బాపయ్య, యర్రు రత్తమ్మ, యర్రు రవీంద్రలు గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం ద్వారా దేశ వరి వంగడాలను జొన్న, వివిధ రకాల కూరగాయ పంటలను సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో వారి కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో ప్రధాని మంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా పిజిఎస్ నాచ్యురల్ ఫార్మ సర్టిఫికెట్‌ను అందుకోవడం కోసం ఢిల్లీ వెళ్ళారు. శనివారం ఢిల్లీ వెళ్ళిన ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న రైతులను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ముఖాముఖీ మాట్లాడారు. ప్రధాన మంత్రి మోదీ ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా చేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకోవడంతో పాటు వారిని అభినందించారు.

## మంచినీటి పరిశుభ్రతను పరిశీలించిన అధికారులు

కొల్లిపర, అక్టోబరు 13 (ప్రభాతవార్త) : మంచినీటి సరఫరాను మెరుగు పర్చడం కోసమే



పరిశీలిస్తున్నట్లు పంచాయితీరాజ్ అసిస్టెంట్ డైరెక్టర్ సాయిలహరి అన్నారు. సోమవారం కొల్లిపరలో జరిగిన సమావేశంలో సాయిలహరి మాట్లాడుతూ మంచినీటి పరిశుభ్రతను నమోదును తాడేపల్లి పంచాయితీరాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు పరిశీలించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో ఆరు గృహాల్లో చోరీ

కొల్లిపర, అక్టోబరు 13 (ప్రభాతవార్త) : మండల కేంద్రం కొల్లిపర మెయిన్‌రోడ్డులో సోమవారం తెల్లవారు ఝామున ఆరు గృహాల్లో తాళాలు పగలకొట్టి చోరీ చేసిన సంఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లిపరకు చెందిన ఉయ్యూరు వేమారెడ్డి, పుల్లారావు, సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి గృహాల్లో దొంగలు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై కోటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని వారి వివరాలు తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ధ్యానంతో మానసిక ప్రశాంతత :రోటరీక్లబ్ ప్రతినిధులు

తెనాలి టౌన్ అక్టోబర్ 13 (ప్రభాతవార్త): ధ్యానం ఒత్తిడిని తగ్గించి, ప్రశాంతతను,మానసిక స్పష్టతను పెంచుతుందని, దానివల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరుచడమే కాకుండా,భావోద్వేగ



నియంత్రణను కూడా మెరుగుపరుస్తుంది అని రోటరీక్లబ్ సభ్యులు డాక్టర్ వెలువోలు ఇందిరా పేర్కొన్నారు.సోమవారం చినరావూరు అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడీ సభ్యులు ఏర్పాటుచేసిన మెడిటేషన్ కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా ప్రసంగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా ధ్యానంచేయడం వల్ల రక్తపోటు నియంత్రణలో సహాయపడటంతో పాటు, శారీరక మరియు మానసిక శ్రేయస్సుకు దోహదం చేస్తుందని,మానసిక ప్రయోజనాలు ఒత్తిడి మరియు ఆందోళన తగ్గిస్తుందని,ధ్యానం ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడు తుందని,మెరుగైన ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి పెంపొందిస్తుందన్నారు. ధ్యానం వల్ల సానుభూతి పెరిగే అవకాశం ఉందని,మెదడు పనితీరును ఇది మెదడులోని జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రతకు సంబంధించిన భాగాలను బలపరుస్తుందని డాక్టర్ ఇందిర వివరించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలతో మెడిటేషన్ చేయించారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు,

## శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి స్కూల్‌ను తొలగించాలి

అచ్చంపేట, అక్టోబర్ 13 (ప్రభాతవార్త): పల్నాడు జిల్లా, పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేటలో ఉన్న రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.గత 15 సంవత్సరాలుగా ఈ భవనం పాడై ఉండటంతో ఇప్పుడు విషసర్పాలు, ఇతర కీటకాలు అక్కడ తిరుగుతున్నాయని తెలిపారు. దాని వెనుక



ఉన్న ఇళ్లలోకి కూడా అవి వస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.అధికారులు తక్షణమే స్పందించి ఆ శిథిల భవనాన్ని తొలగించి, ఆ స్థలంలో ప్రజోపయోగకరమైన కార్యాలయం లేదా మరో అవసరమైన భవనం నిర్మించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## సత్తెనపల్లిలో వైకాపా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

సత్తెనపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త : సత్తెనపల్లి పట్టణంలో వైకాపా ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళనను వ్యక్తం చేసి కల్తీ మద్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి నాయకత్వం వహించిన నియోజకవర్గ




సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని అబద్దాలు చెప్పి కూటమి నాయకులు మోసం చేశారన్నారు. సిఎం చంద్ర బాబునాయుడు కల్తీ మద్యం ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. అదే విధంగా బెల్టుషాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారన్నారు. 16 నెలల్లోనే కూటమి ప్రభుత్వం 15 వేల కోట్ల కల్తీ మద్యంతో ఎన్నో కుటుంబాల ఉసురు తీసిందన్నారు. నిజాలను ప్రజలకు తెలియజేస్తున్న మీడియాపై దాడులు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందించారు.

## కోటి సంతకాల సేకరణ

సత్తెనపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త : కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి సోమవారం నిర్వహించారు. ముప్పాళ్ళ



మండలం కుందురువారిపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల డబ్బుతో కట్టిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేయడం శోచనీయమన్నారు. పేద ప్రజలకు వైద్య విద్య తక్కువ ఖర్చుతో అందే కార్యక్రమాన్ని వదిలేసి ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయడం దారుణమని డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారూరి పద్మావతి రామలింగారెడ్డి, నాయకులు ఇందూరి నరసింహారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, చావా రమేష్‌బాబు, కళ్ళం శివరామిరెడ్డి, సైకం వెంకటప్పారెడ్డి, వెంకటరమణ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి వెళ్ళి వ్యక్తి అదృశ్యం



సత్తెనపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త : ఇంటి నుండి కొట్టుకు వెళ్ళివస్తానని చెప్పి ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన విప్పల సుబ్బారెడ్డి ఈ నెల 9వతేదీన దమ్మాలపాడులో ఇంటి నుండి పొగాకు తెచ్చుకునేందుకు బయటకు వెళ్ళారు. అక్కడి నుండి ఆయన కనిపించకపోవడంతో కుమారుడు శ్రీనివాసరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## బిసి సంక్షేమ హాస్టల్‌ను పరిశీలించిన ఎంపిడివో శ్రీనివాసరావు



రాజుపాలెం, అక్టోబరు 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని బిసి సంక్షేమ హాస్టల్స్‌ను సోమవారం ఎంపిడివో వి.శ్రీనివాసరావు తనిఖీ చేశారు. హాస్టల్‌లోని రికార్డులను, అటెండెన్స్ రిజిస్ట్రర్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసరావుతో పాటు సీనియర్ సహాయకుడు షేక్.జానీబాషా, పంచాయితీ కార్యదర్శి ప్రియదర్శిని పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయం ముఖ ద్వార నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపిడివో



పెదకూరపాడు, అక్టోబరు 13 ప్రభాతవార్త : ఎంపిడివో కార్యాలయ ప్రధాన ముఖ ద్వారాన్ని ఏర్పాటు నిమిత్తం ఎంపిడివో లీల సోమవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ ప్రధాన ముఖ ద్వారం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఆమె వెంట కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

## సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్ పై ప్రదర్శన, అవగాహన సదస్సు


క్రోసూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త: క్రోసూరు మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 ద్వారా ప్రతి కుటుంబమునకు లబ్ధి చేకూరుతుందని, గతంలో నాలుగు స్లాబులు అనగా 5 ,12 ,18 ,28 ఉన్న జీఎస్టీ ఇప్పుడు రెండు స్లాబ్ లు గా 5 ,12 తగ్గించడం జరిగిందని ఈ జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల వైద్య ఆరోగ్యమునందు ప్రాణ రక్షక మందులు ధరలు తగ్గుతాయని, ఆరోగ్య జీవిత బీమా తీసుకోవటం సులభం అవుతుందని, ఆస్పత్రులు, లేబరేటరీ పరికరాలు చౌకగా తెచ్చుకోవచ్చని, ప్రజల్లో ఆరోగ్యం పట్ల, ఫిట్నెస్ పట్ల అవగాహన పెరుగుతుందని వైద్యాధికారిని జాఫ్రీన్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ , కమర్షియల్ టాక్స్ ఇన్స్పెక్టర్ చంద్రకాంత్ అన్నారు



గురువారం పల్నాడు జిల్లా క్రోసూరు లో క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ తరపున సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమము పై ప్రదర్శన, అవగాహన సమావేశం జరిగింది ముందుగా జరిగిన సదస్సులో కమర్షియల్ టాక్స్ ఇన్స్పెక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ మెడికల్ షాప్ యజమానులు తమ దుకాణాలు వద్ద మార్పు చేసిన జిఎస్టిని స్లాబుల వివరాలను బోర్డ్ ఏర్పాటు చేసి ప్రదర్శించాలని సూచించారు వైద్యాధికారిని జాఫ్రీన్ మాట్లాడుతూ జీవిత, ఆరోగ్య భీమాకు టాక్స్ రద్దు చేయడంలో ఆ మేరకు వినియోగదారులకు భీమా సేవలు మరింత అందుబాటులో వచ్చాయన్నారు ఈ సందర్భంగా శిఖా శాంసన్ మాట్లాడుతూ ఆరోగ్య సేవలు, జీవిత బీమా గతంలో 18 శాతం వరకు పన్నులు ఉండేవని ఇప్పుడు వాటిపై జిఎస్టి పూర్తిగా తొలగించడంతో పేద వర్గాలకు మరింత సులభతరంగా సేవలు అందుతాయని ఆయన అన్నారు సాధారణ మందులు పాత జిఎస్టి ప్రకారం 12 శాతం ఉంటే క్రొత్త జీఎస్టీ లో ఐదు శాతం అన్నారు ప్రాణ రక్షక మందులు పాత జిఎస్టి ప్రకారం 12 శాతం ఉంటే క్రొత్త జీఎస్టీ ప్రకారం జీరో శాతం అన్నారు టెస్టింగ్ ఇట్లు పాత జిఎస్టి ప్రకారం 12 శాతం ఉంటే రక్త జీఎస్టీ ప్రకారం ఐదు శాతం అన్నారు వైద్య ఆక్సిజన్ పాత జిఎస్టి ప్రకారం 18 శాతం ఉంటే కొత్త జీఎస్టీ ప్రకారం ఐదు శాతమే అని పేర్కొన్నారు క్యాన్సర్, షుగర్, బిపి, గుండె సమస్యలు, మూత్రపిండ వ్యాధులు వంటి దీర్ఘకాలిక రోగాల చికితకు ఉపయోగించే మందులు జిఎస్టి 12 శాతం నుండి ఐదు శాతానికి తగ్గిందని పేర్కొన్నారు ధర్మామీటర్లు, మెడికల్ కిట్ ల వంటి వస్తువుల పైన పన్ను తగ్గింది అని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అమరావతి బస్టాండ్ మీదుగా అందుకూరు రోడ్డు వరకు ర్యాలీ సాగింది ఈ ర్యాలీలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంటూ నినాదాలు ఇచ్చారు మెడికల్ షాపులను సందర్శించి మెడికల్ షాప్ యజమానులకు జీఎస్టీ గూర్చి వివరించారు ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు కాండ్రు కాశయ్య, అనుముల వెంకట్రామిరెడ్డి, దుద్దుల యోహాను, మెడికల్ షాపుల యజమానులు కటకం సీతారామ కోటేశ్వరావు, పి కిరణ్ కుమార్, కే శ్రీనివాస్ గుప్తా, హెల్త్ సూపర్వైజర్ శివుడు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ మద్యం సరఫరా పై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు

క్రోసూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త: క్రోసూరు మండలంలో ఎక్సైజ్ ప్రొబిషన్ కార్యాలయం ఎదుట నకిలీ మద్యం సరఫరా పై నియోజకవర్గ వైసిపి నేతలు నిరసన తెలిపారు. ఇన్స్పెక్టర్ తులసికి వినతి పత్రం అందించారు. అనంతరం వైసిపి రాష్ట్ర నేత ఈదా సాంబిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా



కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ లిక్కర్ తాగి ఇప్పటికే ఎంతోమంది అమాయకులు పేదలు చనిపోయారన్నారు. ఇళ్లల్లో మహిళల తాళిబొట్లు తెగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య జయమ్మ కంచర్ల అచ్యుతరావు నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ నేతలు పాల్గొన్నారు

## ప్రధాని పర్యటనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది : ప్రత్తిపాటి

### కర్నూల్లో 16న జరిగే ప్రధాని రోడ్ షో, బహిరంగ సభ విజయవంతంపై కూటమి పార్టీల నేతలకు ప్రత్తిపాటి దిశానిర్దేశం

చిలకలూరిపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త: జీఎస్టీ ఉత్సవ్ లో భాగంగా కర్నూల్లో ఏర్పాటుచేసిన రోడ్ షో, బహిరంగసభకు స్వయంగా దేశ ప్రధాని మోదీ తరలిరానున్న నేపథ్యంలో కూటమిప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని మూడుపార్టీల నేతలు విజయవంతం చేయాలని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ప్రధాని పర్యటన




ఏర్పాట్లలో భాగంగా ఆయన సోమవారం పత్తిపాడు శాసనసభ్యులు కే.ఈ.శ్యాంబాబు (శ్యాంకుమార్), ఇతర నాయకులతో కలిసి నియోజకవర్గ కూటమి శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సంక్షేమపథకాలపై విస్తృత ప్రచారం మనందరి బాధ్యత..ఆర్థిక సమస్యలున్నా కూడా ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, మన నాయకుడు అమలుచేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్త్రీశక్తి, తల్లికివందనం, అన్నదాతా సుఖీభవ, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ అమలు, దీపం 2.0 పథకాలతో పాటు, దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్లు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానికే దక్కిందని ప్రత్తిపాటి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటోడ్రైవర్లకు ఇటీవలే రూ.15వేల చొప్పున 2.96లక్షల మందికి రూ.440 కోట్ల వరకు చంద్రబాబు అందించారన్నారు. ముఖ్యమంత్రి సంక్షేమానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని, త్వరలోనే నిరుద్యోగ భృతి కూడా అమలు చేయనున్నారన్నారు.కాస్త ఆలస్యమైనా సరే చంద్రబాబు, లోకేశ్ టీడీపీ శ్రేణులకు మంచి విందుభోజనం అందిస్తారు..కూటమి పార్టీలు అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా కృషిచేసిన ప్రతి ఒక్కరికీ మన నాయకులు తప్పక న్యాయంచేస్తారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు కాస్త ఆలస్యమైనా టీడీపీ శ్రేణులకు మంచి విందుభోజనం పెడతారుగానీ, పస్తులుంచరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మూడుపార్టీల శ్రేణులు ప్రజల సంతృప్తిని గమనించాలని, ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారిని ఆయా పార్టీలు ఎప్పటికీ వదులుకోవని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలతో నాయకత్వాన్ని బలహీనపరిస్తే అంతిమంగా అందరం నష్టపోతామని, ఫలితంగా ప్రజలు.. రాష్ట్రం కూడా నష్టపోతాయన్నారు. మూడుపార్టీల శ్రేణులు ఓర్పుతో ఉండి ప్రధాని రోడ్ షో, బహిరంగసభను దేశం గర్వించేలా విజయవంతం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. సమావేశంలో పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ.శ్యాంకుమార్ (శ్యాంబాబు), తాడేపల్లి గూడెం టీడీపీ ఇన్ ఛార్జ్ వలవల బాజ్జీ, టీడీపీ, బీజేపీ, జనసేన కీలక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్న ప్రసాద వితరణ

చిలకలూరిపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త: జాతీయ రహదారి చిన్న పసుమర్రు ఓగేరుకు



దక్షిణాన ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాల ధరించిన స్వాములు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణకార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వెలంపల్లి రవిశంకర్ మాట్లాడుతూ దసరా నుంచి సంక్రాంతి వరకు దేవాలయంలో ప్రతిరోజు అయ్యప్ప స్వాములకు మాల ధరించిన ఇతర స్వాములకు దాతలు భక్తులు కమిటీ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సుమారు 500 నుంచి 600 మంది స్వాములు ఈ అన్నప్రసాద్ వేతన కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోలూరు పాండురంగారావు, పసుమర్తి రామమూర్తి, నాగబైరు జగన్మోహన్రావు , కమ్మిలి శివరామకృష్ణ, భవిరిశెట్టి మణి, ఊటుకూరు శ్రీనివాసరావు గుగ్గిలం రమేష్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నకిలీ మద్యంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు బాట

చిలకలూరిపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త: కల్తీ మద్యం కి వ్యతిరేకంగా మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో చిలకలూరిపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. నారా వారి సారా వద్దు , నకిలీ మద్యం తో ప్రజల ప్రాణాలు తీయవద్దు అంటూ నినాదాలతో కార్యక్రమం సాగింది. మాజీ మంత్రి విడదల రజిని గారు మాట్లాడుతూ నకిలీ మద్యం తయారీ, సరఫరాపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఉచిత ఆరోగ్య కేంద్రానికి వితరణ





చిలకలూరిపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త: రోటరీ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య కేంద్రానికి రొటేరియన్ దేవినేని శ్రీనివాసరావు 10,000 వేలు మరియు కాపు వెంకట్రావు 20.000 వేలు మందుల నిమిత్తం విరాళం అందజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రసాదు ఉప్పుటూరి కార్యదర్శి బోడి రామ సుబ్బారావు డైరెక్టర్ దండా లక్ష్మీనారాయణ తోటకూర వెంకటనారాయణ కొల్లా శివప్రసాద్ మొదలగువారు పాల్గొన్నారు

## ఆర్వో వాటర్ ప్లాంట్ల పై చర్యలు తీసుకోవాలి




చిలకలూరిపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త: చిలకలూరిపేట /మండలంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి అవసరాలు తీర్చాల్సిన కొన్ని ఆర్వో వాటర్ ప్లాంట్లు ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్నాయని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వాటర్ ప్లాంట్ల పైన తగిన చర్యలు తీసుకోవాలన్నారు.సోమవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ కె.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిలో మోతాదుకు మించి కెమికల్స్ వేయడం వలన ఎముకల్లో పటుత్వం తగ్గిపోయి ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇటీవల కాలంలో విజయవాడ ప్రాంతంలో ప్రధానంగా డయోరియాకు కారణం,ఆర్వో వాటర్ ప్లాంట్లు, శుచి, శుభ్రత లేకపోవడం వలన ప్రమాదకరమైన ఈకోలి లాంటి బ్యాక్టీరియాలు కలుస్తున్నాయని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. కొన్ని వాటర్ ప్లాంట్లుపైన రాజకీయ నేతల సిఫార్సులు లాంటివి చేసిన అధికారులు వాటర్ ప్లాంట్లుపై చర్యలు తీసుకోవాలని గిరిజన సమాఖ్య నుండి కోరుతున్నామని తెలిపారు.అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పట్టణ కన్వీనర్ బి. రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## కరాటే పోటీలో విద్యార్థుల ప్రతిభ



చిలకలూరిపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త: ఏలూరులోని సి. ఆర్ .ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆవరణలో ఆదివారం జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలో కరాటే విభాగంలో పదవ తరగతి విద్యార్థి డి. జస్వంత్ ప్రథమ స్థానం , వెపన్ కేటగిరిలో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు.జస్వంత్ కృషి, విజయం పట్ల విద్యాసంస్థల చైర్మన్ చేబ్రోలు మహేష్, డైరెక్టర్ ప్రత్యూష, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ప్రసూన, కరాటే మాస్టర్ బి. రాజా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## చెస్, బ్యాడ్మింటన్‌లో విద్యార్థుల ప్రతిభ



చిలకలూరిపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త: స్థానిక చిలకలూరిపేట లోని సుబ్బయ్య తోట నందుగల సాయి వికాస్ విద్యార్థి విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నరసరావుపేటలో నిర్వహించిన చెస్ మరియు బ్యాట్మెంటన్ లలో ప్రతిభ కనబరిచారు. అండర్ 14 విభాగంలో కొర్నెపాటి లత మరియు నరిశెట్టి కుషాల్ లు డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందారు. అండర్ 17 విభాగంలో కొర్నెపాటి లేఖన డివిజన్ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందింది. బ్యాడ్మింటన్ నందు అండర్ 14 బాలికల విభాగంలో పఠాన్ నేహా ద్వితీయ స్థానాన్ని సాధించింది. ఈ విద్యార్థులందరూ డివిజన్ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు.

# ఎమోషనల్ లేయర్స్ ఉన్న చిత్రం

## హీరో సిద్ధు జొన్నలగడ్డ



టెక్నికల్ డిపార్ట్‌మెంట్ అద్భుతంగా మెరిసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్వాలిటీలో వున్నాయి.తెలుసు కదా కేవలం యువతకే కాదు, కుటుంబ ప్రేక్షకుల మనసునూ తాకే ఎమోషనల్ లేయర్స్ ఉన్న చిత్రం. ప్రేమ, ఈగో, ఆత్మపరిశీలన, మోడరన్ రిలేషన్షిప్స్ మేళవించిన ఈ సినిమా సోల్, స్టైల్, సబ్‌స్టెన్స్ కలిగిన మోడర్న్ లవ్ స్టోరీగా గుర్తుండిపోతుంది. ఈ దీపావళికి సిద్ధు జొన్నలగడ్డ నుంచి ఒక ఎమోషనల్, మ్యూజికల్, రొమాంటిక్ రైడ్‌కి గెట్ రెడీ. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఆడియన్స్ ఎక్సైట్మెంట్, రెస్పాన్స్‌కి థాంక్యూ. మీ అందరికీ ట్రైలర్ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్‌తో ఒక్కసారిగా ఆడియన్స్‌కి బ్యాంగ్ లాంటిది ఇవ్వాలని ముందే డిసైడ్ అయ్యాం. ట్రైలర్లో ఏం చూసారో సినిమాలో కూడా అదే క్యారెక్టర్, టోన్ కనిపిస్తుంది. టిల్లు లాంటి క్యారెక్టర్ నుంచి బయటికి రావాలంటే ఇలాంటి సినిమాలు చేయాలి. టిల్లు ఇన్నోసెంట్. బట్ తెలుసు కదా అలా కాదు. ఇంటెలిజెంట్ క్యారెక్టర్. వరుణ్ క్యారెక్టర్ చాలా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. ఇది యూత్‌కి ఫ్యామిలీస్ కి నచ్చే సినిమా హీరోయిన్ రాశిఖన్నా మాట్లాడుతూ, మీ అందరి రెస్పాన్స్ చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. ఇది ఒక రాడికల్ సినిమా అవుతుంది. ట్రైలర్ చూసి చాలా సర్ప్రైజింగ్‌గా అనిపించింది. ఈ సినిమా చూసిన తర్వాత టిల్లుని మరిచిపోతారు. అంత నమ్మకం ఉంది. డైరెక్టర్ నీరజకి, హీరో సిద్దుకి మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సినిమా చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ,. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్ చూసిన తర్వాత చాలా రాడికల్‌గా అనిపించింది. సినిమా కోసం నేను చాలా ఎక్సయిటెడ్‌గా ఎదురు చూస్తున్నాను. మా టీమ్ అందరికీ థాంక్యూ.డైరెక్టర్ నీరజ కోన మాట్లాడుతూ . మీ అందరికీ ట్రైలర్ నచ్చిందని భావిస్తున్నాను. ఇది నా ఫస్ట్ ఫిలిం. చాలా స్పెషల్. మీ అందరితో షేర్ చేసుకోవడం ఇంకా స్పెషల్. ట్రైలర్లో మీరు చూసిన దానికి పది రెట్లు సినిమాలో ఉంది. గెట్ రెడీ ఫర్ ఫన్ రైడ్. మీ అందరి ప్రేమకు ధన్యవాదాలు. వైవా హర్ష మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ట్రైలర్లో కొంచెమే చూపించాము. సినిమాలో చాలా ఉంది. అక్టోబర్ 17 అందరూ ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ కృతి ప్రసాద్ మాట్లాడుతూ, తెలుసు కదా చాలా స్పెషల్ ఫిలిమ్. ఈ కథ వినగానే నచ్చింది. యూత్ ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. ఈ సినిమాని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్న టీం విషయంలో ప్రౌడ్‌గా వుంది. బిగ్ స్క్రీన్ మీద మీ అందరికీ సినిమా చూపించడానికి చాలా ఎక్సైటెడ్‌గా ఎదురు చూస్తున్నాము. అక్టోబర్ 17న సినిమా చూడాలని కోరుకుంటున్నాను.మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. మాకు ఈ అవకాశం ఇచ్చిన విశ్వప్రసాద్‌కి కృతి ప్రసాద్‌కి ధన్యవాదాలు. ట్రైలర్ అదిరిపోయింది. ట్రైలర్ చూసిన తర్వాత సినిమా మీద అంచనాలు అద్భుతంగా పెరిగాయి. తప్పకుండా ఈ సినిమా థియేటర్స్‌లో మిమ్మల్ని అందరిని అలరిస్తుందని నమ్ముతున్నాను.





# దీపావళి పార్టీలో బాలీ వుడ్ ప్రముఖులు

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంబానీ ఫ్యామిలీ

సాంప్రదాయ దుస్తుల్లో తారల సందడి, హంగామా

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పార్టీ ఫొటోలు, వీడియోలు

దేశవ్యాప్తంగా దీపావళి సంబరాలకు సమయం ఆసన్నమవుతున్న వేళ, బాలీవుడ్‌లో పండగ సందడి వారం ముందే మొదలైంది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తన నివాసంలో సినీ ప్రముఖుల కోసం గ్రాండ్‌గా దీపావళి పార్టీని నిర్వహించారు. ఈ వేడుకకు బాలీవుడ్ తారాలోకమంతా కదిలి రావడంతో ఆయన ఇల్లు తారలతో కళకళలాడింది.

ఈ పార్టీకి కరీనా కపూర్, కాజోల్, కృతి సనన్, సీనియర్ నటీమణులు రేఖ, హేమమాలిని వంటి స్టార్లతో పాటు నేటితరం తారలు అనన్య పాండే, సారాఅలీఖాన్, జాన్వీకపూర్ సోదరి ఖుషీకపూర్, షారుఖ్‌ఖాన్ కుమార్తె సుహానాఖాన్ వంటి వారు హాజరై సందడి చేశారు. వీరితో పాటు కరణ్ జోహార్, ప్రీతి జింటా, జెనీలియా, మలైకా అరోరా, సోనాక్షి సిన్హా, అదితి రావు హైదరి వంటి ఎందరో ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. తారలంతా సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయి, పార్టీకి కొత్త శోభను తీసుకొచ్చారు.

పార్టీలో అంబానీ కుటుంబం.. ప్రత్యేక ఆకర్షణగా నీతా అంబానీ!

అయితే, ఈ పార్టీలో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముకేశ్ అంబానీ అర్ధాంగి నీతా అంబానీ, కోడలు రాధిక మర్చంట్ ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రత్యేక వస్త్రధారణలో వారు అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం ఈ దీపావళి పార్టీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పండుగకు ముందే బీటౌన్‌లో మొదలైన ఈ వేడుకలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

# ఎంటర్‌టైన్‌మెంట్‌కు లోటుండదు


డైరెక్టర్ జైన్స్‌నాని

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'కె- ర్యాంప్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'కె- ర్యాంప్' సినిమాకు జైన్స్‌నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ సినిమాలోని హైలైట్స్ తెలిపారు దర్శకుడు జైన్స్ నాని. 'కె- ర్యాంప్' అనే టైటిల్ ఈ కథకు సరిపోతుందనే పెట్టాం. బూతు పదం అని ఆలోచించలేదు. ఈ చిత్రంలో హీరో క్యారెక్టర్ పేరు కుమార్. కథానుసారం అతని క్యారెక్టర్ ఇబ్బందుల్లో పడుతుంది. ర్యాంప్ అనే మాట మనందరికీ తెలుసు. అలా కథకు, హీరో క్యారెక్టరైజేషన్‌కు సరిపోయేలా 'కె- ర్యాంప్' అని పెట్టాం. ముందు వేరే టైటిల్స్ అనుకున్నా, ఇదే క్యాచీగా ఉంది, త్వరగా ప్రేక్షకుల్లోకి వెళ్తుందని అనిపించింది.'కె- ర్యాంప్' సినిమా ట్రైలర్ చూసి ఒకట్రెండు మాటలు ఇబ్బందిగా ఉన్నాయని అనుకోవద్దు. ఇది పక్కాగా ఫ్యామిలీస్ చూడాల్సిన సినిమా. ఏ సినిమాకైనా ముందు యూత్ ఆడియెన్స్ ను అట్రాక్ట్ చేయాలని ప్రయత్నిస్తాం. ఆ ప్రయత్నంలో భాగంగానే ట్రైలర్ కట్ చేశాం. యూత్ ఆడియెన్స్‌కు నచ్చితే వాళ్లే ఫ్యామిలీ ఆడియెన్స్‌ను తీసుకొస్తారు. 'కె- ర్యాంప్'లో మంచి కథ ఉంది. దాంతో పాటే మూవ్ మెంట్స్ డిజైన్ చేశాం. ఇంటర్వెల్ బ్లాక్ సర్ ప్రైజ్ చేస్తుంది.కేరళలోని ఓ మంచి కాలేజ్ లొకేషన్‌లో ఎక్కువ భాగం షూటింగ్ చేశాం. లక్కీగా మంచి కాలేజ్ దొరికింది. అలాగే కేరళలోని బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో చిత్రీకరణ జరిపాం.మా చిత్రంలో మూడు సాంగ్స్ ఉంటాయి. కథ ఫ్లోను డిస్ట్రబ్ చేయొద్దనే ఎక్కువ పాటలు పెట్టలేదు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలైట్ అవుతుంది.

థియేటర్‌లో బీజీఎంను ఎంజాయ్ చేస్తారు. దీపావళికి మన బాక్సాఫీస్ వద్ద కాంపిటేషన్ ఉంది. అయితే మా టీజర్, ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అన్ని సినిమాలు హిట్ కావాలి. మాది ఇంకొంచెం పెద్ద హిట్ కావాలి. మేము ఫన్ కోసం మా సినిమాకు రమ్మని చెబుతున్నాం. ఆ ఫన్ మాత్రం ఎక్కడా మిస్ కాదు. ఎందుకంటే పోస్ట్ ప్రొడక్షన్ టైమ్ లో ఎన్నోసార్లు మూవీ చూసుకున్నాం కాబట్టి మంచి ఫన్, ఎంటర్ టైన్ మెంట్ గ్యారెంటీ అనే నమ్మకంతో ఉన్నాం. ఫుల్‌గా ఎంజాయ్ చేస్తారు. కామ్నా జెఠ్మలానీ చిన్నగెస్ట్ రోల్ చేశారు. నరేష్‌తో ఆమెకు కాంబినేషన్ సీన్స్ ఉంటాయి. ఈసీన్స్ హిలేరియస్‌గా వచ్చాయి. నాకు ఎనర్జీతో ఉండే ఫన్ మూవీస్ అంటే ఇష్టం. కొన్ని ప్రాజెక్ట్స్‌కు డిస్కషన్స్ జరుగుతున్నాయి. 'కె- ర్యాంప్' రిలీజ్ తర్వాత వాటి వివరాలు వెల్లడిస్తా.

## వేటగాడి చరిత్రలో
# జింకపిల్లలే నేరస్థులు



ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన తాజా చిత్రం 'తక్షకుడు'. ఇందులో లాపతా లేడీస్ ఫేమ్ నితాన్షి గోయెల్ హీరోయిన్ గా నటించింది. ..మిడిల్ క్లాస్ మెలోడీస్‌డైరెక్టర్ వినోద్‌అనంతోజు దర్శకత్వంలో ఈసినిమారూపొందుతోంది. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫర్ సినిమాస్ బ్యానర్స్ పై ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. అయితే ఇప్పుడీసినిమానిడైరెక్టర్ ఓటీటీలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రముఖ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో రిలీజ్ చేసిన అనౌన్స్ మెంట్ పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. త్వరలో నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రాబోతున్న ఆనంద్ దేవరకొండ ఇంటెన్స్ యాక్షన్ మూవీ 'తక్షకుడు'.యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ కోసం చేసిన సినిమా "తక్షకుడు". ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు వినోద్ అనంతోజు ఈ చిత్రాన్ని రూపొందించారు. ఆనంద్ దేవరకొండ, వినోద్ అనంతోజు కాంబోలో వచ్చిన "మిడిల్ క్లాస్ మెలొడీస్ సినిమా ఘనవిజయం సాధించింది. ఈ నేపథ్యంలో "తక్షకుడు" సినిమా మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రాన్ని నాగవంశీ.ఎస్, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. "తక్షకుడు' సినిమాలోని తాన్షీగోయెల్ నాయికగానటిస్తోంది. త్వరలోనే ఈ చిత్రాన్ని స్ట్రీమింగ్ చేస్తున్నట్లు ఈరోజు నెట్ ఫ్లిక్స్ అనౌన్స్‌చేసింది.ఈసందర్భంగారిలీజ్ చేసిన పోస్టర్‌లో వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్థులు.అనే ట్యాగ్ లైన్ ఆకట్టుకుంటోంది. హీరో ఆనంద్ దేవరకొండ చేతిలో తుపాకీ పట్టుకుని ఉండటం, ఒక ఊరు అగ్నికి ఆహుతి అవుతున్నట్లు డిజైన్ చేసిన పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. ఆనంద్ దేవరకొండ కెరీర్ లో ఇదొక డిఫరెంట్ అటెంప్ట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి .

# 6 ఫిలిమ్స్‌కు అత్యధిక వ్యూస్



2024లో విజయ్ సేతుపతి మహారాజా నెట్‌ఫ్లిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వ్యూస్ సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. దుల్కర్ సల్మాన్ లక్కీ బాస్కర్ 14 వారాల పాటు ఇండియన్ టాప్ 10లో కొనసాగింది. పుష్ప 2, అమరన్, లియో, దేవర వంటి దక్షిణాది సినిమాలు గ్లోబల్ టాప్ 10 నాన్‌ఇంగ్లీష్ లిస్ట్‌లో చోటు దక్కించుకోవడంతో, ఈ ప్రాంతం నుండి వచ్చే ఒరిజినల్ కథలకు ఉన్న డిమాండ్ మరింత పెరిగింది .విజయాల తర్వాత, నెట్‌ఫ్లిక్స్ ఇప్పుడు ఆరు కొత్త తమిళ, తెలుగు ఒరిజినల్ సినిమాలు, సిరీస్‌లతో కొత్త మైలు రాయిని చేరుతోంది. నెట్‌ఫ్లిక్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మోనికా శెర్గిల్ మాట్లాడుతూ.,దక్షిణ భారత భాషలలోని కథలను ప్రోత్సహించడానికి మేము చాలా ఉత్సాహంగా ఉన్నాము. మా మొదటి ఒరిజినల్స్ నుండి ఈరోజు వరకూ, ఈ ప్రాంత కథల సమృద్ధి మా ఎదుగుదలకు బలమైంది. ఇప్పుడు, తమిళ, తెలుగు చిత్రసీమల నుండి వస్తున్న కొత్త క్రియేటర్స్ తో కలిసి థ్రిల్లర్లు, కామెడీలు, ఎమోషనల్ డ్రామాలు, క్రాస్‌కల్చరల్ రొమాన్స్‌లతో కొత్త ఫేజ్ ను ప్రారంభిస్తున్నాము. స్టీఫెన్(తమిళం)దర్శకుడు మిథున్ తెరకెక్కించిన ఈ సైకలాజికల్ థ్రిల్లర్‌లో గోమతి శంకర్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఒక సైకియాట్రిస్ట్, తన ముందుకు వచ్చిన ఒక నేరస్థుడిని పరీక్షిస్తుంటుంది. అయితే ఆ కేసు వెనుక ఉన్న రహస్యం ఆమెనే మాయజాలంలోకి లాక్కుంటుంది.సూపర్ సుబ్బు (తెలుగు) దర్శకుడు మల్లిక్ రామ్ దర్శకత్వంలో సందీప్ కిషన్ నటించిన ఈ కామెడీ సిరీస్ లాఫ్ రైడ్ గా వుతుంది. సెక్స్ ఎడ్యుకేషన్ నేర్పమని ఒక గ్రామానికి పంపిన వ్యక్తి, ఆ విషయంలో పూర్తిగా అనర్హుడే అయినా ఎలా హిలేరియస్ పరిస్థితుల్లో పడతాడో చూపిస్తుంది.

# బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కి

## శ్రవణమిశ్రా, అతులు మిశ్రా



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను అఖండ 2: తాండవం బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా బ్రదర్స్ ని పరిచయం చేస్తున్న సెన్సేషనల్ కంపోజర్ తమన్'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్ లో మోస్ట్ అవైటెడ్ హైఆక్టేన్ సీక్వెల్ అఖండ 2: తాండవం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంటప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 టీజర్ భారీ బజ్ క్రియేట్ చేసి అభిమానులను ఉర్రూతలూగించింది.

సెన్సేషనల్ కంపోజర్ తమన్ తాజాగా అఖండ 2 బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రారంభించారు. పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులు సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యంతో ప్రసిద్ధి చెందారు. ఇప్పుడు ఈ ప్రతిభావంతులైన సోదరులు అఖండ 2తో సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు.

# క్యారెక్టర్ ఛాలెంజింగ్‌గా ఉంది


హీరోయిన్ మమిత బైజు

డ్యూడ్ లో చేసిన కురల్ క్యారెక్టర్ చాలెజింగ్ గా అనిపించింది. డ్యూడ్ ఎంటర్‌టైన్‌మెంట్ చాలా కొత్తగా ఉంటుంది. అందరికీ నచ్చే సినిమా ఇది: లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. ప్రేమలుఖి అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మమిత బైజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. ప్రేమలు రిలీజ్ తర్వాత మేకర్స్ నన్ను సంప్రదించారు. ఆ తర్వాత డైరెక్టర్ తో మీటింగ్ జరిగింది. కీర్తి తొలిసారిగా నన్ను సంప్రదించినప్పుడు, కథను చెప్పిన తీరు నాకు బాగా నచ్చింది. కాన్సెప్ట్ కూడా చాలా ఆసక్తికరంగా అనిపించింది.

ఆ కథలో నా పాత్రకు చాలా ప్రాధాన్యం వుంది. కురల్ పాత్రలో చాలా డిఫరెంట్ గా వుంటుంది. ఇప్పటివరకూ అలాంటి పాత్ర చేయలేదు.

కురల్" చాలా హానెస్ట్ క్యారెక్టర్. ఆమె తన భావోద్వేగాల పట్ల నిబద్ధతగా ఉంటుంది, చుట్టూ ఉన్న వారందరితో స్నేహంగా వుంటుంది. ఆమె చాలా సూటిగా మాట్లాడుతుంది. ఆ పాత్ర చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్.

ఈ సినిమాలో కొన్ని ఎమోషనల్ సీన్స్ నాకు సవాలు గా అనిపించాయి. ఆ సీన్స్ కోసం నేను రాత్రంతా డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను. షూట్ సమయంలో వాటి గురించి ఆందోళన లేకుండా సీన్ మీద ఫోకస్ చేశా. నేను ఎప్పుడూ షూట్‌కు ముందు బాగా ప్రిపేర్ అయి ఉండాలని చూసుకుంటాను. అందుకే ఇది నాకు ఒకేసారి సవాలుగా, ఉత్సాహంగా అనిపించింది.

ప్రదీప్ రంగనాథ్ తో నటించడం మంచి ఎక్స్ పీరియన్స్. ఆయన మల్టీ ట్యాలెంటెడ్. సెట్స్ లో చాలా హెల్ప్ ఫుల్ గా వుంటారు.శరత్‌కుమార్ లాంటి సినియర్ యాక్టర్స్ తో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. డైరెక్టర్ కీర్తి ఈ సినిమాని చాలా అద్భుతంగా తీశారు. ఇందులో వుండే ఎమోషన్స్ ఫన్ చాలా యూనిక్ గా వుంటాయి. సాయి అభ్యంకర్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ ఎసెట్. పాటలు మనసుని ఆకట్టుకుంటాయి. నేపధ్య సంగీతం కూడా అద్భుతంగా వుంటుంది.కర్స్ తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. చాలా పాషనేట్ ప్రొడ్యూసర్స్. సినిమాని చాలా గ్రాండ్ గా తీశారు. తప్పకుండా ఈ సినిమా అందరినీ అలరిస్తుంది .

# వచ్చే యేడాదికి 'సూపర్ సుబ్బు'



సందీప్ కిషన్ హీరోగా రూపొందిన కొత్త ప్రాజెక్ట్ సూపర్ సుబ్బు. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ 2026లో స్ట్రీమింగ్ కానుందిదర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ.. ..సూపర్ సుబ్బు" ఆలోచన ఒక అబ్బర్వేషన్ నుంచి పుట్టింది. ఈ రోజుకీ సెక్స్ ఎడ్యుకేషన్ గురించి మనం ఇంకా గుసగుసలలోనే మాట్లాడుతున్నాం. తల్లిదండ్రులు దాన్ని దాటవేస్తారు, పాఠశాలలు విస్మరిస్తాయి, పిల్లలు అపోహలతో పెరుగుతారు. ఆ మౌనాన్ని ఒక కథగా మార్చాలని అనిపించింది. సుబ్రహ్మణ్యం అనే పాత్ర ద్వారా అవగాహనను ఎలా కలుస్తుందో చూపించాలనుకున్నాం. మాఖీపూర్ ప్రజల, అపోహలు, ఆప్యాయత.. ఇవన్నీ మనందరికీ తెలిసిన గ్రామజీవనాన్ని గుర్తు చేస్తాయి.

నటి మిథిలా పాల్కర్ మాట్లాడుతూ,సూపర్ సుబ్బు కామెడీ, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు అన్నీ కలగలసిన కథ. సుబ్బు అనే దురదృష్టపు యువకుడు చిన్న పట్టణ వాస్తవాలతో, కఠినమైన తండ్రితో ఎలా పోరాడతాడో ఈ సిరీస్ చెబుతుంది. అతని ప్రయాణం ఒక గ్రామీణ నేపథ్యానికి చేరుతుంది, అక్కడ అతను అరుదుగా మాట్లాడే ఒక విషయాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. ప్రేమ, ఆకాంక్షతో కూడిన ఈ కథ కొత్తదనం, హాస్యంతో నిండినదిగా ఉంటుంది. పాత్రలు చాలా దగ్గరగా అనిపిస్తాయి, కథ కూడా ఎంతో వైవిధ్యంగా ఉంటుంది. ఇది నేను ఇప్పటివరకు చేసిన ప్రాజెక్టుల కంటే పూర్తిగా భిన్నమైనది.హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ,ఇప్పుడు మనం ఒక అందమైన కథా

14-10Pg5 9_14-10Pg5.qxd 10/13/2025 10:23 PM Page 1



# భారత్‌లో తిష్టకు ఆఫ్రికన్ల కొత్త ఎత్తుగడలు

- నేరాలకు పాల్పడి, కాంట్రాక్టు పెళ్లిళ్లు చేసుకుని జైళ్లకు వెళుతున్న వైనం
- కేసులను కొలిక్కితెచ్చి బలవంతంగా వెనక్కి పంపేందుకు పోలీసుల ప్రయత్నాలు




**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** భారత్‌లో తిష్టవేసేందుకు ఆఫ్రికాదేశాలకు చెందినకొందరునేరగాళ్లు కొత్తఎత్తుగడలు వేస్తున్న తీరు పోలీసులను సైతం షాక్‌కు గురిచేస్తోంది. ఇక్కడ అక్రమంగా ఏళ్లతరబడి వుంటున్న అనేక మంది ఆఫ్రికన్ నేరగాళ్లు ఇందుకోసం చిన్నా చితక నేరాలతో పాటు, ఇతరులతో అనవసరంగా గొడవలు పడి పోలీసు కేసుల్లో అరెస్టయి జైళ్లకు వెళుతుండడంతో పాటు కాంట్రాక్ట్ వివాహాలు చేసుకుని అమ్మాయిలను మోసం చేస్తున్నారు. ఈ కారణాలవల్ల వీసా గడువుముగిసినా కోర్టులో కేసులుండడంవల్ల వీరిని పోలీసులు వెనక్కు పంపలేక పోతున్నారు. ఆఫ్రికా దేశాలలో బతుకు పోరాటం నరకంగా వుండడం వివిధ కారణాల చేత భారత్‌కు వస్తున్న ఆఫ్రికన్లలో అనేక మంది తిరిగి వెళ్లేందుకు మనస్సు అంగీకరించక ఇక్కడే తిష్ట వేస్తున్నట్లు పోలీసులుచెబుతున్నారు.

ఆఫ్రికా దేశాలకు చెందిన వందలాది మంది భారత్‌లో అక్రమంగా వుండడం, వీరిలో 90 శాతంమంది నేరచరిత్ర కలిగి వుండడం పోలీసులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. ఒకప్పుడు నైజీరియాకు చెందిన కొందరు నేరగాళ్లు మాత్రమే భారత్‌లో అక్రమంగా వుండగా ఇప్పుడు ఈ జాబితాలో ఉగాండ, జాంబియా, కెన్యా సహా మరికొన్ని దేశాలకు చెందిన వారు కూడా చేరారు. ఆఫ్రికా దేశాలలో అంతర్గత సంక్షోభ సమస్య అధికంగా వుండగా, తీవ్రమైన కరువు కాటకాలు మరింత కుంగదీస్తోంది. దీంతో పాటు ఉగ్రవాద సమస్య అక్కడి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీనికి తోడు జాతుల సమస్యలతో సాగుతున్న మారణకాండ అక్కడి ప్రజల బతుకులను మరింత దుర్భరంగా మారుస్తోంది. ఈ క్రమంలో భారత్ సహా అనేక దేశాలకు వలస వెళుతున్న ఆఫ్రికన్లు ఆతరువాత అక్కడే వుండేందుకు మక్కువ చూపుతున్నారు. ఇందులో భారత్ వుండేందుకు మరింత ఎక్కువ మంది ఇష్టపడుతున్నారని పోలీసుల గణాంకాలు చెబుతున్నాయి. ఇదంతా ఇలావుంటే ఆఫ్రికన్ల వల్ల భారత్‌లోని అనేక నగరాలలో డ్రగ్స్ కల్చర్ బాగా పెరిగిందని నిఘా వర్గాల పరిశీలనలో తేలింది. ఆఫ్రికా దేశాల నుంచి తక్కువ ధరకు నాణ్యమైన కొకైన్ సహా హెరాయిన్, ఎల్ఎస్‌టి వంటి డ్రగ్స్‌ను భారత్‌కు తెస్తూ ఇక్కడ అధిక ధరలకు అమ్ముతూ అనేక మంది ఆఫ్రికన్లు జల్సా జీవితం గడుపుతు న్నారు. వీరంతా దక్షిణాదినగరాలైన హైదరా బాద్, బెంగళూరు, చెన్నైతో పాటు పశ్చిమాది నగరాలు ముంబాయి. గోవాలలో ఎక్కువగా తిష్ట వేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్, బెంగళూరు, గోవా పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ స్మగ్లర్ల వద్ద కోట్లాది రూపాయల ఆస్తులు వున్నట్లు తేలింది. ఇదంతా డ్రగ్స్ స్మగ్లింగ్ వల్లే వీరు సంపాదించి నట్లు వెల్లడయ్యింది. డ్రగ్స్ కేసుల్లో అరెస్టయిన వారిలో 90శాతం నేరగాళ్లు వీసా గడువు ముగి సినా ఇక్కడే వుండడంతో పాటు మరికొందరు తప్పుడు పత్రాలతో వుంటున్నట్లు తేలింది.

**కేసులను కొలిక్కితెచ్చి బలవంతంగా వెనక్కు పంపేందుకు పోలీసుల ప్రయత్నాలు**

ఇదిలావుండగా నిందితులుగావుంటూ ఏళ్లతరబడి భారత్‌లో అక్రమంగా వుంటున్న ఆఫ్రికన్లను బలవంతంగా వారిదేశాలకు పంపేందుకు కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. వీరిపై వున్న కేసులను వీలైనంత త్వరగా కొలిక్కి తెచ్చేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లుగా తెలిసింది. చిన్నాచితక కేసులను కోర్టులో వీలైనంత త్వరగా పరిష్కరించి ఇందులో నేరగాళ్లుగా వున్న ఆఫ్రికన్లను వారి దేశాలకు బలవంతంగా పంపేందుకు కేంద్రం చేబట్టిన చర్యలు కొంతమేర ఫలితాలు ఇస్తున్నాయి. హైదరాబాద్ సహా పలునగరాలలో అక్రమంగా వుంటున్న వంద మంది వరకు ఆఫ్రికన్ల కేసులను మూడు నెలల క్రితం ఆయా రాష్ట్రాల పోలీసులు ఓ కొలిక్కితెచ్చి వారిని వారి దేశాలకు పంపడం కొసమెరుపు.




# గూగుల్‌కు పోటీగా మ్యాపుల్స్

## యాప్ అద్భుతంగా ఉందన్న కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ప్రపంచవ్యాప్తంగా నావిగేషన్ కోసం విరివిగా ఉపయోగించే గూగుల్ మ్యాప్స్‌కు గట్టి పోటీనిచ్చేలా ఓ స్వదేశీ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మద్దతుగా నిలిచింది. గూగుల్ కన్నా మెరుగైన ఫీచర్లతో భారతదేశంలో తయారైన మ్యాపుల్స్ నావిగేషన్ యాప్ అద్భుతంగా పనిచేస్తోందని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కొనియాడారు. ఈ యాప్‌ను ప్రతి ఒక్కరూ తప్పకుండా వాడాలని ఆయన దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. తాను స్వయంగా మ్యాపుల్స్ యాప్‌ను ఉపయోగిస్తున్న వీడియోను పంచుకున్నారు. ఈ యాప్‌లో ఫ్లైఓవర్లు, ఓవర్‌బ్రిడ్జిలను సులభంగా గుర్తించవచ్చని, అపార్ట్‌మెంట్‌లలో ఉండే దుకాణాల వివరాలు కూడా స్పష్టంగా కనిపిస్తాయని ఆయన వివరించారు. ఇందులో 13 రకాల ప్రత్యేక ఫీచర్లు ఉన్నాయని, ఇవి ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయని తెలిపారు. మంత్రి చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గామారింది. స్వదేశీ యాప్‌కు కేంద్రమంత్రి ప్రచారం కల్పించడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మ్యాపుల్స్ యాప్‌ను మ్యాప్‌మైఇండియా సంస్థ అభివృద్ధి చేసింది. ఈ యాప్‌లో 3డి జంక్షన్ వ్యూ, లైవ్ ట్రాఫిక్ సిగ్నల్ టైమర్లు, భద్రతా హెచ్చరికలు, ప్రాంతీయ భాషల సపోర్ట్‌వంటి అనేక ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. ముఖ్యంగా భారతీయ రోడ్లు, జంక్షన్ల పరిస్థితులకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్లు సంస్థతెలిపింది. మంత్రి ట్వీట్‌కు స్పందించిన మ్యాప్ మై ఇండయా సంస్థ ఆయనకు కృతజ్ఞత తెలిపింది. భారత్‌లో డ్రైవింగ్‌ను మరింత సురక్షితంగా, సులభంగా మార్చడమే తమ లక్ష్యమనిపేర్కొంది. దేశ ప్రజలందరూ స్వదేశీ సాంకేతిక విప్లవంలో భాగస్వాములు కావాలని కోరింది. ఇప్పటి వరకు ఈ యాప్‌ను 3.5 కోట్ల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నట్లు సంస్థ వెల్లడించింది.

# శ్రేసన్ ఫార్మాకు లైసెన్స్ రద్దు

### కోల్డ్‌రిఫ్ దగ్గుమందుతో పలు మరణాలు

### కంపెనీ మూసివేతకు తమిళనాడు సర్కారు ఆదేశాలు

**చెన్నై, అక్టోబరు 13:** 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కోల్డ్ రిఫ్ దగ్గు మందు తయారీ సంస్థ శ్రేసన్ ఫార్మా అనుమతులు రద్దు చేసినట్లు సోమవారం తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. అలాగే కంపెనీ మూసివేతకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. రాష్ట్రంలోని ఇతర ఔషధ తయారీ సంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించినట్లు పేర్కొంది. ఈ దగ్గు మందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. సరైన తయారీ పద్ధతులు అవలంబించడంలేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటికే కంపెనీ యజమాని జి.రంగనాథన్‌ను అరెస్టు చేసింది. అలాగే సోమవారం ఉదయం ఫార్మా సంస్థకు చెందిన పలు ప్రాంగణాల్లో ఇడి తనిఖీలు నిర్వహించింది. దగ్గు మందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ (సిడిఎస్‌సిఒ) గుర్తించినట్లు జాతీయమీడియా కథనాలు పేర్కొన్న సంగతితెలిసిందే. రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నాయి. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్‌లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని తెలిపాయి.

# ట్రేడ్ డీల్‌పై మలివిడత చర్చలు

## నేడో రేపో అమెరికాకు భారత్ బృందం

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మలివిడత చర్చల కోసం భారత్ బృందం త్వరలో వాషింగ్టన్ వెళ్లనుంది. అధికార వర్గాల కథనం ప్రకారం పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడం, ఒప్పందం తొలి దశను ఖరారు చేయడం లక్ష్యంగా మలి విడత చర్చల కోసం భారత ఉన్నతస్థాయి వాణిజ్య ప్రతినిధి బృందం అమెరికా వెళ్లనుంది. అమెరికాతో చర్చలు సానుకూల మార్గంలో సాగుతున్నాయి. ద్వైపాక్షిక ఒప్పందం మొదటి దశ ఈ నెలాఖరు లోపు ముగుస్తుందని రెండు పక్షాలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నాయి. ట్రంప్ సుంకాల విధింపుతో వాణిజ్య ఒప్పందానికి బ్రేకులుపడ్డాయి. అయితే, పరస్పర సుంకాల వల్ల ఇరుదేశాలకు నష్టం వాటిల్లుతున్నందున సాధ్యమైనంత త్వరగా ట్రేడ్ డీల్‌కు రావాలని నిర్ణయించాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉభయదేశాలు ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించాయి. దీనికి సంబంధించి తొలి దశ చర్చలను అక్టోబర్, నవంబర్‌లో పూర్తి చేయాలని షెడ్యూల్ కూడా చేశారు. ఇప్పటి వరకు ఐదు దశల్లో వాణిజ్య చర్చలు సాగాయి. ఇటీవల కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ వాణిజ్య చర్చల కోసం అధికార ప్రతినిధి బృందంతోకలిసి న్యూయార్క్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా ఇరుదేశాలమధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన వివిధ అంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరిపారు. గోయెల్ అమెరికా పర్యటన అంతా సానుకూలంగాసాగింది. ఈ పర్యటనలో పీయూష్ గోయెల్ అమెరికా వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీర్, భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్‌తోనూ సమావేశమై సమాలోచనలు జరిపిన విషయం తెలిసిందే.

## బీహార్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ..

# లాలూ కుటుంబంపై ఢిల్లీ కోర్టు అభియోగాలు



**పాట్నా, అక్టోబర్ 13:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి షాక్ తగిలింది. అవినీతి కేసులో లాలూతో పాటు ఆయన సతీమణి రబ్రీదేవి, కుమారుతు తేజస్వీ యాదవ్‌పై సోమవారం ఢిల్లీ కోర్టు అభియోగాలు మోపింది. ఈ కేసులో వారు విచారణను ఎదుర్కోనున్నారు. లాలూ ప్రసాద్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఐఆర్‌సిటిసి హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులు కేటాయించడంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. మోసం, కుట్ర, అవినీతి నిరోధక చట్టం కింద రౌజ్ అవెన్యూ కోర్టు లాలూ కుటుంబంపై అభియోగాలు నమోదుచేసింది. రైల్వే మంత్రిగా తన పదవిని దుర్వినియోగం చేశారని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. తాము ఏ తప్పూ చేయలేదని లాలూ, తేజస్వి కోర్టుకు వెల్లడించగా అసలు ఇది తప్పుడు కేసు అని రబ్రీదేవి పేర్కొన్నారు. 2004-2009లో లాలూ రైల్వే మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఐఆర్‌సిటిసి హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టుల కేటాయింపులో అవినీతి జరిగిందనేది ఆరోపణ. ఆ కాంట్రాక్టులను సుజాత హోటల్‌కు అప్పగించారు. ఆ ఒప్పందానికి బదులుగా లాలూయాదవ్ ఒక బినామీ కంపెనీ ద్వారా ఖరీదైన ప్రాంతంలో మూడు ఎకరాల భూమిని పొందారని సిబిఐ పేర్కొంది. ఈ వ్యవహారంలో 2017లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

నిందితులపై అభియోగాలు మోపేందుకు తగిన సమాచారం ఉందని కోర్టులకు వెల్లడించింది. ఆ వాదనను లాలూ న్యాయవాది తోసిపుచ్చారు. ఇదిలా ఉంటే వచ్చే నెల బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్డీయే, లాలూ పార్టీ ఆర్జెడి నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్‌అధికారం కోసం హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ప్రత్యర్థులు తమ ప్రచారంలో ఈ కేసును ఎత్తి చూపే అవకాశం ఏర్పడింది. బీహార్‌లో అసెంబ్లీ స్థానాలకు నవంబరు 6,11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి.

# రాజకీయ అంశాలు కోర్టులకెందుకు?

## రాహుల్ వ్యాఖ్యలపై దాఖలైన పిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్'అనే నినాదంతో 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బిజెపి, ఎన్నికల సంఘంపైన 'ఓటు చోరీ' వ్యాఖ్యలు చేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ రాజకీయ అంశాలకు కోర్టులోను వేదిక చేసుకోవద్దు. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. బిజెపి, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధాన మంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని, బీహార్‌లో మాత్రం బిజెపి, ఇసిని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు బిజెపి నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు గని ఎక్కడో తెలుసా?

**వాషింగ్టన్, అక్టోబరు 13:** బంగారం.. ఈపేరు వింటేనే చాలా మందిలో వైబ్రేషన్లు వస్తాయి. కారణమేమంటే దానిపై వారికి ఉంటే మక్కువ. ముఖ్యంగా మహిళలు బంగారం పేరు వినగానే అటెన్షన్ అవుతుంటారు. పసిడి కొనేందుకు ఎంతో ఆసక్తి చూపిస్తుంటారు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం బంగారం ధర సామాన్యులకు అందనంత దూరంలో ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1.25 లక్షలు దాటింది. కేవలం ఈ ఒక్క సంవత్సరంలోనే దాదాపు 50 శాతం ధర పెరిగింది. ఇదే సమయంలో కొందరికి విచిత్రమైన ప్రశ్నలు వస్తున్నాయి. అలాంటి వాటిల్లో ప్రపంచంలో అత్యధిక బంగారం ఎక్కడ ఉంది? ఏ దేశంలో ఎక్కువ ఉత్పత్తి అవుతుంది? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆ దేశం ఏమిటి? అక్కడ యేడానికి ఎంత బంగారాన్ని వెలికితీస్తారో తెలిస్తే నిజంగా ఆశ్చర్యపోతారు. మరి ఆ వివరాలిలా ఉన్నాయి.



ప్రపంచంలో అతిపెద్ద బంగారు గని పేరు నెవాడా గోల్డ్‌మైన్. ఇది అమెరికాలోని నెవాడా రాష్ట్రంలో ఉంది. ఈ గనిలో యేటా టన్నుల కొద్దీ గోల్డ్‌ను వెలికితీస్తుంటారు. భూమిపైనే అతిపెద్ద బంగారు గనిగా ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. ఈ బంగారు గనిని బారిక్ గోల్డ్, న్యూమెంట్ కార్పొరేషన్ అనే సంస్థలు కలిపి నడుపుతున్నాయి. ఈ గనిలో యేటా సుమారు వంద టన్నులు అంటే లక్షకిలోల గోల్డ్‌ను బయటకు తీస్తున్నారు. ప్రస్తుతం భూమిపై వినియోగంలో ఉన్న అతిపెద్ద బంగారు గని ఇదేనని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అగ్రరాజ్యమైన అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఈ బంగారు గని ఒక అక్షయపాత్రలా ఉపయోగపడుతుంది. ప్రస్తుతానికి ప్రపంచంలో ఎక్కువ బంగారం నిల్వలు ఉన్న దేశం కూడా యుఎస్ కావడం గమనార్హం. అంతలా అమెరికా బంగారాన్ని రిజర్వ్ చేయడానికి ఈ గని కూడా ఒక కారణమని అక్కడి మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే మన దేశంలో కూడా బంగారు గనులు ఉన్నాయి. అయితే వాటి నుంచి లభించే బంగారం చాలా తక్కువ. ఇక్కడ బంగారు ఉత్పత్తికి అయ్యే ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి బంగారం ఇతర దేశాల నుంచే ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాం.

# ఆట గెలిపించి.. అసువులు బాసి!

## క్రికెట్ మైదానంలో ఆడుతూనే ప్రాణాలు వదిలిన బౌలర్


**లక్నో, అక్టోబరు 13:** ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాలో ఓ క్రికెట్ ఆటగాడు మైదానంలోనే మృతి చెందాడు. స్థానికంగా జరిగిన ఓ టోర్నమెంట్‌లో అద్భుతంగా బౌలింగ్‌చేసి తన జట్టును గెలిపించాడు కానీ.. జీవిత పోరాటంలో మాత్రం ఓడిపోయాడు. చివరి బంతి వేసిన తర్వాత ఆ బౌలర్ అకస్మాత్తుగా మరణించాడు. ఈ ఘటనతో అందరూ షాక్‌అయ్యారు. ఇందుకు సంబంధించిన విడియోఒకటి వైరల్‌అయింది. మొరాదాబాద్‌లోని బిలారి బ్లాక్‌లో ఉత్తరప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఓ టోర్నమెంట్‌ను నిర్వహించింది. బిలారిలోని చక్కెర మిల్లు మైదానంలో ఆదివారం మొరాదాబాద్, సంభాల్ జట్లు తలపడ్డాయి. మొరాబాద్ మొదటబ్యాటింగ్ చేసింది. ఛేదనలో సంభాల్ విజయానికి చివరి నాలుగు బంతుల్లో 14 పరుగులు అవసరం అయ్యాయి. మొరాదాబాద్ ఫాస్ట్ బౌలర్ అహ్మద్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో.. సంభాల్ జట్టు 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. చివరి బంతి పడగానే మొరాదాబాద్ ప్లేయర్లు సంబరాల్లో మునిగిపోయారు అహ్మద్ మాత్రం తీవ్ర అస్వస్థతతో మైదానంలో కుప్పకూలాడు.

అహ్మద్‌ఖాన్ శ్వాసతీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది పడ్డాడు. భయాందోళనకు గురైన మొరాదాబాద్ ఆటగాళ్లు వెంటనే చికిత్స అందించారు. అక్కడే ఉన్న వైద్యుడు మైదానంలో అతడికి సిపిఆర్ చేశాడు. దాంతో అహ్మద్ కాస్త కుదుటపడ్డాడు. ఆ తర్వాత అతన్ని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

ఆస్పత్రిలో వైద్యుడు పరిశీలిం చగా.. అహ్మద్ అప్పటికే మృతి చెందాడు. ఈ ఘటనలో మ్యాచ్ గెలిచిన ఆనందం శోకసం ద్రంగా మారింది. అహ్మద్ స్థానిక మొరాదాబాద్ జట్టుకు సీనియర్ బౌలర్ అని, చాలా యేళ్లుగా క్రికెట్‌లో చురుగ్గా పాల్గొంటున్నాడని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.

# సరిహద్దుల్లో భద్రత మరింత పెంపు

## కీలక మార్గాల మూసివేత



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఉగ్ర చొరబాట్ల కట్టడికి భారత సైన్యం కీలక చర్యలు తీసుకొనేందుకు సిద్ధమైంది. శీతాకాలం రాబోతున్న నేపథ్యంలో పాకిస్తాన్ సరిహద్దుల్లోని నియంత్రణ రేఖ వెంబడి భద్రతను మరింత పెంచుతోంది. ఇందులో భాగంగా కీలక మార్గాలు మూసివేసింది. అదనపు బలగాలను మొహరించినట్లు తెలుస్తోంది. పహల్గాం దాడిని దృష్టిలో పెట్టుకుని సరిహద్దుల్లోని భద్రతను పునరుద్ధరిస్తోంది. ఈ మేరకు విశ్వసనీన వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనం వెల్లడించింది. సాధారణంగా కశ్మీర్ లోయలో శీతాకాల సమయంలో మంచు దట్టంగా కురుస్తుంది. ఆ సమయంలో కీలక మార్గాల్లో భద్రత పర్యవేక్షణ కష్టంగా మారుతుంది. ఎత్తైన ప్రాంతాల్లో నిఘాకు సవాళ్లు ఎదురవుతాయి. దీన్ని అవకాశంగా తీసుకుని చలికాలానికి ముందు ఉగ్ర చొరబాట్ల ఘటనలు పెరుగుతాయి. వీటిని నియంత్రించేందుకే సరిహద్దుల్లో ఆర్మీ భద్రతను కట్టుదిట్టం చేస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కంచెను కట్టుదిట్టం చేయడంతో పాటు ఈ ప్రాంతంలో అదనపు దళాలను మోహరిస్తోంది. ఇక సరిహద్దులను ఆనుకుని ఉండే కొన్ని కీలక మార్గాలను మూసివేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, థర్మల్ ఇమేజర్లు, అధునాతన కెమెరాలు, చిన్న చిన్న డ్రోన్లతో చొరబాటు యత్నాలను తిప్పికొడుతున్నట్లు ఆర్మీ విశ్వసీన వర్గాలు వెల్లడించాయి. గతంలో ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి రద్దీ ప్రాంతాలకు దూరంగా ఒక రహస్యప్రాంతంలో దాక్కొన్న సందర్భాలున్నాయి. కానీ, ఇటీవల ఉగ్రవాదులు తమ పంథా మారుస్తున్నారు. రద్దీ ప్రదేశాలకు దగ్గరగా రెండు,మూడు రహస్య ప్రాంతాల్లో నక్కి తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. ఇక, భద్రతా సిబ్బంది నిఘా నుంచి తప్పించుకునేందుకు సామాన్య పౌరులవలే స్థానిక మొబైల్ నెట్‌వర్క్‌నువాడి కమ్యూనికేషన్ చేసుకుంటున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. దీంతో దేశంలోకి చొరబడిన తర్వాత వారిని పట్టుకోవడం సమస్యగా మారుతోంది. అందుకే వీరు దేశంలోకి రాకుండా చొరబాట్లను అడ్డుకుని సరిహద్దుల వద్దే పట్టుకోవాలని ఆర్మీ భావిస్తోంది.

# సంక్షిప్తంగా..

## కరూర్ తొక్కిసలాటపై సిబిఐ దర్యాప్తు: సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** కరూర్ తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించింది. సిబిఐ దర్యాప్తు పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి ఆధ్వర్యంలో ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసింది. గత నెల 27న టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టివికె పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సిట్ దర్యాప్తును దేశ అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. తమ పార్టీ పట్ల సిట్ పక్షపాతంతో వ్యవహరిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. 41 మంది మృతి చెందిన తొక్కిసలాట ఘటన దేశాన్ని కదిలించిందని పేర్కొంది. ఈ మేరకు సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. నిస్సందేహంగా.. న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు అని వ్యాఖ్యానించింది.

## పదవి నుంచి తప్పకుంటా: కేంద్రమంత్రి సురేష్ గోపి



**తిరువనంతపురం, అక్టోబరు 13:** మళ్లీ యాక్టింగ్ వైపు మళ్లే యోచనలో ఉన్నట్లు కేంద్రమంత్రి, బిజెపి ఎంపి సురేశ్ గోపి తెలిపారు. కేరళలోని కన్నూర్‌లో రాజ్యసభ ఎంపి సదానందన్ మాస్టర్ అధికారిక కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన ఆదాయం బాగా తగ్గిపోయిందని అన్నారు. దాదాపుగా నిలిచిపోయిందని అన్నారు. ఆదాయంకోసం మళ్లీ నటనపై దృష్టి పెట్టాలని అనుకుంటున్నట్లు తెలిపారు. తన స్థానంలో రాజ్యసభ ఎంపి సదానందన్‌ను నియమించాలని కూడా ప్రతిపాదించానని ఆయన అన్నారు. పార్టీలోతానే అత్యంత పిన్నవయస్కుడినని తెలిపారు. 2008లో పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు చెప్పారు. ప్రజలు ఎన్నుకున్నతనను కేంద్రమంత్రిని చేయాలని పార్టీ భావించినట్లు తెలిపారు. మలయాళం సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడైన సురేశ్ గోపి త్రిసూర్ నియోజకవర్గం నుంచి బిజెపితరఫున పోటీచేసి ఎంపిగాఎన్నికయ్యారు. రాష్ట్రంలో తొలి బిజెపిఎంపిగా రికార్డు సృష్టించారు.

## పుణేలో చిరుత దాడి: చిన్నారి మృతి

**ముంబయి, అక్టోబరు13:** పొలంలో పనిచేస్తున్న అయిదేళ్ల చిన్నారిపై చిరుత పులి దాడి చేసిన ఘటన మహారాష్ట్రలోని పుణెలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పింపార్ఖేడ్ గ్రామంలో తమ ఇంటి సమీంపలోని పొలంలో పనిచేస్తున్న తాతకు మంచినీళ్లు ఇవ్వడానికి శివన్యశైలేష్ బొంబే అనే అయిదేళ్ల చిన్నారి వెళ్లింది. ఆ సమయంలో అక్కడే నక్కి ఉన్న చిరుతపులి ఒక్కసారిగా చిన్నారిపై దాడి చేసి పొలాల్లోకి ఈడ్చుకుపోయింది. అక్కడే పనిచేస్తున్న వ్యక్తుల అది గమనించి కర్రలతో చిరుతను తరమడంతో కొద్ది దూరంలో చిన్నారిని వదిలి వెళ్లిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే చిన్నారి మెడకు తీవ్ర గాయాలవడంతో ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. చిరుతపులిని గుర్తించేందుకు కెమెరా ట్రాప్‌లను, థర్మల్ డ్రోన్‌లను ఉపయోగించామని, 10 బోన్లు ఏర్పాటు చేశామని ఫారెస్ట్ డివిజన్ అధికారి పేర్కొన్నారు. సోమవారం చిరుత బోనుకు చిక్కిందని అటవీశాఖ అధికారులుపేర్కొన్నారు.

## పాకిస్థాన్‌లో ఆందోళనల అగ్గి

**ఇస్లామాబాద్, అక్టోబరు 13:** గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ (టిఎల్‌పి) కార్యకర్తలు చేస్తోన్న ఆందోళనలతో పాకిస్థాన్ భగ్గుమంటోంది. గత వారం మొదలైన ఉద్రిక్తతలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. దాంతో ఒక అధికారి సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో లాహోర్‌లో రోజువారీ కార్యకలాపాలు నిలిచిపోయాయి. గాజా యుద్ధం ముగింపుపై పాలస్తీనా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే.. పాక్ హింసాత్మకంగా మారడం గమనార్హం. ట్రంప్ శాంతి ప్రణాళిక ప్రకటించిన తర్వాత ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీ ముట్టడికి ప్లాన్ చేసింది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు చేస్తోన్న ప్రయత్నాలు హింసాత్మకంగా మారుతున్నాయి.

14-10pg6exHMNWJQE 10_14-10pg6exHMNWJQE.qxd 10/14/2025 12:05 AM Page 1



# కడపలో విషాదం - ఒకే కుటుంబంలో నలుగురు మృతి

### - భార్య భర్తలతో పాటు యేడాది చిన్నారి మృతి - వారి మరణవార్త విని నాయనమ్మ మృతి

**కడప క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్త:** కడప నగరంలోని శంకరాపురానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారు కొన్ని గంటల కాలవ్యధిలోనే నలుగురు నిండు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఇద్దరు భార్యభర్తలు, వారికి చెందిన పసి కందుతో పాటు మృతుని నాయనమ్మ గుండెపోటుతో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. కుటఉుంబ సభ్యులలో వృద్దురాలి మనవడు, మనవరాలు, మునిమనవడితో సహా కడప రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కడప నగరంలోని శంకరాపురంలో శ్రీరాములు(27), అతని భార్య వెంకట సుబ్బమ్మలు వృద్ధ దంపతులు. వీరి కుమారుడు రామకృష్ణ, పద్మావతిలకు రవలి, శ్రీరాములు అనే ఇద్దరు సంతానం ఉన్నారు. శ్రీరాములుకు మూడేళ్ల క్రితం నగరానికి చెందిన శిరీషతో వివాహం జరిగింది. వీరికి రుత్విక్(1) కుమారుడు ఉన్నాడు. శ్రీరాములుస్థానిక చెన్నూరు బస్టాండు సమీపంలోని ఓ వైద్యురాలి వద్ద ఫార్మశీ విభాగంలో విధులు చేసఉ్తన్నాడు. ఎప్పటిలాగే ఆదివారం రాత్రి 9.30 గంటల సమయంలో విధులు ముగించుకొచ్చాడు. ఆ సమయంలో మద్యం సేవించి శ్రీరాములు ఇంటికి వచ్చాడు. దీంతో కుటుంబ సభ్యులు శ్రీరాములును మందలించారు. దీంతో ఆయన ఆయన కుటుంబంతో ఆటోలో బయటకు వెళ్లాడు. అదే వీదిలో చివరలోని స్నేహితుడు పలకరించగా రైల్వేస్టేషన్‌కు వెళ్తున్నామన్నాడు. సదరు వ్యక్తి ఆ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న వెంకట సుబ్బమ్మ ఆకస్మిక మృతి చెందింది. వైద్యులను పిలిపించి పరిశీలించగా మృతి చెందినట్లు తెలుస్తోంది. శ్రీరాములు(23), శిరీష(21), రుత్విక్‌లు రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. రైల్వే స్టేషన్ నుంచి కమలాపురం వైపు నడుచుకుంటూ రైల్వే ట్రాక్‌పై గూడ్సు రైలు రాగానే పట్టాలపై పడుకొని మూకుమ్మడిగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో ముగ్గురు మృతి చెందడం విషాధం నింపింది. ఒకే కుటుంబంలో 4 మరణాలు గంటల వ్యవధిలో జరగడంతో శంకరాపురంలో విషాధచాయలు అలుము కున్నాయి. సమాచారం తెలుసుకున్న బంధు వులు ఘటనా స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు.

కడప రైల్వే ఇన్‌స్పె క్టర్ సుధాకర్‌రెడ్డి తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తర లించారు. ఆత్మహత్యకు గల కారణాలను లోతు గా దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. కేవలం మద్యం సేవించి రోజూ ఇంటికి వస్తున్నాడన్న కారణంగా చోటు చేస ుకున్న మనస్పర్థలతో ఆ కుటుంబం మృతి చెంద దంతో ఒక్కసారిగా కుటుంబం చిన్నాభిన్నం అయింది.



# అమ్మాయి ఆత్మస్థైర్యంతో ఎదిగేలా చూసే బాధ్యత తల్లిదండ్రులదే

### - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మాయిల్లో ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ, ఎదిగే శక్తిని పెంపొందించే బాధ్యత తల్లిదండ్రులదేనని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. ఈ మేరకు డాక్టర్ రాయపాటి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిల చదువు, ఉద్యోగ అవకాశాలను ప్రోత్సహించాలన్నారు. ఆర్థిక అవగాహన ఉండాలని, ఆర్థిక స్వేచ్ఛ కలిగిన అమ్మాయిలు తమ జీవితాన్ని స్వయంగా నిర్ణయించుకునే శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పొందు తారని రాయపాటి శైలజ చెప్పారు. తల్లిదండ్రుల ఆదర్శాలు, ఆశయాలు నిలబెట్టే ఆడపిల్లనూ వారసురాలిగా సమాజం గుర్తించాలని ఆమె కోరారు. బాలికలకు చదువు అవసరంతో పాటు వారు ఎదిగిన తర్వాత ఆర్థిక స్వేచ్ఛ ఉండా లన్నారు. ఇంటిలో ఆడపిల్లలతో తల్లిదండ్రులు కేటాయించే సమయం పెరగాలని, వారి ఆలోచనలను ఎప్పటికప్పుడు పంచుకున్నప్పుడే మూడో వ్యక్తుల ప్రమేయం తగ్గుతుందనేది అందరూ తెలుసుకోవాలన్నారు. శారీరక, మానసి కంగా ధృఢంగా ఉన్నప్పుడే మహిళ అన్ని రంగాలలో ఎదగగలదని చెప్పారు. అమ్మాయిలు ఇళ్ళల్లో చిన్నచిన్న విషయాలకు కాకుండా తమ రక్షణకు, ఎదుగుదలకు మొండితనం చూప దంలో తప్పేమీలేదన్నారు. నేటి సమాజంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆన్లైన్ పరిచయాల పట్ల బాలికలు స్వయం నియంత్రణతో మెలగాలన్నారు. సోషల్ మీడియా ఎంత అవసరమో అంతే వాడు కోవాలని, శృతిమించితే సమస్యలు వస్తాయని రాయపాటి శైలజ హెచ్చరించారు. బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడే వారి చర్యలకు భయపడి మానసిక వత్తిడికి గురికాకుండా తల్లిదండ్రుల సహకారం కోరాలని ఆమె పిలుపునిచ్చారు.

# భక్తులకు సంతృప్తికర దర్శనమే లక్ష్యం: ఇఒ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 13, ప్రభాతవార్త** దుర్గమ్మవారిని దర్శించుకోటానికి వచ్చే ప్రతి భక్తుడు సంతృప్తికరంగా దర్శనం చేసుకునేలా ప్రతి ఉద్యోగి చర్యలు తీసుకోవాలని ఇఒ వికె శీనా నాయక్ అన్నారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో సిబ్బంది శ్రద్ధ, పనితీరు ప్రతిఒక్కరు గమనించారని, ఇదే విధంగారాబోయే కార్తీకమాసం, భవానీ దీక్షల కు సంబంధించిన ఏర్పాట్లపై అందరూ దృష్టిసారించి భక్తులకు సేవలందించాలన్నారు. ధర్మకర్తలమండలి దేవస్థానం యంత్రాంగం అంతా కలిసి కట్టుగా భక్తులకు మరింత సేవలందించాలన్నారు. ఈ సందర్భంగా 66 అంశాలపై చర్చించి గడువులోగా పనులు పూర్తి చేయాలని ఇఒ అన్నారు. కార్యక్రమంలో ఇఇ రాంబాబు, అసిస్టెంట్ కమీషనర్ రంగారావు, ఎఇఒలు చంద్రశేఖర్, రమేష్‌బాబు, సుధారాణి, గంగాధర్, తిరుమలేశ్వరరావు, శ్రీనివాస్, వైదిక కమిటీసభ్యులు ఆంజనేయ ఘనాపాఠి, శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. - దుర్గమ్మవారి సేవలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు : దుర్గమ్మ సోమవారం రాష్ట్ర సమాచార పౌర



సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ



సమాచార పౌరసంబంధాల సంచాలకులువిశ్వ నాథన్‌కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

తుమ్మల చంద్రశేఖర్‌రావు కుటుంబం పేరిట రు.1,01,116 ల విరాళాని ్న సోమవారం అందిం చారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందిం చారు. వేదాశీర్వచనాలు పలికారు.

# వర్తమాన సమస్యలకు ప్రతిబింబంగా కవిత్వం

### - కలువల కొలను ఆవిష్కరణ సభలో వక్తలు

**విజయంవాడ,అక్టోబరం 13,ప్రభాత వార్తప్రతి నిధి:** ఎంతో విలువైన సమాచారాన్ని మనకు అందించగల కళలు, సాహిత్యం పట్ల నేటియువతరం ఆశక్తి చూపకపోవడం ప్రమాద సంకేతం అని సుప్రసిద్ధ కవి, నవలా రచయిత సాగర్ శ్రీరామకవచం అన్నారు. ఎక్స్ రే.. సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో ..విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ హాల్.. లో ప్రముఖ కవి కారంచేటి విజయ కుమార్(తెనాలి) రచించిన ..కలువల కొలను.. కవితా సంపుటి ఆవిష్కరణ జరిగింది. పుస్తక ఆవిష్కరణ చేసిన శ్రీరామకవచం ప్రసంగం కొనసాగిస్తూ స్థితప్రజ్ఞతా వాచకం కలువల కొలను కవితా సంపుటి అంటూ మంచి సాహిత్య అధ్యయనం మనిషిని ఉన్నతునిగా తీర్చిదిద్దుతుంది, వీరు ఈ కవితా సంపుటి ద్వారా సమకాలీన సమస్యలను ప్రతిబింబింప చేసారు అని అభినందించారు. సభకు ముఖ్య అతిధిగా జిఆర్కె పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు ప్రసంగిస్తూ ప్రజల్ని చైతన్యపరచి అభ్యుదయ పథంలో నడిపేదే కవిత్వం అన్నారు. నేటి యువత సేల్ ఫోన్లకు అంకితమై విలువైన భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు అని నారాయణ రావు అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు గ్రంథాన్ని సమీక్షి స్తూ విజయ కుమార్ కవిత్వం సరళమైన భాషలో అందరికి అర్థమయ్యేలా ఉందని ప్రశంసించారు. నేటి పరిస్థితులపై సరైన అవగాహనతో విజయకుమార్ రచన ..కలువల కొలను.. సాగుతుందని సాంబశివరావు అన్నారు. ..ఎక్స్ రే.. ఉపాధ్యక్షులు కందికొండ రవికిరణ్ సభాధ్యక్షుడుగా మాట్లాడతూ తమ సంస్థ లో కవిత్వ రచనలో అక్షరాలు దిద్ది నేడు గ్రంధ రచయిత స్థాయికి ఎదగిన విజయకుమార్ కృషి అభినందనీయం అన్నారు. గ్రంధ రచయిత కారంచేటి విజయకుమార్ కు సత్కారం జరిగింది. విజయకుమార్ గ్రంధ రచన నేపథ్యాన్ని వివరించి, తనను ప్రోత్సహించిన అందరికి ధన్యవాదములు తెలిపారు. తొలుత సంస్థ కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్య స్వాగతం పలికి, చివరగా వందన సమర్పణ చేసారు. సంస్థ సభ్యులు గోపు రాము, డాక్టరు బి వసంత కుమార్, పొత్తూరి సీతారామారావు, గుర్రం ఏడుకొండలు, సామినేని శైలజ, విమలావతి, హారిక, వేణుగోపాల్ కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు. పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.



కలువల కొలను కవితా సంపుటి ఆవిష్కరణ దృశ్యం

# నాణ్యతతో కూడిన నిరంతర విద్యుత్

### - సోలార్ ఎనర్జీ పై ప్రత్యేక దృష్టి

### - ఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్

**తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** నాణ్యత కూడిన నిరంతర విద్యుత్తును, సోలార్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు నూతన ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ వెల్లడించారు. సోమవారం ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొట్టమొదటగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడంతో పాటు ఉద్యోగులు, సబ్ స్టేషన్లు, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం సైనికుల పనిచేయనున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా విద్యుత్ అవసరమైన చోట స్టేజీలు మార్చుకుంటూ ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. విద్యుత్తు శాఖలోని అన్ని విభాగాలను ఒక్క త్రాటిపై నడిపి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భవిష్యత్తు తరాలకు బాసటగా నిలుస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల, డిస్కం సూచనలను సలహాలను నిరంతరం ఎప్పటికప్పుడు వినియోగదారులకు ఉద్యోగులకు తెలియజేస్తూ వారిలో అవగాహన పెంచడంతోపాటు విద్యుత్ శాఖ పనితీరును మెరుగు పరచడం జరుగుతుందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిలో నియమించిన సీఎం చంద్రబాబుకి, విద్యుత్ శాఖ మంత్రికి, డిప్యూటీ సీఎం పవన్‌కు, మంత్రి లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెడ్ క్రాస్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన వై డి రామారావు



**విజయవాడ, అక్టోబరు 13,ప్రభాత వార్తప్రతినిధి:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ చైర్మన్ వై.డి. రామారావు ఈరోజు రెడ్ క్రాస్ జాతీయ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో దక్షి ణ భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తు ఎన్నికయ్యారు. భారత ప్రభుత్వ ఆరోగ్య,. కుటుంబ సంక్షేమ శాఖ కేంద్రమంత్రి జె.పి. నడ్డా అధ్యక్షతన ఈ జాతీయ మేనేజింగ్ కమిటీ పనిచేస్తుంది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లోని 28 రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాల శాఖల నుండి రెండు సంవత్సరాల పదవీకాలానికి పన్నెండు రాష్ట్రాల సభ్యులు ఎన్నికయ్యారు. కాకినాడ జిల్లా శాఖ ఛైర్మన్‌గా, ఆయన అనేక మానవతా మరియు సమాజ సేవా ప్రాజెక్టులకు నాయకత్వం వహించారు, ఈ ప్రాంతంలో రెడ్ క్రాస్ ఉద్యమాన్ని గణనీయంగా బలోపేతం చేశారు. రెడ్ క్రాస్‌కు ఆయన చేసిన అత్యుత్తమ కృషికి గుర్తింపుగా, ఆయనకు 2018-19 సంవత్సరానికి రాష్ట్రపతి బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. జాతీయ మేనేజింగ్ బాడీలోకి ఆయన చేరిక దక్షిణ భారతదేశం అంతటా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో రెడ్ క్రాస్ సేవా ప్రాజెక్టుల పరిధి మరియు ప్రభావాన్ని మరింత పెంచుతుంది.

# నెల్లూరు నగర శివార్లలో రోడ్డు ప్రమాదం

### - ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు


**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నెల్లూరు నగర శివార్లలోని ప్రశాంతి నగర్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. కోవూరు పట్టణ పరిధిలోని ఇంద్రలోక్ అవెన్యూలో షేక్ మస్తాన్ వలి డ్రై క్లీనర్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. నగరంలోని ప్రముఖ హాస్పిటళ్లు, హోటళ్లలోని దుప్పట్లు, బెడ్ షీట్లు ఇతర దుస్తులను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకొని శుభ్రపరచి తిరిగి అందజేస్తుంటారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం మస్తాన్ వలీ కుమారుడు షేక్ మన్సూర్ (28), తమ వద్ద వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తున్న విడవలూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి (49), తమ వద్ద పనిచేసే అనిల్, షమీమ్, అన్సార్ అనే వారిని వెంటబెట్టుకుని శుభ్రం చేసిన దుస్తులను తమ వాహనంలో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు బయలుదేరారు.

ఈ క్రమంలో జాతీయ రహదారిపై పెన్నా వంతెన దాటగానే మూడవ మైలుకు వెళ్లే సర్కిల్ సర్కిల్ వద్ద వెనుక నుండి వస్తున్న లారీ వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. దీంతో వీరి వాహన ముందు ఉన్న మరో లారీని వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న సురేష్ రెడ్డి, అతని పక్కన సీటులో కూర్చున్న మన్సూర్‌లు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. వాహనం ట్రక్కులో కూర్చున్న అన్సార్, షమీమ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన సమాచారం అందుకున్న నార్త్ ట్రాఫిక్ ఎస్ఐ బలరామిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని శతకాత్రులను అంబులెన్స్ ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం వలన జాతీయ రహదారిపై స్తంభించిపోయిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# రైతుకు కనీస మద్దతు ధర అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### - కేంద్ర ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, ఎంపి లావు శ్రీ కృష్ణ దేవరాయలు

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో భారత ప్రభుత్వం ద్వారా 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. నగరంలోని పటమట యనమల కుదురు రోడ్డులోని భారత ఆహార సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లావు శ్రీ కృష్ణ దేవరాయలు పాత్రికేయులతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష ్యమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతుకు అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ఏడాది ఖరీఫ్ లో 15.92 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థ ద్వారా కొనుగోలు చేసామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఎఫ్ సీఐ నుంచి పంజాబ్ రాష్ట్రం తర్వాత 14 లక్షల టన్నుల బియ్యాన్ని 10 బ్రోకెన్ తో సేకరించడానికి అనుమతి ఉన్న రెండవ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ధాన్యం కొనుగోలు పెంచాలని కోరటం జరిగిందని, దానికి అనుగుణంగా కేంద్ర ప్రభ ుత్వం లక్ష్యాన్ని పెంచిందన్నారు. గత రబీ సీజ్ లో 9.93 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది రబీలో కొనుగోలు లక్ష్యాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయని దాంతో పంట గిగుబడి మరింత పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడు జిల్లాల్లో గిడ్డంగుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే కొత్త వాటిని భారత ఆహార సంస్థ నిర్మించేందుకు తమ సంసిద్ధతను తెలియజేసిందన్నారు. భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో సోలార్ విద్యుత్ కు 45 మెగా వాట్స్ ఉత్పత్తి సామర్థం కలిగిన ప్లానెల్స్ పెట్టుకోగల అవకాశం కలిగి ఉందని వివరించారు. పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ: భారత ఆహార సంస్థ ద్వారా ప్రతి నెలా 1.54 లక్షల మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ అవుతుందన్నారు.




ఫోర్టిఫైడ్ రైస్ ను రాష్ట్రంలో 24.47 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం క్రింద, మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 55,746 అంగన్వాడీ కేంద్రాలకు ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తొలుత నిర్వహించిన సమీక్షా సమావేశంలో భారత ఆహార సంస్థ కొనుగోలు, నిల్వ, పంపిణీ కార్యకలాపాలపై కమిటీ సభ్యులు, అధికారులతో చైర్మన్ చర్చించారు. రైతులకు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర (లీలీశి) ప్రయోజనం కల్పించేలా, ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రయోజనం చేకూర్చే విధంగాను సమీక్షి ంచారు. సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, భారత ఆహార సంస్థ ఏపీ రీజనల్ జనరల్ మేనేజర్ విజయ కుమార్ యాదవ్, సివిల్ సప్లైస్ అధికారులు, భారత ఆహార సంస్థ అధికారులు, భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులు, తదితరలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అనుచరుడు మృతి

**బిట్రగుంట (నెల్లూరు), అక్టోబర్ 13, ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు క్రాస్ రోడ్ సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధనరెడ్డి ముఖ్య అనుచరుడు పాలవెల్లి. పద్మనాభరెడ్డి (59) మృతిచెందారు. కావలి నార్త్ జనతాపేటకు చెందిన పద్మనాభరెడ్డి తమ నేత విష్ణువర్ధనరెడ్డి అల్లూరుకు వచ్చి ఉన్నాడని తెలుసుకొని ఆయనను కలిసేందుకు మోటార్సైకిల్ పైన కావలి నుండి బయలుదేరి మార్గమధ్యంలో పెట్రోల్ పట్టించుకునేందుకు రోడ్డు క్రాస్ చేస్తున్నప్పుడు కావలి నుండి నెల్లూరు వైపు వెళ్లే కారు వెనుకనుండి మోటార్సైకిల్ ను డీకొనడంతో తీవ్రగాయలు అయినాయి. ప్రమాదంజరిగినవెంటనే మెరుగైన చికిత్సకోసం నెల్లూరు లోని ఒప్రైవేట్ వైద్యశాలకు తరలిస్తుండటంతో అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ సంఘటనతో విష్ణు అనుచరులు తీవ్ర కలత చెందారు. కేసును బిట్రగుంట ఎస్ఐ ప్రభాకర్ దర్యాప్తు చేస్తున్నారు.


# శ్రీశైలంలో నూతన బోర్డు ప్రమాణస్వీకారం

### పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**శ్రీశైలం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** శ్రీశైలం దేవస్థానంలో నూతనంగా ప్రభుత్వం ప్రకటించిన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం అట్టహాసంగా ప్రారంభమైంది స్థానిక చంద్రవతి కళ్యాణ మండపంలో శ్రీస్వామి అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చి అనంతరం పాలక మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, సభ్యులు మొత్తంగా 17 మందితో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు అట్టహాసంగా ప్రారంభమైన ట్రస్ట్ బోర్డ్ ప్రమాణస్వీకారంలో ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు బోర్డ్ సభ్యులలో ఇద్దరు సభ్యులు గైర్హాజరు అయ్యారు అయితే నేడు ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్, సభ్యులు రెండు సంవత్సరాల పాటు దేవస్థానం ధర్మకర్తల మండలిగా కొనసాగనుంది.

# 2030 నాటికి అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక స్థానంగా ఎపి

### - పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి: దేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 202526 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొననున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా జాతీయ మిషన్ క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించనున్నారు. అంతేకాదు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష ్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో ఛాలెంజ్ మోడ్‌ఖ లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనుంది. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది.

# టపాసులు ఐదు కిలోలకు మించితే పోలీసు అనుమతి తప్పనిసరి

### దుకాణాలు, గోదాములు వద్ద తగిన భద్రత

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాత వార్త:** టపాసుల దుకాణాలకు, గోదాములకు పోలీ సు, ఫైర్ సర్వీస్ శాఖలు అనుమతులు ఇస్తుండడం తెలిసిందే. అయితే ఈసారి కొత్తగా టపాసులు కొనేవారు భారీగా అంటే ఐదు కిలోలు అంతకు మించి ఎవరైనా ఖరీదు చేసి, తమ ఇళ్లలో నిలువచేస్తే పోలీసు, ఫైర్ సర్వీస్ శాఖల నుంచి అనుమతులు తీసుకో వాల్సి వుంటుంది. దీనిపై పోలీసులు టపాసుల దుకాణాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.

# విశాఖ సదస్సు లక్ష్యం పెట్టుబడుదారుల ఆకర్షించడమే!

### - సిఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహకాలపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబర్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకట్టుకోవడం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుకోవడంతో పాటు సరికొత్త ఆలోచనలకు సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదిక కావాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత ఆర్థిక, సాంకేతిక ప్రగతిలో అగ్రగామిగా ప్రతిష్ఠించడమే లక్ష ్యమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ సన్నాహకాలపై సచివాలయంలో సోమవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఐఐ సదస్సుకు ముఖ్య అతిధిగా ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు సీఎం తెలిపారు. అలాగే వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, లీడింగ్‌గ్లోబల్ సీఈవోలను ఆహ్వానించాలని నిర్దేశించారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, పాలసీ థింకర్లు, అకడమిక్స్‌కు సదస్సులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్లోబల్ టెక్ ట్రాన్సఫర్మేషన్, గ్లోబల్ ట్రస్ట్ పెంచుకోవడం, గ్లోబల్ ట్రేడ్‌లో దేశం వాటా పెరగడం సదస్సు లక్ష ్యంగా ఉండాలని సూచించారు. అతిథులకు అన్ని సౌకర్యాలతో ఆతిథ్యం ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని, విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అలాగే గూగుల్ వంటి అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి.

రాష్ట్రం త్వరలోనే కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారనుంది. సదస్సులో ఈ అంశాలు, రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి. సదస్సు ఏర్పాట్లకు సమయం తక్కువ ఉన్నందున... వేగంగా పనులు పూర్తి చేయాలి. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు నవ్యాంధ్రప్రదేశ్‌లో నిర్వహించడం ఇది 4వ సారి. గతంలో 2016, 2017, 2018లో మూడు సార్లు విశాఖలోనే నిర్వహించారు. ఇప్పుడు విశాఖనే సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి సీఐఐ సదస్సు టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్‌నావిగేటింగ్ ది జియోఎకనామిక్ ఆర్డర్ థీమ్‌తో మొత్తం 13 సెషన్లుగా జరగనుంది. 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది దేశ, విదేశీ సీఈవోలు, 40 దేశాల నుంచి ప్రతినిధులు, అలాగే 13మంది కేంద్ర మంత్రులు ఈ సదస్సుకు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. జీ20 దేశాలు, మిడిల్ ఈస్ట్, యూరప్, ఆసియా, పశ్చిమాసియా తదితర ప్రాంతాల నుంచి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది.

ట్రేడ్, జియోఎకనామిక్ ఫ్రేమ్ వర్క్, టెక్నాజజీఇన్నోవేషన్, డిఫెన్స్, ఏరోస్పేస్, హెల్త్ కేర్, బయోటెక్నాలజీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్ సప్లయ్ చైన్, సస్టెయినబిలిటీక్లీన్ ఎనర్జీ, లెవరేజింగ్ టెక్నాలజీ అంశాలపై సెషన్లు జరుగుతాయి.

14-10P g7exHMNWJQE 11_14-10P g7exHMNWJQE.qxd 10/14/2025 12:07 AM Page 1



# తొలిరోజు పది నామినేషన్లు దాఖలు

## రిక్షా తొక్కుతూ వచ్చి నామినేషన్ దాఖలు చేసిన టిఆర్‌పిఎస్ అభ్యర్థి

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్),అక్టోబరు 13, ప్రభాత వార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా తొలి రోజైన సోమవారం పదిమంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. పద మంది అభ్యర్థులు మొత్తం 11 సెట్ల నామినేషన్లను షేక్‌పేట మండల కార్యాలయంలోని ఎన్నికల నామినేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి పి. సాయి రాంకు తమ నామినేషన్లను అందించారు. ఇందులో 8మంది స్వతంత్ర అభ్యర్థులు కాగా, ఇద్దరు పార్టీల నుంచి తమ నామినేషన్లను అందించారు. శ్రీకాంత్ సిలివేరు, పెసరికాయల పరీక్షిత్‌రెడ్డి, చంద్రశేఖర్, సపవాత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహింఖాన్, సయ్యద్ ముస్తఫా హుస్సేన్, సల్మాన్‌ఖాన్‌లు స్వతంత్రులుగా నామినేషన్లను దాఖలు చేయగా తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి(టీఆర్‌పీఎస్) నుండి పూస శ్రీనివాస్, నవతరం పార్టీ నుంచి అరవల్లి శ్రీనివాస్ రావులు దాఖలు చేశారు. టీఆర్‌పీఎస్ అభ్యర్థి రిక్షా తొక్కుతూ తనతోపాటు వచ్చిన ఇద్దరు డప్పు కళాకారులు మరో ఇద్దరు మద్దతుదారులతో కలిసి నామినేషన్ దాఖలు చేసి వెళ్లారు. సల్మాన్‌ఖాన్ బోరబండ ప్రాంతం నుంచి భారీ ర్యాలీగా తరలివచ్చి నామి నేషన్‌ను దాఖలు చేశారు.

శ్రీకాంత్ సిలివేరు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేయగా మిగిలిన అభ్య ర్థులు ఒక్కో నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పోలీసు నోడల్ అధికారి, పంజాగుట్ట ఏసీపీ మురళీకృష్ణ, బంజారాహిల్స్ ఏసీపీ వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఇక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వంద మీటర్ల దూరంలోనే ర్యాలీలను నిలిపివేశారు.



సోమవారం ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు హరీష్‌రావు, తలసాని తదితరులు

# కారు కావాలా, బుల్డోజర్ కావాలా!

## బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు.

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), అక్టోబరు 13, ప్రభాతవార్త:** కారు కావాలా బుల్డోజర్ కావాలా అనేది జూబ్లీహిల్స్ ఓటర్లు నిర్ణయించుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజక వర్గం లోని రహమత్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్ గ్రౌండ్‌లో నియోజకవర్గం బీఆర్‌ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథులుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే షకీల్, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ చీఫ్ విప్ దాశ్యం వినయ్ భాస్కర్, కార్పొరేటర్లు దేదిప్యా విజయ్‌కుమార్, రాజ్‌కుమార్ పటేల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడగొడితే ప్రతి పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు అవుతాయని అన్నారు. హైడ్రా పేరుతో పెద్దోళ్ల ఇళ్లను కూల్చకుండా పేదోళ్ల ఇళ్లను కూలుస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఒక్క ఇంట్లో 43 దొంగ ఓట్లు కాంగ్రెస్ నాయకులు రాయించారని ప్రజలు ప్రతీది గమనిస్తున్నారన్నారు. మాగంటి గోపినాథ్ రుణం తీర్చుకోవాలంటే నియోజకవర్గంలోని ఓటర్లు మాగంటి సునీత కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఒకప్పుడు తెలంగాణ అంటే పరిశ్రమలకు నిలయమని నేడు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ దివాలా తీసిందని నవంబర్ 11న జరగనున్న ఉప ఎన్నికల్లో మాగంటి సునీతాను గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందని కలసికట్టుగా పనిచేయాలని ఏ కార్యకర్తకి ఎలాంటి సమస్య వచ్చినా తాము అందుబాటులో ఉండి అందర్ని ఆదు కుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్ల ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కారు పాలన వద్దని కంటోన్మెంట్‌లోనే తేల్చారు

## హరీష్ రావుకు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కౌంటర్

**హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త:** కారు పాలన వద్దని ప్రజలు కంటోన్మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఎలా గెలిపించారో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు అలా గెలిపిస్తారని ఎమ్మెల్సీ దయాకర్ అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం మాట్లాడుతూ తెలంగాణలో విధ్వసం సృష్టించింది బిఆర్‌ఎస్ కారు మాత్రమే అని ఆయన విమర్శించారు. మీ బామ్మర్ది, నువ్వు సెంటిమెంట్ తో ఎంత చేసినా ఉపయోగం లేదు హరీష్‌రావుకు హితవు చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారని ఆయన అన్నారు. మీ విధ్వంస, బుల్డోజర్ పాలనను తెలం గాణ ప్రజలు కోరుకోరని తెలిపారు. మీరు ప్రతి పక్షంలో లేరు, అసలు ఉనికిలోనే లేరు అని ఆయన చెప్పారు. మీరు ఇంకా గెలుస్తామని భ్రమల్లోనే ఉన్నారని ఎద్దేవా చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 300నామినేషన్లు వేస్తాం

## తెలంగాణ మాలసంఘాల జెఏసి

**హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త:**జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక కోసం జిల్లాల వారీగా 300 మంది మాలలు నామినేషన్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. రాష్ట్రంలో ఆరు నెలలుగా జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఎస్సీల్లోని 58 కులాలకు తీరని అన్యాయం జరిగిందని పేర్కొంది. కాంగ్రెస్‌ను ఓడించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జేఏసీ ఛైర్మన్ మందాల భాస్కర్ పేర్కొన్నారు.సోమవారం సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడారు. ఎంపెరికల్ డేటా తీసుకుని, అన్ని వర్గాలతో చర్చించి వర్గీకరణ చేస్తామన్నారు. అవేవీ చేయకుండానే వర్గీకరణ చేసి 58కులాల గొంతుకోశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని జేఏసీ నేతలు తెలిపారు.




సోమవారం గన్‌పార్కు వద్ద వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, నారగోని, జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

# 18న జరిగే బిసిల బంద్‌ను విజయవంతం చేయాలి

## అన్ని వర్గాలకు పిలుపు నిచ్చిన తెలంగాణ బిసి జెఎసి

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 13 ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన స్టేని నిరసిస్తూ ఈ నెల 18వ తేదీన నిర్వహించతలపెట్టిన 'తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్'ను విజయవంతం చేయాలని తెలంగాణ బిసి జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమ వారం గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బిసి జెఎసి ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, వైస్-ఛైర్మన్ వి.జి.ఆర్.నారగోని, వర్కింగ్ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల రిజర్వేషన్‌లు విదా , ఉద్యోగ, రాజకీయ రంగాలలో సాధించడానికి 18వ తేదీన నిర్వహించతలపెట్టిన బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. బిసిలు బిచ్చగాళ్ళు కాదని, రిజర్వేషన్‌లు తమ హక్కని స్పష్టం చేశారు. రిజర్వేషన్‌లు సాధించేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు గుజ్జ కృష్ణ,గుజ్జసత్యం, రాజారామ్‌యాదవ్, ఎం. భాగ్యలక్ష్మి,నీల వెంకటేష్, సి.రాజేందర్, గణేషాచారి,జిల్లపల్లి అంజి, కుల్కచర్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపిపి పోస్టుల భర్తీకి డిసెంబర్ 14న రాత పరీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో భర్తీ చేయనున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎపిపి) పోస్టులకు వచ్చే డిసెంబర్ 14వ తేదీన రాత పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలు జంట నగరాలతో పాటు శివార్లలో ఎంపిక చేసిన కేంద్రాలలో వుంటుందని పోలీసు ని యామక మండలి సోమవారం వెల్లడించింది. ఈ పోస్టులకు 3132 దరఖాస్తులు రాగా ఇందులో 1908పురుష అభ్యర్థులవి, 1224 మహిళా అభ్యర్థులవిగా నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం అభ్యర్థుల్లో 18శాతం ఓసి కేటగిరి, 47 శాతం బిసి కేటగిరి,26శాతం ఎస్‌సి కేటగిరి, తొమ్మిది శాతం ఎస్‌టికేటగిరి వారు వున్నారని ఆయన తెలిపారు. కాగా అభ్యర్థులకు ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకు మూడుగంటల పాటు మొదటి దఫాగా ఎంసిక్యూ టైప్‌లో 200 ఆబ్జెక్టివ్ ప్రశ్నలువుంటాయి.

# హ్యామ్‌రోడ్ విధానంలో ఎన్‌హెచ్ నిర్మాణానికి కేంద్రం సమ్మతి

**హైదరాబాద్, అక్టోబరు13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలు జాతీయ రహదారులను హ్యామ్ విధానంలో నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సమ్మతి తెలిపింది. అంతేకాదు దేశవ్యాప్తంగా పలు జాతీయ రహదారుల పనులు హ్యామ్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.25,661 కోట్ల నిధులను జాతీయ రహదారులకు కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 431 కిలోమీటర్ల మేర రహదారులను హ్యామ్ పద్దతిలో నిర్మించేందుకు అంచనాలు రూపొందించారు. హ్యామ్ విధానంలో ఎన్ హెచ్‌ఎఐ నిర్మించే రహదారులను కేంద్ర ప్రభుత్వం, నిర్మాణ సంస్థలు 40:60 నిష్పత్తిలో నిధులు వ్యయాలను పంచుకొంటారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జాతీయ స్థాయిలో 124 జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. రూ.3,45,466 కోట్లతో 6,376 కిలోమీటర్ల మేర నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. రూ.500 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు చేసి చేపట్టే ఈ రహదారుల నిర్మాణాల తాత్కాలిక జాబితాలో రాష్ట్రానికి చెందిన ఐదు జాతీయ రహదారులకు చోటు దక్కింది. ఆర్మూర్-జగిత్యాల, జగిత్యాల-మంచిర్యాల్ కారిడార్లో భాగమైన జాతీయ రహదారిని నాలుగు లేన్లకు విస్తరించనున్నారు. అంతే కాకుండా జగిత్యాల- కరీంనగర్ మధ్యలో కూడా రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. హైదరాబాద్ ట్రిపుల్ ఆర్, హైదరాబాద్-పనాజీ సెక్షన్ పరిధిలోని మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ ఎన్.హెచ్ 167 రహదారి పనులు చేపట్టేందుకు మొత్తం రూ.25,661 కోట్ల నిధులు మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ రహదారుల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు 160 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.15,627 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీనిని జాతీయ రహదారిగా గుర్తించి ఎన్.హెచ్161ఏఏ నెంబరును కూడా ఖరారు చేసింది. హైదరాబాద్‌పనాజీ సెక్షన్ పరిధిలోని మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ ఎన్.హెచ్167 వెళ్లే రహదారి, మహబూబ్ నగర్ నుంచి కర్ణాటక సరిహద్దులోని గుడెబల్లూర్ (రాయచూరుకు సమీపంలో)వరకు ఉన్న 80కి.మీ డబుల్ రోడ్డును రూ.2,662 కోట్ల అంచనాలతో ఫోర్ లైన్‌గా విస్తరించనున్నారు. జగిత్యాల-మంచిర్యాల్ జాతీయ రహదారి విస్తరణ పనులకు రూ.2,550 కోట్ల వ్యయంతో 68 కిలోమీటర్ల మేరకుపనులు చేపట్టనున్నారు. అర్మూర్‌జగిత్యాల 64కిలోమీటర్ల జాతీయరహదారి నిర్మాణానికి రూ.2,338కోట్లు మంజూరు చేశారు. జగిత్యాల కరీంనగర్59కిలోమీటర్ల జాతీయరహదారి నిర్మాణ పనులకు రూ.2,384కోట్లు మంజూరు చేశారు.

# నవంబర్ 19 నుంచి ఉచిత చీరెల పంపిణీ

**హైదరాబాద్,అక్టోబరు 13, ప్రభాతవార్త :** బతుకమ్మ కానుకగా ఇందిరా మహిళా శక్తి పేరుతో ఆడపడుచులకు చీరలు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పండుగ నాటికి చీరలు సిద్ధం కాకపోవడంతో పంపిణీ వాయిదా పడింది. వీటిని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ఎట్టిపరిస్థితుల్లోనూ నవంబర్ 15 వరకు చీరల తయారీ పూర్తి చేసి.. పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పూల పండుగ బతుకమ్మ కానుకగా.. రాష్ట్ర మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందిరా మహిళా శక్తి పేరుతో చీరలు పంపిణీ చేయాలనుకుంది. కానీ అది సాధ్య పడలేదు. దీంతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని వాయిదా వేసింది. పండుగ తర్వాత పంపిణీ చేస్తామని ప్రకటించింది. అయితే ఈ చీరల పంపిణీని దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి రోజున (నవంబర్ 19న) ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేంకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 18,848 స్వయం సహాయకం బృందాల్లో (ఎస్‌హెచ్‌జీ) 1.94లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఈ గ్రూపుల్లో ఉన్న వారందరికీ.. ఒక్కో చీర చొప్పున ప్రభుత్వం పంపిణీ చేయనుంది. అంటే మొత్తం 1.94 లక్షల చీరలు అవసరం అవుతాయి. అయితే ఇందులో జిల్లాలకు 50 శాతం చీరలు మాత్రమే సరఫరా అయ్యాయి.వాటిని గోదాముల్లో భద్రపరిచారు. మిగతా 50శాతం చీరలు త్వరలో జిల్లాలకు సరఫరా కానున్నాయి. చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు,కమిషనర్ శైలజా రామయ్యర్ చీరల తయారీ, పంపిణీ గురించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఎప్ సెట్ బైపిసి మొదటి ఫేజ్ కౌన్సెలింగ్‌లో

# 10,012 మందికి సీట్ల కేటాయింపు

## నేడు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

## 51 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు

## ఈడబ్ల్యూఎస్‌లో 462 మందికి సీట్లు

## సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 13:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ చదివిన విద్యార్థులు ఎప్‌సెట్-2025 ద్వారా.. బి ఫార్మసీ, పార్మా-డి, బైయో టెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాసూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపును సోమవారం చేశారు. 10,708 సీట్లకి గానూ 10,012 సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. సీటు పొందిన విద్యార్థులు నేడు(మంగళవారం) ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని లేకపోతే సీటు రద్దవుతుందని సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. 71,309 మంది ఎప్‌సెట్-2025లో అర్హత సాధించగా వారిలో 15,775 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. వారిలో 15,192 మంది 3,90,122 వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 10,012 మందికి సీట్ల కేటాయింపు చేయగా.. మరో 696 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 93.5 శాతం సీట్లను కేటాయించారు. మొదటి ఫేజ్‌లో 462 మంది ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లను కేటాయించారు. 51 కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించారు. వాటిలో 7 యూనివర్సిటీ కాలేజీలుండగా, ఒకటి గవర్నమెంట్ కాలేజీ ఉంది. మరో 43 ప్రైవేటు కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించారు. బి ఫార్మసీలో 122 కాలేజీల్లో 8686 సీట్లు అందుబాటులో ఉంటే.. అందులో 8017 సీట్ల(92.2శాతం)ను కేటాయించగా మరో 669 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఫార్మా డీలో 74 కాలేజీల్లో 1657 సీట్లు ఉంటే వాటిల్లో 1637 సీట్ల(98.7శాతం)ను కేటాయించారు. మరో 20 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. బయో మెడికల్ ఇంజనీరింగ్‌లో 2 కాలేజీల్లో 48 సీట్లు ఉంటే మొత్తం సీట్లను కేటాయించారు. బయో టెక్నాలజీలో 5 కాలేజీల్లో 202 సీట్లు ఉండగా వాటిలో కూడా 202 సీట్లను కేటాయించారు. మొత్తం 10,708 సీట్లకు గానూ 10,012 సీట్ల(93.5శాతం)ను కేటాయించగా మరో 696 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

# మాదక ద్రవ్య రహితంగా దేశం మారాలి




మహిళా విశ్వవిద్యాలయంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 13:** వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సోమవారం యూనివర్సిటీ క్యాంపస్‌లో ర్యాలీ నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్(విసి) ప్రొఫెసర్ సూర్య ధనుంజయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లోకపావని, ఆంటీ డ్రగ్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ మాధురి ఠాగూర్‌తోపాటు యూనివర్సిటీ అధ్యాపక బృందంతో పాటు విద్యార్థినులు ఉత్సాహంతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ సూర్య ధనుంజయ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మాదక ద్రవ్య రహితంగా తమ యూనివర్సిటీతోపాటు తెలంగాణ రాష్ట్రం, మొత్తం దేశం కూడా మాదకద్రవ్య రహితంగా మారాలని.. ఆ విధంగా విద్యార్థుల కృషి ఉండాలన్నారు. ఉత్తమ పౌరులుగా మారాలంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశానికి ఆత్మీయ అతిథులుగా సుల్తాన్ బజార్ ఇన్స్పెక్టర్ కె. నరసింహ విద్యార్థుల ఉద్దేశించి ఉపన్యసిస్తూ యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ విషయాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు ఈ సమాజాన్ని ఏ విధంగా పట్టిపీడిస్తున్నాయో, అవి ఏ, ఏ రూపాలలో డ్రగ్స్‌గా విద్యార్థులకు అందుతున్నాయో ఇన్స్పెక్టర్ వివరించారు. ఇటువంటి ప్రమాదకరమైన డ్రగ్స్ తమను చేరకుండా ఎలా జాగ్రత్తతో ఉండాలో ఎస్‌ఐ సాయి రాం విద్యార్థినులకు వివరించారు. ర్యాలీ అనంతరం విద్యార్థినులచే ఇన్‌స్పెక్టర్ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రమాణాన్ని చేయించారు.

# కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్,అక్టోబరు 13, ప్రభాతవార్త:** కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనిల్‌కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశాడు, ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షలు రుసుంపెట్టారని, పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశాడు.లాటరీలో షాపు దక్కక పోతే రూ.3లక్షలు ఆబ్కారీశాఖకే వెళ్తాయని, ఈ డబ్బును తిరిగిచ్చేలా ఆశాఖను ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశాడు, లిక్కర్ పాలసీపై జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కోరాడు.దీనిపై ఆబ్కారిశాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను రెండువారాలకు వాయిదా వేసింది.

# ఎక్సైజ్ శాఖకు 97 మంది ఎస్సైలు

## వరంగల్ జిల్లాకు 63, హైదరాబాద్‌కు 34 మంది కేటాయింపు

**హైదరాబాద్,అక్టోబరు 13, ప్రభాతవార్త :** గ్రూపు 2 ద్వారా ఎక్సైజ్ ఎస్సైలుగా ఎంపికైన 97 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను సోమవారం పరిశీలించాలని ఇచ్చిన ఎక్సైజ్ శాఖకు అదేశాలు ఇచ్చారు. ఈ మేరకు సోమవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నాంపల్లిలోని అబ్కారీ భవన్‌లోని సమావేశ మందిరంలో గ్రూపు 2 ద్వారా వచ్చిన అభ్యర్థుల సరిఫికెట్ల పరిశీలిన చేపట్టారు. హైదరాబాద్‌కు 34 మందిని గ్రూపు 2 ద్వారా ఎస్సైలుగా ఎంపిక చేయగా సరిఫికెట్ల వేరిఫికేషన్ కోసం 33 మంది హాజరయ్యారని హైదరాబాద్ డిప్యూటి కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.వరంగల్ జిల్లాకు చెందిన గ్రూపు 2 ద్వారా 63 మందినికేటాయించగా అందరు సరిఫికెట్ల వేరిఫికేషన్‌కు హాజరయ్యారని వరంగల్ డిప్యూటి కమిషనర్ జి. అంజన్‌రావు తెలిపారు. సర్టిఫికెట్ల వేరిఫికేషన్ వరంగల్ డిప్యూటి కమిషనర్‌కార్యాలయంలో జరిగినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో సర్టిఫికెట్ల వేరిఫికే షన్‌లో ఏఈఎస్‌లు స్మితసౌజన్య,మోహన్ బాబు పర్యవేక్షణలో జరగ్గా మరో ఏఈఎస్ శ్రీని వాసరావు కూడ ఈ సర్టిఫికేట్ల వేరిఫికేషన్‌లో పాల్గొన్నారు.

# విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

> సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు
>
> బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో పోరాడాలి: తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 13:** దేశంలో విద్యుత్‌రంగాన్ని ప్రయివేటుపరం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తే వ్యాపారవేత్త అదానీకే లాభం కలుగుతుందన్నారు. ఇదే జరిగితే ప్రజలు, రైతులు, వినియోగదారులు, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతితో కలిసి రాఘవులు మాట్లాడారు. విద్యుత్ సవరణ చట్టం-2025 పేరుతో ఈనెల 9న కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలను విడుదల చేసిందని రాఘవులు తెలిపారు. 30 రోజులపాటు అభ్యంతరాలను తెలపాలంటూ గడువు విధించిందని.. 2021లో విద్యుత్ చట్టానికి సవరణలను ప్రతిపాదిస్తే తీవ్ర ప్రతిఘటనతో వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. 2022లో మళ్లీ సవరణలు తెస్తే ప్రతిపక్షాలు వ్యతిరేకించాయనీ, దాన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి అప్పగించిందని వివరించారు. అది చట్టరూపం దాల్చలేదన్నారు. పాత అంశాలతోపాటు కొత్తవి జోడించి విద్యుత్ సవరణ చట్టం ప్రతిపాదనలను దుర్మార్గం, ప్రమాదకరంగా రూపొందించిందని విమర్శించారు. కొత్త చట్టం వస్తే సుమోటోగా ఏప్రిల్ ఒకటి నుంచి విద్యుత్ చార్జీల పెంపు అమల్లోకి వచ్చేలా మార్పులు చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రమాదకరమైన మార్పులకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు, ప్రజలు, రైతులు, సంఘాలు ముందుకు రావాలనీ, కేంద్రం తీరుకు నిరసనగా ఉద్యమించాలని రాఘవులు పిలుపునిచ్చారు. తెలంగాణలో కొత్త డిస్కం తేవాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారని సీపీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ కాకుండా కొత్త డిస్కం ప్రతిపా దనలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. బీసీ రిజర్వే షన్లపై రాష్ట్రంలోని కేంద్ర మంత్రులకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తేవాలనీ లేదంటే ఆ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చిన వెస్లీ అక్కడ తాము పోటీచేయడంపై నగర పార్టీతో చర్చిస్తామన్నారు. పోటీ చేయకుంటే బీజేపీని ఓడించే పార్టీకి మద్దతిస్తామని తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ నిర్వాసి తులకు సంబంధించి రైతుల ఆమోదం లేకుండా భూమిని తీసుకోవద్దని, నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లిం చాలని, రైతులతో చర్చలు జరపాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు.

# మంత్రి సీతక్కను కలిసిన బ్రాక్ ప్రతినిధులు

**హైదరాబాద్,అక్టోబరు 13, ప్రభాతవార్త:** సచివాలయంలో సోమవారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్కను బ్రాక్ ప్రతినిధుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. రాష్ట్రంలోని అత్యంత పేద, వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచే లక్ష్యంతో అమలవుతున్న తెలంగాణ ఇన్ క్లూజివ్ లైవ్లీహుడ్స్ ప్రోగ్రామ్ (టిజిఐఎల్‌పి)అమలు ప్రగతిపై ఈ సందర్భంగా వారు మంత్రికి నివేదిక అందజేశారు. బ్రాక్ సంస్థ సెర్ప్ కలిసి ఆదివాసీలు, జోగినీలు, ఇతర పేద కుటుంబాల ఆర్థిక సాధికారత కోసం పలు కార్యక్రమాలు చేపడుతోంది.ఎంపిక చేసిన పేద కుటుంబాలకు అవసరమైన నైపుణ్య శిక్షణ, ప్రోత్సాహకాలు, లోన్లు, రాయితీలు అందించి, స్వయం ఆదాయ వనరులు సృష్టించేందుకు టిజిఐఎల్‌పి లక్ష్యంగా పెట్టుకుంది.ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 3554 అత్యంత పేద కుటుంబాలను గుర్తించి, మండల మహిళా సమాఖ్య ద్వారా 108 మంది నిపుణులను నియమించి దీర్ఘకాలిక ఆదాయం మార్గాలు కల్పించి వారిని ఆర్థికం స్వాలంబన దిశగా తీసుకెళ్తున్నామని వారు వివరించారు. ఈ సమావేశంలో బ్రాక్‌ప్రతినిధులు గ్రెగరీ చెన్, శ్వేతా బెనర్జీ,ఉషారాణి, వి.రమేష్, అభిషేక్ ,సెర్ప్ సీఈవో దివ్యాదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1,000 కోట్ల రుణానికి ఇండెంట్

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్కార్ మరో 1,000 కోట్ల రూపాయల మేర రుణం కావాలని రిజర్వ్ బ్యాంక్‌కు ఇండెంట్ పెట్టింది. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ వేలం ద్వారా ఈ మొత్తం తీసుకుంటామని ప్రతిపాదించింది. ఇందుకు ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టనుంది. రిజర్వ్ బ్యాంక్ ఈ నెల 14న నిర్వహించే బహిరంగ వేలంలో ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టి 26 ఏండ్ల కాలానికి 1,000 కోట్ల రూపాయలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థికశాఖ ఇండెంట్ పెట్టినట్టు ఆర్బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే, ఇప్పటికే ఈ ఏడాది ఒక్క ఆర్బీఐ నుంచే రాష్ట్ర ప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయల రుణ సమీకరణ చేసింది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద 54,009 కోట్ల రూపాయలు సమీకరిస్తామని అంచనా బడ్జెట్‌లో ప్రతిపాదించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని రెండు త్రైమాసికాల్లోనే 49,900 కోట్ల రూపాయల చొప్పున రుణాలను సేకరించింది. ఈ నేపథ్యంలో అదనపు రుణ సమీకరణ కోసం మూడో త్రైమాసికం కింద తమకు రూ.9,600 కోట్లకు ప్రతిపాదనలు పంపించినట్టు ఆర్బీఐ క్యూ3 క్యాలెండర్‌లో వెల్లడించింది.

# రూఫ్‌టాప్ సోలార్‌పై నిబంధనలు మార్పు

## రాష్ట్రాలకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సమాచారం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రూఫ్‌టాప్ సోలార్ పాంట్ల విషయంలో కేంద్రం మార్పులు చేసింది. ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన (పీఎంఎస్‌జీవై) పథకం కింద ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్లకు సంబంధించి ప్రత్యేక నెట్ మీటరింగ్ ఒప్పందాలు అవసరంలేకుండా నింబంధనలు సడలింపు చేసింది. సూర్యఘర్ యోజన పథకానికి సంబంధించిన నిబంధనలు మార్గదర్శకాలను మరింత సరళీకరించాలని కేంద్ర విద్యుత్తు శాఖ రాష్ట్రాలకు సమాచారం అందించింది. నెట్ మీటరింగ్ కోసం ప్రత్యేకంగా ఒప్పందాలు చేసుకోనవసరంలేదని స్పష్టం చేసింది, ఇందుకు గాను సూర్యఘర యోజన పోర్టల్‌లోని ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌లో డిజిటల్ ఒప్పందం చేసుకుంటే సరిపోతుందని స్పష్టం చేసింది. కర్ణాటక, గుజరాత్, జార్ఖండ్, రాజస్థాన్, హర్యానా తదితర రాష్ట్రాల్లో విద్యుత్ సంస్థలు డిజిటల్ ఒప్పందాలను విజయవంతంగా అమలు చేస్తున్నాయని వెల్లడించింది. ఇదే విధానాన్ని మిగిలిన రాష్ట్రాలు కూడా అమలు చేయాలని తెలిపింది. అలాగే నెట్ మీటిరింగ్ చార్జీలను ఇప్పటికే 17 రాష్ట్రాలు మాఫీ చేశాయని పేర్కొన్నది. అంతే కాకుండా ఈ సోలార్ ప్లాంట్లకు వసూలు చేస్తున్న నెట్ మీటరింగ్ చార్జీలను కూడా మినహాయించాలని నిర్ణయించినట్లు రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు తెలియచేసింది.

14-10pg10-final 12 VJA_14-10pg10-final.qxd 10/13/2025 10:35 PM Page 1



## టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్:
# క్వార్టర్స్‌లోనే భారత్ నిష్క్రమణ
### 0-3 తేడాతో హాంకాంగ్ విజయం




**న్యూఢిల్లీ:** ఆసియా టీమ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2025లో భారత పురుషుల విభాగం క్వార్టర్స్‌లోనే నిష్క్రమించింది. భువనేశ్వర్‌లో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో హాంకాంగ్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయింది. క్వార్టర్స్‌లోకి బై లభించిన తర్వాత, ఇద్దరు అరంగేట్ర ఆటగాళ్లతో కూడిన భారత జట్టు బలమైన ప్రత్యర్థులతో పోటీ పడలేకపోయింది. టైలోని మొదటి మ్యాచ్ ఆడుతున్న మనుష్ షా, వాంగ్ చున్ టింగ్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయాడు. ప్రస్తుత భారత జాతీయ ఛాంపియన్, అనుభవజ్ఞుడైన ప్యాడ్లర్ చేతిలో వరుస గేమ్‌లలో 5-11, 9-11, 11-13 తేడాతో ఓడిపోయాడు. భారత పురుషుల సింగిల్స్ ప్యాడ్లర్‌లో అత్యున్నత ర్యాంక్ పొందిన మానవ్ ఠక్కర్ తర్వాతి స్థానంలో నిలిచాడు. అతను చాన్ బాల్డ్విన్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయాడు. ఠక్కర్ మొదటి రెండు గేమ్‌లను 8-11 తేడాతో ఓడిపోయినా, తరువాతి రెండు గేమ్‌లను 12-10, 11-9 తేడాతో గెలిచి నిర్ణయాత్మక జట్టుకు చెక్ పెట్టాడు. అయితే భారత్ కెప్టెన్ బాల్డ్విన్ టాప్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో విఫలమై 0-2 తేడాతో వెనుకబడి ఉండటంతో చివరి ఆటను 8-11తో వదులుకున్నాడు. భట్టాచార్జీ తీవ్రంగా పోరాడిన మూడో గేమ్‌ను 14-12 తేడాతో గెలుచుకున్నా తరువాతి రెండు గేమ్‌లను వరుసగా 6-11, 7-11 తేడాతో ఓడిపోయాడు. దీంతో భారత్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిపోయింది.

## తొలి ఆర్చరీ ప్రీమియర్ లీగ్
# ఛాంపియన్‌గా రాజ్‌పుతానా




**న్యూఢిల్లీ:** తొలి ఆర్చరీ ప్రీమియర్ లీగ్ ఛాంపియన్‌గా రాజ్‌పుతానా రాయల్స్ నిలిచింది. న్యూఢిల్లీలో జరిగిన ఈ ఆర్చరీ లీగ్‌లో రాజ్‌పుతానా ఉత్కంఠభరితమైన షూటాఫ్‌లో యోధాస్‌ను ఓడించింది. చివరికి రాయల్స్ టైటిల్ పోరులోకి తిరిగి దూసుకుపోవడమే కాకుండా షూటాఫ్‌లో గెలిచి ఛాంపియన్‌గా నిలిచింది. టై బ్రేకింగ్ షూటాఫ్‌లో ఇది హిట్ అండ్ మిస్ మ్యాచ్‌గా మారింది. యోధాస్ జట్టు రాయల్స్ కు గట్టి పోటీ ఇచ్చినందుకు మాత్రమే కాకుండా మొత్తం 10 బాణాలతో 80 పాయింట్లు సాధించిన మొదటి జట్టుగా అవతరించింది. తొలి సెట్‌లో ఖడకే వేసిన బాణంతో యోధాస్‌కు తొలి సెట్‌లో 78-77 తేడాతో విజయం లభించింది. అయితే, రాయల్స్ తదుపరి సెట్‌లో 78-75 తేడాతో తిరిగి విజయం సాధించి ఫైనల్‌ను 2-2తో సమం చేసింది. మూడో సెట్‌లో యోధాస్ ఆర్చర్లు చరిత్ర సృష్టించి 80-77తో అపూర్వమైన స్కోరుతో విజయం సాధించారు. నాల్గవ సెట్ ముగిసే సమయానికి మ్యాచ్ కత్తిమీద సాములా సాగింది, యోధాస్‌కు ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడానికి గ్రాండేకు 9 పాయింట్లు అవసరం అయినా అతను 8 చేయడంతో రాయల్స్ 78-77తో సెట్‌ను గెలుచుకుని 4-4తో నిలిచింది. దీంతో షూటాఫ్ నిర్వహించగా, గిబ్సన్, డియోటేల్ ఆ లక్ష్యాన్ని రెండుసార్లు ఛేధించడంతో రాజ్‌పుతానా రాయల్స్ విజేతగా నిలిచింది.

# విజయానికి చేరువలో టీమిండియా
### 58 రన్స్ దూరంలో వెస్టిండీస్ ఓటమి!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ విజయం దిశగా దూసుకువెళుతోంది. 121 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ నాలుగో రోజు సోమవారం ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టపోయి 63 పరుగులు చేసింది. క్రీజులో కేఎల్ రాహుల్ (25), సాయి సుదర్శన్ (30)లు ఉన్నారు. భారత్ విజయానికి ఇంకా 58 పరుగులు అవసరం కాగా చేతిలో 9 వికెట్లు ఉన్నాయి. 121 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. విండీస్ ఎడమ చేతి వాటం స్పిన్నర్ జోమెల్ వారికన్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడేందుకు యత్నించి ఆండర్సన్ ఫిలిప్ క్యాచ్ అందుకోవడంతో యశస్వి జైస్వాల్ (8) పెవిలియన్‌కు చేరుకున్నాడు. దీంతో 9 పరుగుల వద్ద భారత్ తొలి వికెట్‌ను కోల్పోయింది. ఆ తరువాత వన్‌డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్‌తో కలిసి కేఎల్






రాహుల్ విండీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. వీలు చిక్కినప్పుడల్లా ఈ జోడి బంతిని బౌండరీకి తరలించింది. నాలుగో రోజు మరో వికెట్ పడకుండా రోజును ముగించింది. కాగా ఓవర్‌నైట్ 173/2 స్కోరుతో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన విండీస్ అద్భుతంగా పోరాడింది. మరో 217 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లను కోల్పోయింది. కాంప్‌బెల్ (115), షై హోప్ (103) శతకాలు చేశారు. జస్టిన్ గ్రీవ్స్ (50), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) లు రాణించారు.
గ్రీవ్స్, సీల్స్ పదో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, బుమ్రాలు చెరో 3 వికెట్లు, సిరాజ్ 2 వికెట్లు, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ చెరో 1 వికెట్ సాధించారు. అంతకముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. ఆ తరువాత విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్‌కు 270 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఫాలో ఆన్ ఆడిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులు చేయగా, భారత్ ముందు 121 పరుగుల లక్ష్యం నిలిచింది.



# హరిహరన్‌కు డబుల్ స్వర్ణం

**న్యూఢిల్లీ:** టర్కియే ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో హరిహరన్ అంశకరుణన్ ఆధిపత్యం చెలాయించి డబుల్ స్వర్ణం సాధించాడు. ట్రీసా జాలీ, ఎమ్మార్ అర్జున్‌లతో కలిసి మిశ్రమ, పురుషుల డబుల్స్ టైటిళ్లను గెలుచుకున్నాడు. భారత బ్యాడ్మింటన్ ఏస్ హరిహరన్ ఈ టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ఒకే రోజులో ట్రీసా జాలీతో మిక్స్‌డ్ డబుల్స్, అర్జున్‌తో పురుషుల డబుల్స్ టైటిళ్లను సాధించాడు. ఉత్కంఠభరితంగా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో హరిహరన్-ట్రీసా జాలీ 52 నిమిషాల పోరాటం తర్వాత ఇండోనేషియాకు చెందిన ఎం నవాఫ్ ఖోయిరియాన్సా-నహ్యా ముహిఫాను 21-14, 18-21, 21-11 తేడాతో ఓడించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఆ తర్వాత వెంటనే, హరిహరన్ అర్జున్‌తో కలిసి కోర్టుకు తిరిగి వచ్చి పురుషుల డబుల్స్ ఫైనల్‌లో జపాన్‌కు చెందిన యుటో నోడా-షున్యా ఓటాను 21-13, 21-6 తేడాతో ఓడించి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఈ నెల ప్రారంభంలో అల్ ఇన్ మాస్టర్స్ 2025లో విజయం సాధించిన తర్వాత, ఈ విజయం హరిహరన్, అర్జున్ లకు వరుసగా రెండవ టైటిల్‌ను అందించింది. భారత జంటకు మొదటి రౌండ్‌లో బై లభించినప్పటికీ, రెండో రౌండ్‌లో జపాన్‌కు చెందిన యోషిఫుమి ఫుజిసావా-షుంటారో మెజాకిల నుంచి గట్టి పోటీ ఎదురైంది. అక్కడి నుంచి, వారు ఒక్క గేమ్ కూడా ఓడిపోకుండా టోర్నమెంట్‌లో ముందుకు సాగారు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో హరిహరన్-ట్రీసా పోటీ మొత్తంలో ఒకే ఒక గేమ్‌ను కోల్పోయారు. ఇతర భారత్ ప్లేయర్లలో లక్ష్య శర్మ పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, ఆకర్షి కశ్యప్, అదితి భట్ మహిళల సింగిల్స్ రెండవ రౌండ్‌లోనే నిష్క్రమించారు. మహిళల డబుల్స్‌లో హృాషా దుబే-రిధి కౌర్ టూర్, అశ్విని భట్-శిఖా గౌతమ్ కూడా రెండో రౌండ్‌లోనే నిష్క్రమించారు.

## మహిళల వరల్డ్ కప్..
# సెమీఫైనల్స్ సంక్లిష్టం
### 2 విజయాలు, 2 ఓటములతో భారత్

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల ప్రపంచ కప్-2025లో టీమిండియా సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆస్ట్రేలియాపై 330 పరుగులు చేసినప్పటికీ, భారత మహిళా క్రికెట్ జట్టు మూడు వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో నాలుగు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో భారత్ మూడో స్థానంలో నిలిచింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన తర్వాత టీం ఇండియా సెమీఫైనల్‌కు ఎలా చేరుకుంటుందనేది ఇప్పుడు ప్రశ్న. భారత్ ఆడిన 4 మ్యాచ్‌ల్లో రెండింటిలో విజయం సాధించగా, మరో రెండింటిలో ఓటమి పాలైంది. దక్షిణాఫ్రికా కూడా 4 పాయింట్లతో ఉన్నా కానీ నెట్ రన్ రేట్ పరంగా వెనుకబడి ఉంది. దానికి ఇంకో మ్యాచ్ మిగిలి ఉంది. ఇంగ్లాండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లతో మిగిలిన




మ్యాచ్‌లు ఉన్నందున టీమిండియా ముందుకు సాగే మార్గం దాని చేతుల్లోనే ఉంది. ఈ రెండు మ్యాచ్‌లలో భారత్ గెలిస్తే, దాని నెట్ రన్ రేట్ ఈ జట్ల కంటే మెరుగ్గా ఉంటే, అది నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి ఎనిమిది పాయింట్లను కలిగి ఉంటుంది. భారత్ మిగిలిన మూడు మ్యాచ్‌లలో గెలిస్తే, అది నెట్ రన్ రేట్‌తో సంబంధం లేకుండా మొదటి నాలుగు స్థానాల్లో స్థానం సంపాదించుకుంటుంది. ఈ విధంగా టీం ఇండియాకు ఇంకా అవకాశం ఉంది. ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయినప్పటికీ, సెమీఫైనల్‌కు చేరుకోవాలనే భారత ఆశలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. అయితే టీమిండియా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడి నుండి గెలవాలి. టీమిండియా తన 3మ్యాచ్‌లలో రెండింటిలో ఓడిపోతే, సెమీఫైనల్‌కు వెళ్లే మార్గం చాలా కష్టమవుతుంది. న్యూజిలాండ్, ఇంగ్లాండ్ వంటి బలమైన జట్లతో ఇంకా ఆడాల్సి ఉండటం టీం ఇండియాకు ఆందోళన కలిగించే అంశం. ఇక అగ్రస్థానంలో ఆస్ట్రేలియా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని జట్లు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మాత్రమే. ఆస్ట్రేలియా ఆడిన నాలుగు మ్యాచ్‌లలో మూడింటిలో గెలిచింది, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఆస్ట్రేలియా 7 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. ఇంగ్లాండ్ తన మూడు మ్యాచ్‌లలో మూడింటిలో గెలిచి 6 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది.

# ఆల్‌టైమ్ రికార్డు దిశగా పసిడి పరుగు



**ప్రొద్దుటూరులో రూ.1,30,200**
**హైదరాబాద్‌లో రూ.1,27,920**
**అదేబాటలో వెండి ధరలు కూడా**
**ఒక్కరోజే రూ.7వేలు పెరుగుదల**
**వెండి కిలో రూ.1,97,000కు చేరిక**

**ముంబయి, అక్టోబరు 13:** పసిడి ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్నాయి. కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తూ సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 10 గ్రాముల ధర ఏకంగా లక్షా 25 వేల రూపాయల మైలురాయిని దాటి ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. ధన త్రయోదశి డిమాండ్‌తో ఈ వారాంతంలో పుత్తడి ధర దేశవ్యాప్తంగా రూ.1.30 లక్షలు దాటే అవకాశముందని బులియన్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే ప్రొద్దుటూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,30,200 పలుకుతోంది. ఇక హైదరాబాద్‌లో సోమవారంనాడు పుత్తడి ధర రూ.320లు పెరిగి, రూ.1,27,920కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.300 పెరిగి రూ.1,14,950 పలికింది. అటు కిలో వెండి ధర సోమవారంనాడు ఒక్కరోజే రూ.7 వేలు పెరిగి, రూ.1,97,000లకు చేరింది. ఈ నెల 9వ తేదీన, 10వ తేదీన వరుసగా రెండు రోజులూ రూ.7 వేలు చొప్పున పెరగ్గా, 11వ తేదీన రూ.6 వేలు పెరిగి రూ.లక్షా 90 వేలకు చేరగా, తాజాగా ఆ ధర రూ.1,97,000కు చేరింది.

ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, ట్రంప్ టారిఫ్‌లు వెరసి అంతర్జాతీయ విపణిలో బంగారంపై మదుపర్లు ఆసక్తి కనబరచడం, డాలర్‌తో రూపాయి మారకం విలువ కూడా తోడవడంతో పసిడి ధరలకు రెక్కలొచ్చాయని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది మరికొంతకాలం కొనసాగే అవకాశముందని చెబుతున్నారు. వీటికి తోడు ధనత్రయోదశి డిమాండ్‌తో బంగారం ధరలు పెరుగుతున్నాయి. గత పది రోజులుగా పెరుగుతూ వస్తున్న పసిడి ధర, సోమవారం కూడా అదే జోరును కొనసాగించింది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా పరుగులు పెట్టడం మార్కెట్‌లో కలకలం రేపుతోంది.
మరోవైపు వెండి ధర కూడా భారీగా పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో దాని ధర రూ. 1,97,000కు చేరింది. పండుగలు, శుభకార్యాలతో సంబంధం లేకుండా ధరలు వరుసగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత మార్కెట్ సరళిని బట్టి చూస్తే, సమీప భవిష్యత్తులో బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.
ఇక 2026 ఆరంభం నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.1.50లక్షలకు చేరొచ్చని ఎస్ఎంసీ గ్లోబల్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,071.50 డాలర్లుగా ఉంది. ఈ వారాంతానికి ఔన్సు ధర 4,150 నుంచి 4,250 డాలర్లు చేరుకునే అవకాశముందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

## వాణిజ్యం



# రెండు రోజుల లాభాలకు బ్రేక్
### నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, అక్టోబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లలో రెండు రోజులుగా కొనసాగుతున్న లాభాల జోరుకు సోమవారం అడ్డుకట్ట పడింది. బలహీన అంతర్జాతీయ సంకేతాలు, ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీయడంతో సూచీలు నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 174 పాయింట్లు, నిఫ్టీ, 58 పాయింట్లు నష్టపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 173.77 పాయింట్లు (0.21 ) క్షీణించి 82,327.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 58 పాయింట్లు (0.23 ) నష్టపోయి 25,227.35 వద్ద ముగిసింది. చైనాపై కఠినమైన సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లను కలవరపెట్టాయి. మళ్లీ అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మొదలవుతుందనే భయాలు మదుపర్లలో అమ్మకాలకు దారితీశాయి. ఆదివారం నాటికి ట్రంప్ తన వైఖరిని కొంత సడలించినప్పటికీ, మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. దీనికి తోడు అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్, ఇటీవలి ర్యాలీల తర్వాత లాభాల స్వీకరణ వంటి అంశాలు కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. సెన్సెక్స్‌లో ప్రధానంగా టాటా మోటార్స్,ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్ (హెచ్‌యూఎల్), పవర్ గ్రిడ్ షేర్లు నష్టపోయి సూచీని కిందకు లాగాయి. మరోవైపు అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభపడి నష్టాలను కొంతవరకు పరిమితంచేశాయి.రంగాలవారీగా చూస్తే, ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 0.78 , నిఫ్టీ ఎఫ్ఎంసీజీ ఇండెక్స్ 0.9 మేర నష్టపోయాయి. అయితే, వీటికి భిన్నంగా నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్ 0.35 లాభపడింది. బ్రాడర్ మార్కెట్‌లో మిశ్రమ స్పందన కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 స్వల్పంగా 0.11 లాభపడగా, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.17 నష్టపోయింది.
"నిఫ్టీ 25,000 కీలక మద్దతు స్థాయి పైన ఉన్నంతవరకు మార్కెట్ ట్రెండ్ సానుకూలంగానే ఉంటుంది. సూచీ 25,500 నిరోధక స్థాయికి చేరే అవకాశం ఉంది" అని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా సమీప భవిష్యత్తులో మార్కెట్లు ఒడుదొడుకులకు లోనయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.




## హెచ్1బి వీసా ఫీజుల పెంపు ఎఫెక్ట్
# టిసిఎస్‌లో ఆ నియామకాల్లేవు
### -తేల్చిచెప్పిన సిఇఒ కృతివాసన్

**ముంబై, అక్టోబరు 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1బి వీసాల ఫీజు భారీగా పెంచిన నేపథ్యంలో టిసిఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ముఖ్యంగా ఈ ఏడాది హెచ్-1బి వీసా కింద కొత్త నియామకాలు చేపట్టబోమని టిసిఎస్ సిఇవో కృతివాసన్ స్పష్టం చేశారు. అమెరికాలో తమకు సరిపడా హెచ్-1బి ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. యూఎస్‌లో టిసిఎస్‌లో 32 వేల మందికి పైగా ఉండగా, అందులో దాదాపు 11 వేల మంది హెచ్-1బి వీసాపై వచ్చిన వారేనని పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 500 మందిని ఈ వీసాలతో భారత్ నుంచి అమెరికాకు పంపించామని తెలిపారు. అయితే, ప్రస్తుతం ఏడాదిలో హెచ్-1బి కింద కొత్తగా ఉద్యోగ నియామకాల ప్రణాళిక లేదని టిసిఎస్ సిఇవో కృతివాసన్ తేల్చిచెప్పారు. స్థానిక ఉద్యోగుల నియామకాలే యధాతథంగా కొనసాగిస్తామన్నారు. అటు అమెరికాలో కూడా స్థానికులనే తీసుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. హెచ్-1బి వీసా ఉద్యోగులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించుకోవాలని నిర్ణయించామని, ఎల్-1 వీసాల సదుపాయం కూడా ఉంది, అయితే, అవి పూర్తిగా హెచ్-1బిని భర్తీ చేయలేవు. ఈ నేపథ్యంలోనే టిసిఎస్‌లో కొత్త నియామకాలపై కొంత ప్రణాళిక ప్రకారం చేయనున్నట్లు కృతివాసన్ వివరించారు.

# రిటైల్ ద్రవ్యోల్బణం 1.54 శాతమే
### ఎనిమిదేళ్లలో ఇదే అత్యల్పం

**ముంబయి, అక్టోబర్ 13:** దేశ రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్ మాసంలో 1.54శాతానికి తగ్గింది. ఇది జూన్ 2017 తర్వాత కనిష్ట స్థాయికి చేరుకుంది. ఆగస్టులో 2.07శాతం నుండి ఈ తగ్గుదలకు కూరగాయలు, నూనెలు, పండ్లు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, గుడ్లు వంటి ఆహార ధరలు తగ్గడమే కారణమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వినియోగదారుల ఆహార ధరల సూచిక వార్షికంగా 2.28శాతం తగ్గింది. ఆహార ద్రవ్యోల్బణం వరుసగా నాలుగో నెల కూడా ప్రతికూలంగానే ఉంది. ద్రవ్యోల్బణం తగ్గుదల గ్రామీణ రంగంలో కూడా ప్రతిబింబిస్తుంది. ఆగస్టులో ప్రధాన ద్రవ్యోల్బణం 1.69శాతం నుండి 1.07శాతానికి తగ్గింది. ఆహార ద్రవ్యోల్బణం -0.70శాతం నుండి -2.17శాతానికి తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో ప్రధాన ద్రవ్యోల్బణం 2.47శాతం నుండి 2.04శాతానికి తగ్గింది. ఆహార ద్రవ్యోల్బణం -0.53శాతం నుండి -2.47శాతానికి తగ్గింది. మొత్తం మీద తగ్గుదల ఉన్నప్పటికీ, కొన్ని రంగాలు ధరలలో పెరుగుదలను చూశాయి. గృహ ద్రవ్యోల్బణం ఆగస్టులో 3.09శాతం నుండి 3.98శాతానికి పెరిగింది. విద్య ద్రవ్యోల్బణం 3.60శాతం



నుండి 3.44శాతానికి స్వలనవంగా తగ్గింది. ద్రవ్యోల్బణం తగ్గడానికి కాలానుగుణంగా ఆహార పదార్థాల ధరలు తగ్గడం, పప్పు ధాన్యాల ధరలు తగ్గడం, ప్రపంచ మార్కెట్‌లో ఇంధన ధరలు తగ్గడం కారణమని ఆర్థిక వేత్తలు వివరిస్తున్నారు. ప్రధాన ద్రవ్యోల్బణం ఇప్పుడు ఆర్‌బిఐ నిర్దేశించిన 2-6శాతం లక్ష్య బ్యాండ్ కంటే తక్కువగా ఉండటంతో కేంద్ర బ్యాంకు భవిష్యత్ రేటు చర్యలను నిర్ణయించేటప్పుడు సడలింపు ధోరణిని అంచనా వేయవచ్చు.

# ఇపిఎఫ్‌లో వందశాతం ఉపసంహరించుకోవచ్చు
### సిబిటి సమావేశంలో కీలక నిర్ణయం
### ఉద్యోగులకు భారీ ఊరట

**న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** ఇపిఎఫ్ పథకంలో పలు సంస్కరణలు తీసుకొచ్చారు. కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలో సోమవారంనాడు సమావేశమైన ఇపిఎఫ్‌వో అత్యున్నత నిర్ణయాధికార సంస్థ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇపిఎఫ్ చందాదారులను దృష్టిలో పెట్టుకొని సరళీకృత పాక్షిక ఉపసంహరణ పథకానికి ఆమోదముద్ర వేసింది. దీంతో ఈపీఎఫ్‌వో ఖాతా బ్యాలెన్స్‌లో వందశాతం వరకు ఉపసంహరించుకునే అవకాశం ఉంది. అలాగే 13 సంక్లిష్ట నిబంధనలను ఒకే క్రమబద్ధీకరించిన రూల్‌లో విలీనం చేయాలని తీర్మానించారు. ఇపిఎఫ్ పథకంలో పాక్షిక ఉపసంహరణ నిబంధనలను సవరించారు. వాటిని అవసరమైన (అనారోగ్యం, విద్య, వివాహం), గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులుగా వర్గీకరించారు. దీంతో సభ్యులు ఇప్పుడు ఉద్యోగి, యజమాని సహకారంతో సహా వారి అర్హత కలిగిన ప్రావిడెంట్ ఫండ్




బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు ఉపసంహరించుకునే అవకాశం ఏర్పడింది. ఇందుకు సంబంధించి విత్‌డ్రా పరిమితులను సవరించారు. విద్య కోసం పాక్షిక ఉపసంహరణలు, వివాహం కోసం ఐదుసార్లు పాక్షిక ఉపసంహరణకు అనుమతి ఉంటుంది. అన్ని పాక్షి క విత్‌డ్రాలకు కనీస అవసరం కూడా కేవలం 12 నెలలకు తగ్గించారు. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు కార్మిక మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నిర్ణయాలతో దాదాపు 70 మిలియన్లకు పైగా ఉన్న చందాదారులకు లబ్ధి చేకూరనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14